6

# తరంగిణి

6వ తరగతి , తెలుగు వాచకం (R3)



© NCERT
not to be republished

राष्ट्रीय शैक्षिक अनुसंधान और प्रशिक्षण परिषद्
NATIONAL COUNCIL OF EDUCATIONAL RESEARCH AND TRAINING

Scanned with OKEN Scanner

**TARANGINI (R3 TELUGU)**
Telugu Textbook, Grade 6 (R3)

***First Edition***
*July 2026 Ashadha 1948*

**PD AKG**

© ***National Council of Educational Research and Training, 2026***

**ALL RIGHTS RESERVED**

- No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted, in any form or by any means, electronic, mechanical, photocopying, recording or otherwise without the permission of the publisher.
- This book is sold subject to the condition that it shall not, by way of trade be lent, re-sold, hired out or otherwise disposed of without the publisher's consent, in any form of binding or cover other than that in which it is published.
- The correct price of this publication is the price printed on this page. Any revised price indicated by a rubber stamp or a sticker or any other means is incorrect and should be unacceptable.

**OFFICES OF THE PUBLICATION DIVISION, NCERT**

NCERT Campus
Sri Aurobindo Marg
**New Delhi 110 016** **Phone : 011-26562708**

108, 100 Feet Road
Hosdakere Halli Extension
Banashankari III Stage
**Bengaluru 560 085** **Phone : 080-26725740**

Navjivan Trust Building
P.O. Navjivan
**Ahmedabad 380 014** **Phone : 079-27541446**

CWC Campus
Opp. Dhankal Bus Stop
Panihati
**Kolkata 700 114** **Phone : 033-25530454**

CWC Complex
Maligaon
**Guwahati 781 021** **Phone : 0361-2674869**

**Publication Team**

| | |
|---|---|
| Head, Publication Division | : *M.V. Srinivasan* |
| Chief Editor | : *Bijnan Sutar* |
| Chief Business Manager | : *Amitabh Kumar* |
| Chief Production Officer (Incharge) | : *Deepak Jaiswal* |
| Editorial Assistant | : *Atul Kumar Gupta* |

**Cover and Illustrations**
*Creative Art Studio*

Published at the Publication Division by the Secretary, National Council of Educational Research and Training, Sri Aurobindo Marg, New Delhi 110016.

© NCERT not to be republished

Scanned with OKEN Scanner

# ముందుమాట

జాతీయవిద్యావిధానం-2020 భారతీయ సంస్కృతి, విలువలు మానవ ప్రయత్నం, జ్ఞానానికి సంబంధించిన అన్ని రంగాలలో భారత నా గరికత సాధించిన విజయాలను ఆధారంగా చేసుకున్న విద్యావ్యవస్థను ప్రతిపాదిస్తోంది. అదే సమయంలో, 21వ శతాబ్దంలో ఎదురయ్యే అవకాశాలు, సవాళ్లతో నిర్మాణాత్మకంగా మమేకమయ్యేలా అభ్యాసకులను సిద్ధంచేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. పాఠశాలవిద్య కోసం రూపొందించి జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం-2023 ఈ అంశం వివిధ దశలు, విషయరంగాలలో స్పష్టమైన పాఠ్యప్రణాళిక దిశగా రూపొందించింది.

6 వతరగతి నుండి 8 వతరగతి వరకు విస్తరించిన మాధ్యమిక దశ, అభ్యాసకులు పునాది, సన్నాహక దశలలో పొందిన విస్తృత, అనుభవాధారిత, సమగ్ర అనుభవాల నుండి వివిధ పాఠ్యాంశాలతో మరింత క్రమబద్ధమైన అనుసంధాన దిశ గా పయనిస్తారు. ఈ దశ సన్నాహక దశ మరియు ఉన్నత దశ ల మధ్య వారధిగా పనిచేస్తూ, అభ్యాసకుల విశ్లేషణాత్మక, వర్ణనాత్మక, కథనాత్మక, సృజనాత్మక మరియు సంభాషణా నైపుణ్యాలను బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా కలిగిఉంటుంది. ఈ సందర్భంలో భాషాభ్యాసనం, అభ్యాసకులు ఆలోచించడానికి, వ్యక్తీకరించడానికి, అర్థం చేసుకోవడానికి, అభినందించడానికి మరియు విభిన్న సామాజిక, సాంస్కృతిక సందర్భాలలో అర్థవంతంగా భాగస్వామ్యం కావడానికి కీలక పాత్ర పోషిస్తుంది.

జాతీయ విద్యా విధానం 2020 మరియు జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం 2023 లో ప్రతిపాదించబడిన త్రిభాష విధానం ఎలాంటి బలవంతం లేకుండా, అవసరమైన సౌలభ్యంతో విద్యను ప్రోత్సహిస్తుంది. ఇది భారతదేశ భాషావైవిధ్యాన్ని గుర్తించి, అభ్యాసకులు ఒకటి కంటే ఎక్కువ భాషలలో ప్రావీణ్యం సాధించడానికి అవకాశాలను కల్పిస్తుంది. ఈ విధానంలో, R1 అనేది అభ్యాసకుడు మొదట అక్షరాస్యతను అభివృద్ధిచేసుకొనే భాషను సూచిస్తుంది. R2 అనేది R1 కాకుండా మరొక భాషలో భాషానైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే రెండవ భాష. R3 అనేది మరింత బహుభాషా సామర్థ్యాన్ని మరియు సంభాషణా నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉద్దేశించిన మూడవ భాష. అందువల్ల, మధ్యమికదశలో అభ్యాసకులలో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన మరియు సాంస్కృతిక అవగాహనను పెంపొందించే ఉద్దేశంతో R3 పాఠ్యపుస్తకాలు రూపొందించబడుతున్నాయి.

ఈ దశలోని పాఠ్యపుస్తకాలు ప్రత్యక్ష బోధన మరియు అన్వేషణ, వ్యక్తీకరణ, అభ్యాసం, ఆత్మ పరిశీలనకు సంబంధించిన అవకాశాల మధ్య సముచిత సమతుల్యతను కలిగి

Scanned with OKEN Scanner

ఉండుండాలి. అదేవిధంగా, తరగతి గది పరస్పర చర్యలు, ఉపాధ్యాయుల సన్నద్ధత, అభ్యాసకుల భాగస్వామ్యం మరియు విభిన్న అభ్యాసన వనరుల లభ్యత ద్వారా ఇవి మరింత సమర్థవంతంగా ఉపయోగపడతాయి.

ప్రస్తుత R3 భాషా పాఠ్యపుస్తకాన్ని, ఎన్సీఈఆర్టీ రూపొందించిన R3 పాఠ్యాంశాల ఆధారంగా కేంద్ర మాధ్యమిక విద్యామండలి అభివృద్ధి చేసింది. ఈ పుస్తకాన్ని జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణమండలి విద్యాపరంగా పరిశీలించి, సమీక్షించింది. ఈ సమీక్ష ప్రక్రియలో జాతీయ విద్యా విధానం 2020 మరియు జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం 2023 ప్రతిపాదించిన విస్తృత పాఠ్య ప్రణాళిక దృష్టి, వయోపరిమితికి అనుకూలత, భాషా అభివృద్ధి క్రమం, బోధనా అనుకూలత, కార్యకలాపాలు, మూల్యాంకన ప్రశ్నలు, సమగ్రత మరియు మధ్య దశలోని విద్యార్థుల సమగ్ర అభ్యాస అవసరాలపై ప్రత్యేక శ్రద్ధవహించింది.

ఈపాఠ్యపుస్తకంభాషభ్యసనాన్ని అర్థవంతంగా,సులభంగా మరియుఆనందదాయకంగా మార్చే లక్ష్యంతో రూపొందించబడింది. ఇందులోని పాఠ్యాంశాలు మరియు కార్యకలాపాలు అభ్యాసకులలో ప్రాథమిక సంభాషణా సామర్థ్యాన్ని, భాషా మరియు సాంస్కృతిక వైవిధ్యం పై అభిప్రాయాన్ని, వ్యక్తీకరణలో ఆత్మవిశ్వాసాన్ని మరియు భాషను మరింతగా నేర్చుకోవాలనే ఆసక్తిని పెంపొందిస్తాయని ఆశిస్తున్నాము. అలాగే, భాషను దైనందిన జీవితం, స్థానిక సందర్భాలు, భారతీయ సంస్కృతి, విలువలు, సృజనాత్మకత మరియు సామాజిక అనుభవాలతో అనుసంధానించుకునే అవకాశాలను కూడా ఇది కల్పిస్తుంది.

అయితే, భాషాభ్యాసానికి ఒక పాఠ్యపుస్తకం మాత్రమే ఏకైక వనరుకాదు. విద్యార్థులు కథలు, కవితలు, పాటలు, సంభాషణలు, తరగతి గది కార్యకలాపాలు, గ్రంథాలయాలు, సాంకేతిక వనరులు, అలాగే ఉపాధ్యాయులు, సహచరులు, తల్లిదండ్రులు మరియు సమాజ సభ్యులతో పరస్పర చర్యల ద్వారా పాఠ్యపుస్తకానికి అతీతంగా వినడం, మాట్లాడడం, చదవడం మరియు రాయడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోగలిగేలా ప్రోత్సహించబడాలి. ముఖ్యంగా R3 భాషా సందర్భంలో అభ్యాసకులను ప్రోత్సహించడంలో, వారికి ఓర్పుతో మరియు సున్నితంగా సహకరించడంలో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ముఖ్యమైన పాత్రనుపోషిస్తారు.

ఈ పాఠ్య పుస్తకాన్ని అభివృద్ధి చేయడంలో కేంద్ర మాధ్యమిక విద్యా మండలి తీసుకున్న చొరవను నేను అభినందిస్తున్నాను. అలాగే దీని రూపకల్పన, సమీక్ష మరియు ప్రచురణ ప్రక్రియలలో భాగస్వాములైన నిపుణులు, సమీక్షకులు,

not to be republished



Scanned with OKEN Scanner

ఉపాధ్యాయులు మరియు ఇతర సభ్యులందరి సేవలను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

వినియోగదారుల సూచనలు మరియు అభిప్రాయాలను సాదరంగా ఆహ్వానిస్తున్నాము. రాబోయే సంవత్సరాలలో ఈ పాఠ్య పుస్తకాన్ని మరింత మెరుగు పరచడానికి అవి ఎంతో విలువైనవిగా నిలుస్తాయి అని మేము ఆశిస్తున్నాము.

**దినేష్ ప్రసాద్ సక్లానీ**
సంచాలకులు
జాతీయ విద్యా పరిశోధనా శిక్షణా సంస్థ జులై, 2026
న్యూఢిల్లీ

© NCERT
not to be republished



Scanned with OKEN Scanner

© NCERT
not to be republished



Scanned with OKEN Scanner

# పీఠిక

జాతీయ విద్యా విధానం–2020 మరియు పాఠశాల విద్య కోసం జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం–2023 లో ప్రతిపాదించబడిన త్రిభాషా విధానాన్ని అమలు చేయడం, పాఠశాలల్లో బహుభాషా విద్యను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు. భారతదేశ భాషా వైవిధ్యం మన సాంస్కృతిక సంపదకు మూలాధారం. అందువల్ల, పాఠశాల విద్య అభ్యాసకులకు వారి తక్షణ భాషా పరిసరాలతోపాటు ఇతర భాషలను అర్థం చేసుకోవడానికి, అభినందించడానికి మరియు నేర్చుకోవడానికి అర్థవంతమైన అవకాశాలను కల్పించాలి.

ఈ దిశగా, కేంద్ర మాధ్యమిక విద్యామండలి మాధ్యమిక దశకోసం R3 భాషా పాఠ్యపుస్తకాలను రూపొందించే కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రస్తుతం అందిస్తున్న ఈ పాఠ్యపుస్తకం, ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించారు. R3 పాఠ్యాంశాల ఆధారంగా, ఈ భాషను తమ మూడవ భాషగా అభ్యసిస్తున్న విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడింది. ఈ పాఠ్యపుస్తకం భాషలోకి క్రమబద్ధమైన, వయోపరిమితికి అనుకూలమైన మరియు అభ్యాసకులకు సులభమైన ప్రవేశాన్ని కల్పించడానికి ప్రయత్నిస్తుంది.

R3 పాఠ్యపుస్తకం ఉద్దేశ్యం, R1 లేదా R2 పాఠ్యపుస్తకాల ఉద్దేశానికి భిన్నంగా ఉంటుంది. ఈ స్థాయిలోని అభ్యాసకులకు ఈ భాషతో ముందస్తు పరిచయం పరిమితంగా ఉండవచ్చు. అందువల్ల, ప్రాథమిక సంభాషణా నైపుణ్యాలు, పదజాల వికాసం, వినడం, మాట్లాడడం కోసం అవకాశాలు, ప్రారంభదశ పఠన-రచనా అభ్యాసం, అలాగే సరళమైన, సుపరిచితమైన మరియు ఆసక్తికరమైన సందర్భాల ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఈ పాఠ్యపుస్తకాన్ని రూపొందించారు. భాగస్వామ్యం, అభ్యాసం, ప్రతిస్పందన ఆనందదాయకమైన అభ్యసనాన్ని ప్రోత్సహించే కార్యకలాపాలను ఇందులో చేర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహించారు.

ఈ పాఠ్యపుస్తకం భాషాభ్యాసాన్ని దైనందిన జీవిత అనుభవాలు, భారతీయ సంస్కృతి, విలువలు, కథలు, పాటలు, సంభాషణలు, చిత్రాలు మరియు తరగతి గది కార్యకలాపాలతో అనుసంధానించడానికి కూడా ప్రయత్నిస్తుంది. ఈ పాఠ్యపుస్తకాన్ని కేవలం పఠనం, లేఖన అవసరాల కోసం మాత్రమే పరిమితం కాకుండా, మౌఖిక వ్యక్తీకరణ, సహవిద్యార్థులతో పరస్పర చర్య, పాత్రధారణ పద్యపఠనం, కథాకథనం సరళమైన సృజనాత్మక కార్యక్రమాలకు అవకాశాలను కల్పించే సాధనంగా ఉపయోగిస్తారని ఆశిస్తున్నాము.

ఈ పాఠ్యపుస్తకాన్ని కేంద్ర మాధ్యమిక విద్యామండలి రూపొందించగా, ఎన్‌సీఈఆర్‌టీ దీనిని ఎన్‌సీఈఆర్‌టీ R3 పాఠ్యాంశాలు, జాతీయ విద్యా విధానం–2020 మరియు జాతీయ పాఠ్య ప్రణాళికాచట్రం 2023 ప్రతిపాదించిన పాఠ్యప్రణాళిక దృక్పథం, వయోపరిమితికి అనుకూలత, భాషా అభివృద్ధి క్రమం, బోధనా అనుకూలత, సమగ్రత మరియు మూల్యాంకన కార్యకలాపాల పరంగా పరిశీలించి, సమీక్షించింది. ఎన్‌సీఈఆర్‌టీ నిర్వహించిన ఈ సమీక్ష మరియు విద్యాపరమైన పరిశీలన పాఠ్యపుస్తకాన్ని మరింత బలోపేతం చేయడానికి తోడ్పడింది.

త్రిభాషా విధానాన్ని ఆచరణాత్మకంగా మరియు సీబీఎస్ఈ అర్థవంతంగా అమలు చేయడంలో ఈ పాఠ్యపుస్తకం పాఠశాలలకు తోడ్పడుతుందని సీబీఎస్ఈ ఆశిస్తోంది. R3 భాషాభ్యాసానికి క్రమబద్ధమైన పరిచయం, నిరంతర ప్రోత్సాహం మరియు స్థిరమైన అభ్యాసం అవసరం కాబట్టి, పాఠశాలలు పాఠ్యపుస్తకాలు, శ్రవణ-దృశ్య సామగ్రి, డిజిటల్ వనరులు, తరగతి గది కార్యకలాపాలు, సహవిద్యార్థుల అభ్యసనం మరియు సమాజ సహకారం ద్వారా అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించవచ్చు. అలాంటి వాతావరణం ద్వారా అభ్యాసకులు ముందుగా సుపరిచిత సందర్భాలతో అనుసంధానమై, ఆపై క్రమంగా భాషను వినడం, మాట్లాడడం, చదవడం, రాయడంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోగలుగుతారు.

**ప్రశాంత్ లోఖండే**

అధ్యక్షులు

కేంద్ర మాధ్యమిక విద్యామండలి

న్యూఢిల్లీ

**డా. ప్రజ్ఞ ఎం. సింగ్**

ప్రొఫెసర్ & సంచాలకులు (విద్యావిభాగం)

కేంద్ర మాధ్యమిక విద్యామండలి

న్యూఢిల్లీ.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

# పరిచయం

6వ తరగతి కోసం రూపొందించిన ఈ R3 పాఠ్యపుస్తకం, భారతదేశ భాషా వైవిధ్యాన్ని అభ్యాసకులకు పరిచయం చేయడంతోపాటు, జాతీయ విద్యా విధానం 2020 మరియు పాఠశాల విద్య కోసం జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం–2023 లో ప్రతిపాదించబడిన త్రిభాషా విధానాన్ని అమలు చేయడానికి తోడ్పడే ఉద్దేశంతో రూపొందించబడటం జరిగింది. ఈ పాఠ్యపుస్తకం సరళమైన, అర్థవంతమైన మరియు వయోపరిమితికి అనుకూలమైన అంశాల ద్వారా అభ్యాసకులకు భాషను పరిచయం చేస్తుంది. అదే సమయంలో, ఆ భాషకు సంబంధించిన ప్రజల సాంస్కృతిక జీవనం, సాహిత్యం, సంప్రదాయాలు, దైనందిన అనుభవాల గురించి అవగాహన కల్పిస్తుంది.

ఈ పాఠ్యపుస్తకం విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, సంభాషణా నైపుణ్యాలు మరియు సాంస్కృతిక అవగాహనను కూడా ప్రోత్సహిస్తుంది. ఇందులోని పాఠ్యాంశాలు సాంస్కృతిక కథనాలు, స్థానిక సందర్భాలు, సంప్రదాయాలు, భారతీయ జ్ఞాన సంపద రూపొందించారు. విలువలకు సంబంధించిన అంశాలను కలిగి ఉండడం వల్ల, అభ్యాసకులు భాషాభ్యాసాన్ని జీవితం, సమాజం మరియు వారసత్వంతో అనుసంధానించుకోగలుగుతారు. ఇందులోని వ్యాయామాలు మరియు కార్యకలాపాలు ఊహాశక్తి, ఆత్మపరిశీలన, సమస్యా పరిష్కార నైపుణ్యాలు, భాగస్వామ్యం, ఆనందదాయకమైన అభ్యసనాన్ని ప్రోత్సహిస్తాయి.

నిరంతర మరియు సమగ్ర అభ్యసనానికి తోడ్పడే విధంగా, ఈ పాఠ్యపుస్తకంలో కార్యకలాపాలు, అభ్యాస పనులు, పరిశీలన సూచికలు మరియు మూల్యాంకన ప్రమాణాల ద్వారా నిర్మాణాత్మక మూల్యాంకనానికి అవకాశాలను కల్పించారు. ఈ పాఠ్యపుస్తక రూపకల్పనకు ఆధారంగా నిలిచిన మార్గదర్శక సూత్రాలు, జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం 2023 లో నిర్దేశించిన R3 బాషాభ్యాసానికి సంబంధించిన పాఠ్యప్రణాళిక లక్ష్యాలు, సామర్థ్యాలు అభ్యసన ఫలితాలు.

R3 భాషాభ్యాసానికి సంబంధించిన పాఠ్యప్రణాళిక లక్ష్యాలు మరియు సామర్థ్యాలు

**CG–1:** దైనందిన పరస్పర చర్యల కోసం సమర్థవంతమైన సంభాషణా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని, సంఘటనలు పరిస్థితులను వర్ణించడం, వివరించడం ద్వారా ఆలోచనలను మౌఖికంగా వ్యక్తీకరించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం.

**CG–2:** ధారాళంగా చదవగలగటం మరియు చదివిన విషయాన్ని అర్థం చేసుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవడం.

Scanned with OKEN Scanner

**CG-3:** సూచనలు, ఆహ్వాన పత్రాలు మరియు లేఖలను రాయడం ద్వారా తమ అవగాహన, అనుభవాలు, భావాలు మరియు ఆలోచనలను లిఖిత రూపంలో వ్యక్తీకరించే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవడం.

ఈ పాఠ్యపుస్తకాన్ని సంభాషణాత్మక విధానాన్ని ఆధారంగా చేసుకొని రూపొందించారు. అభ్యాసకులలో ప్రాథమిక శ్రవణ, మౌఖిక, పఠన, లేఖన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం దీని ప్రధానలక్ష్యం. R3 బాషను అభ్యసించే విద్యార్థులకు ఈ బాషతో ముందస్తు పరిచయం పరిమితంగా ఉండవచ్చనే అంశాన్ని దృష్టిలో ఉంచుకొని, సుపరిచిత సందర్భాలు, కథలు, కవితలు, పాటలు, సంభాషణలు, చిత్రాలు, కార్యకలాపాలు, అభ్యాస కార్యాల ద్వారా క్రమంగా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా పాఠ్యాంశాలు రూపొందించారు.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

# పాఠ్యాంశ రూపకల్పన బృందం

- శ్రీమతి గంటి అరుణశ్రీ, ప్రిన్సిపాల్, భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్ (విద్యాశ్రమ్), జూబ్లీహిల్స్, హైదరాబాద్.
- శ్రీ అన్నంరాజు కరుణాకర్‌రావు, తెలుగు విభాగాధిపతి, చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్, కొండాపూర్, హైదరాబాద్.
- శ్రీమతి కె. ప్రమీల, తెలుగు విభాగాధిపతి, ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామంతాపూర్, హైదరాబాద్.
- శ్రీ యాసిన్ మహ్మద్, తెలుగు ఉపన్యాసకులు, రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ), హైదరాబాద్, తెలంగాణ (సమన్వయకర్త మరియు సంపాదకులు).
- శ్రీ తుల్జాపుర్ శివాజీ, తెలుగు ఉపాధ్యాయులు, భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్ (విద్యాశ్రమ్), జూబ్లీహిల్స్, హైదరాబాద్.
- శ్రీమతి ఎం. శేషవల్లి మాధవి, తెలుగు విభాగాధిపతి, ఏ.ఎం.ఎస్. పి. ఓబుల్ రెడ్డి పబ్లిక్ స్కూల్, జూబ్లీహిల్స్, హైదరాబాద్.
- శ్రీమతి ఆర్. జయారెడ్డి, తెలుగు విభాగాధిపతి, అమృత విద్యాలయం, మహీంద్రాహిల్స్, ఈస్ట్ మారేడుపల్లి, హైదరాబాద్.
- శ్రీమతి కోదాటి మమత, తెలుగు విభాగాధిపతి, జెనెసిస్ స్కూల్, కూకట్‌పల్లి.
- శ్రీమతి కె. ధనలక్ష్మి, తెలుగు విభాగాధిపతి, చిన్మయ విద్యాలయ, కుందన్‌బాగ్, బేగంపేట, హైదరాబాద్.
- శ్రీ మాచ భూషణ్, తెలుగు ఉపాధ్యాయులు, భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్ (విద్యాశ్రమ్), జూబ్లీహిల్స్, హైదరాబాద్.
- శ్రీమతి కాండూరి మాధవి, తెలుగు విభాగాధిపతి, శ్లోకా – ది హైదరాబాద్ వాల్డార్ఫ్ స్కూల్, అజీజ్‌నగర్, హైదరాబాద్.
- శ్రీమతి వాణి రేగట్టి డి, తెలుగు విభాగాధిపతి, ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్, జూబ్లీహిల్స్, హైదరాబాద్.
- డా. మీనా సెహ్రావత్, సంయుక్త కార్యదర్శి, సీబీఎస్ఈ – సభ్యుల సమన్వయకర్త. సమీక్షకులు (విషయాంశం మరియు బోధనా విధానం)

Scanned with OKEN Scanner

- శ్రీ కూచిభట్ల శ్రీనివాస్ శర్మ, తెలుగు విభాగాధిపతి, భారతీయ విద్యాభవన్స్ ఆత్మకూరి రామారావు పాఠశాల, జుబిలీ హిల్స్, హైదరాబాద్. రావాలి.
- డా. మనీష్ శర్మ, సహాయ ఆచార్యులు, భాషల విద్యా విభాగం, ఎన్‌సీఈఆర్‌టీ.
- శ్రీ బి. రాజా బాబు, తెలుగు ఉపన్యాసకులు, రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ), ఆంధ్రప్రదేశ్.
- శ్రీ కట్టా శ్రీనివాసరావు, జెడ్.పి.హెచ్.ఎస్., కామయ్యపాలెం, జీలుగుమిల్లి మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
- డా. ఎస్.బి.టి.ఎస్. దేవి, జెడ్.పి.హెచ్.ఎస్., రావికంపాడు, ఆంధ్రప్రదేశ్.
- శ్రీ జి.వి. రంగనాథ్, డి.నెం. 4–10, పెదపూడి, శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం సమీపం, పెదపూడి మండలం.
- డా. తాండవ శ్రీలక్ష్మి, మూల్యాంకన నిపుణులు (తెలుగు), రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ), ఆంధ్రప్రదేశ్.
- డా. పి. శంకర్, అసోసియేట్ ప్రొఫెసర్, జాతీయ విద్యా ప్రణాళిక మరియు పరిపాలన సంస్థ.

ఈ సమీక్షా ప్రక్రియను ఎన్‌సీఈఆర్‌టీలోని భాషల విద్యా విభాగం సమన్వయం చేసింది.

**విషయ సమీక్షకులు**

- డా. తగరం కొండల రావు, అసోసియేట్ ప్రొఫెసర్, సిఐఈటి, ఎన్ సి ఈ ఆర్ టి.
- డా. జగన్‌మోహన రావు గురుగుటెల్లి, అసిస్టెంట్ ప్రొఫెసర్, సిఐఈటి, ఎన్‌సిఇఆర్‌టి, ఢిల్లీ.
- డా. కొండే లింగస్వామి, అసిస్టెంట్ ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్, ఇగ్నో, ఢిల్లీ.



Scanned with OKEN Scanner

# కృతజ్ఞతలు

కోసం రూపొందించిన 'తరంగిణి' అనే తెలుగు భాషా R3 పాఠ్యపుస్తక ముసాయిదాను అభివృద్ధి చేసి, దానిని సమీక్ష, విద్యాపరమైన పరిశీలన మరియు ప్రచురణ కోసం ఎన్‌సీఈఆర్‌టీకి అందించిన కేంద్ర మాధ్యమిక విద్యామండలి కృషిని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి అభినందిస్తూ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

ఈ కార్యక్రమంలో నిరంతర మార్గదర్శకత్వం, సహకారం అందించిన ఎన్‌సీఈఆర్‌టీ సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్ పి. సి. అగర్వాల్, భాషల విద్యా విభాగాధిపతి ప్రొఫెసర్ ఫారూక్ అన్సారీ గారికి మండలి తన కృతజ్ఞతలను తెలియజేస్తూ వారి సేవలను అభినందిస్తోంది.

అలాగే, పాఠ్యపుస్తక విద్యాపరమైన పరిశీలన ప్రక్రియలో సహకారం అందించిన ఎన్‌సీఈఆర్‌టీ భాషల విద్యా విభాగానికి చెందిన జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో శ్రీ హసన్ అస్గర్ గారి సేవలను కూడా మండలి గుర్తించి అభినందిస్తోంది.

ఈ పాఠ్యపుస్తకానికి చిత్రాలను రూపొందించి మరియు పుస్తక రూపకల్పనలో సహకరించిన క్రియేటివ్ ఆర్ట్ స్టూడియో సంస్థ చేసిన కృషిని కూడా ఎన్‌సీఈఆర్‌టీ అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

© NCERT not to be republished

Scanned with OKEN Scanner

# భారత రాజ్యాంగం

## ప్రస్తావన

భారతదేశ ప్రజలమైన మేము, భారతదేశాన్ని [1][సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర] వ్యవస్థగా తీర్చిదిద్దడానికి చిత్తశుద్ధిగా తీర్మానించి ప్రజలందరికి,

సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయాన్ని;

ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో, ఆరాధనలో స్వేచ్ఛను;

అంతరికీ హోదాను, అవకాశాలను, పెంపొందించే సమానత్వాన్ని;

వ్యక్తి గౌరవాన్ని, [2][జాతి ఐక్యతను మరియు సమగ్రతను] నిర్ధారించే సౌభ్రాతృత్వాన్ని;

కలిగించడానికి మా రాజ్యాంగ సభలో 26 నవంబర్ 1949 నాడు ఈ రాజ్యాంగాన్ని స్వీకరించి, చట్టరూపం కల్పించి మాకు మేము సమర్పించుకుంటున్నాము.

1. రాజ్యాంగ (నలభై రెండవ సవరణ) చట్టము, 1976 యొక్క 2వ సెక్షన్ ద్వారా "సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర" అను దానికి బదులుగా 03.01.1977 నుండి ప్రతిక్షేపించబడినది.
2. రాజ్యాంగ (నలభై రెండవ సవరణ) చట్టము, 1976 యొక్క 2వ సెక్షన్ ద్వారా "జాతి యొక్క ఐక్యత" అను దానికి బదులుగా 03.01.1977 ప్రతిక్షేపించబడినది.

© NCERT not to be republished

Scanned with OKEN Scanner

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | పాఠం పేరు | పుట |
|---|---|---|
| 1. | సంసిద్ధత పాఠం | 1 |
| 2. | కుటుంబం | 17 |
| 3. | ఒత్తుల ఒరవడి | 38 |
| 4. | సంక్రాంతి | 50 |
| 5. | నేను - నా సమాజం | 58 |
| 6. | పరమానందయ్య శిష్యులు | 64 |
| 7. | వనదేవత | 71 |
| 8. | సత్ప్రవర్తన | 79 |
| 9. | మేము లెక్కించగలం | 90 |
| 10. | చేతివృత్తుల గొప్పతనం | 104 |
| 11. | నా ప్రయాణం | 113 |
| 12. | మహానుభావులు –మార్గదర్శకులు | 123 |
| 13. | జానపద కళ | 134 |


© NCERT not to be republished

Scanned with OKEN Scanner

# అభినయ గేయాలు

ఉపాధ్యాయులు కింది అభినందన గేయాలని పిల్లలతో పాడించండి. అభినయం చేయించండి. అమ్మ బడి గురించి మాట్లాడించాలి.

పిల్లలు వారి మాతృభాషలోనూ చెప్పినను ఆమోదించి చిన్న చిన్న పదాలతో తెలుగులో పునరుక్తి చేయండి.

## 1. అమ్మ

అమ్మ మొదటి దైవము
అమ్మ ప్రేమ అమృతము
అమ్మ మనస్సు చల్లన
అమ్మ పాట కమ్మన
అమ్మ మాట విందము
అమ్మ తోడుగ ఉందము
అమ్మా అను మాటకన్న
తీయనైనది లేదు.






## 2. బడి

బాలల్లారా రారండి!
బడికి వేగంగా కదలండి
చక్కగ చదువులు చదవండి.
ఆటలు ఎన్నో ఆడండి
పాటలు ఎన్నో పాడండి
చక్కని కథలను వినరండి
అందరితోను కలవండి
ఐకమత్యంతో ఉండండి

Scanned with OKEN Scanner

1

# సంసిద్ధత పాఠం




ప్రశ్నలు:

1. పై చిత్రంలో పిల్లలు ఏమంటుండవచ్చు?
2. దానికి టీచర్ ఏమని అని ఉండవచ్చు?
3. మీరు మీ టీచర్ కనిపిస్తే ఏమని పలకరిస్తారు?
4. మీ భాషలో మీరు ఒకరినొకరు ఎలా పరిచయం చేసుకుంటారు?

**ఉద్దేశం: చిత్రాల ఆధారంగా పదాలు, వాటి ద్వారా అక్షరాలను, గుణింతాలను నేర్చుకోవడం.**



Scanned with OKEN Scanner

# చలో చలో

బాలల్లారా హలో హలో
తోటకు పోదాం చలో చలో
ఉడతను చూదాం చలో చలో
ఊయలూగుదాం చలో చలో
ఆటలు ఆడుదాం చలో చలో
పాటలు పాడుదాం చలో చలో
చెరువుకు వెళ్ళడం చలో చలో
ఈతలు కొడదాం చలో చలో
గుడికి పోదాం చలో చలో
గంటని కొడదాం చలో చలో
ఇంటికి పోదం చలో చలో
కమ్మగ తిందాం చలోచలో



## I.మౌఖిక సామర్థ్యాభివృద్ధి

I. కింద ప్రశ్నలకు గేయం, చిత్రం ఆధారంగా జవాబులు చెప్పండి

1. ఈ గేయాన్ని అభినయంతో పాడండి.
2. ఈ చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏం చేస్తున్నారు?
3. చిత్రంలో ఏమేమి కనిపిస్తున్నాయి?
4. గేయం పాడారు కదా! గేయంలో పిల్లలు ఎక్కడెక్కడికి వెళ్లారు?



Scanned with OKEN Scanner

5. మీరైతే తోటకు వెళితే ఏమేమి చేస్తారు?

II. కింది చిత్రాలను చూసి వాటి పేర్లను చెప్పండి. వాటి గురించి మాట్లాడండి



అమ్మ



ఆట



ఇల్లు



ఈత



ఉడత



ఊయల



ఎద్దు



ఒంటె



ఓడ



సంచి



భజన



చదరంగం

© NCERT not to be republished



Scanned with OKEN Scanner



బలపం



హంస



శంఖం



కమలం



గడప



ఢంక



పలక



దండ

**ఉపాధ్యాయులకు సూచన:** పై పదాలను విద్యార్థులు బొమ్మ ద్వారా గుర్తింపచేయడం, అందులో ఉన్న అక్షరాలను గుర్తించి వాటిని చదివించడం. తరువాతనే, మిగతా అభ్యాసాలను చేయించండి.

not to be republished



Scanned with OKEN Scanner

## I. పదాలు నేర్చుకుందాం

కింది పదాలకు అర్థాలు తెలుసుకొని మీ మాతృభాషలో రాయండి.

| పదం | ఉచ్చారణ | మాతృభాషలో అర్థం |
|---|---|---|
| అమ్మ | amma | |
| ఆట | Aata | |
| ఇల్లు | illu | |
| ఈత | Etha | |
| ఉడత | Udata | |
| ఊయల | Ooyala | |
| ఎర | Era | |
| ఒర | ora | |
| ఓడ | Oda | |
| సరళ | Sarala | |
| భజన | Bhajana | |
| చదరంగం | chadarangam | |
| బలపం | balapam | |
| హంస | Hamsa | |
| శంఖం | shankham | |
| ఘటం | ghatam | |
| కమలం | kamalam | |
| ఢంక | dhanka | |
| కథ | katha | |
| ఔషధం | aushadham | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

## I. చదువుదాం, నేర్చుకుందాం

1. కింద బొమ్మలను చూడండి. వాటిని పదాలతో జతపరచండి

| | |
|---|---|
|  | ఆట |
|  | అమ్మ |
|  | కమలం |
|  | దండ |
|  | ఎద్దు |
|  | చదరంగం |

© NCERT
not to be republished



Scanned with OKEN Scanner

II. మీరు నేర్చుకున్న పదాలలో ఎన్ని పదాలు అభినయ గేయంలో ఉన్నాయో చూడండి. వాటికి సున్నా చుట్టండి.

## II. చదువుదాం, నేర్చుకుందాం

I. కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లలోని ఖాళీలలో సరైన అక్షరాలను రాయండి



| | |
|---|---|
| | మ్మ |



| | | |
|---|---|---|
| క | మ | |



| | | |
|---|---|---|
| | య | ల |



| | | |
|---|---|---|
| | ల | పం |



| | | |
|---|---|---|
| భ | | న |



| | |
|---|---|
| | డ |



| | |
|---|---|
| దం | |



| | | |
|---|---|---|
| ఉ | డ | |



| | | |
|---|---|---|
| ప | ల | |



| | | | |
|---|---|---|---|
| చ | | రం | |



| | |
|---|---|
| ఆ | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

ఆ. బొమ్మల కింద ఉన్న పదాలలో చిత్రానికి సరిపోయే పదాన్ని గుర్తించండి.



- ఓడ ☐
- హంస ☐
- ఘటం ☐



- శంఖం ☐
- గద ☐
- ఢంక ☐



- భజన ☐
- కథ ☐
- ఇసుక ☐



- అల ☐
- ఉయ్యాల ☐
- ఆట ☐



- ఉడత ☐
- సరళ ☐
- ఈత ☐

**ఉపాధ్యాయులకు సూచన : ఇలాంటివి మరికొన్ని తయారు చేసి విద్యార్థుల చేత సాధన చేయించండి.**

ఇ. కింది వర్ణమాలను చూడండి. దీనిలో మీరు నేర్చుకున్న అక్షరాలకు "o" చుట్టండి.

## వర్ణమాల

### అచ్చులు

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఎ | ఏ | ఐ |
| ఒ | ఓ | ఔ | అం | అః | | | | | | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

హల్లులు

| | | | | |
|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ |
| చ | ఛ | జ | ఝ | ఞ |
| ట | ఠ | డ | ఢ | ణ |
| త | థ | ద | ధ | న |
| ప | ఫ | బ | భ | మ |
| య | ర | ల | వ | శ |
| ష | స | హ | ళ | క్ష |
| ఱ | | | | |

IV. వర్ణమాలలో మిగిలిన అక్షరాలను స్పష్టంగా చదవండి.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

V. కింద ఇచ్చిన అచ్చులను కలుపుతూ వెళితే ఏం బొమ్మ వస్తుందో చూడండి. దాని పేరు చెప్పండి.







© NCERT not to be republished

Scanned with OKEN Scanner

VI. కింది గళ్ళలోని అక్షరాలను విడివిడిగా చదవండి. వాటిని కలిపి పదాలుగా చదవండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. | అ | ల | | | – | అల |
| 2. | ఇ | ల | | | – | ఇల |
| 3. | ఎ | ర | | | – | ఎర |
| 4. | ఉ | య్యా | ల | | – | ఉయ్యాల |
| 5. | ప | ల | క | | – | పలక |
| 6. | బ | ల | పం | | – | బలపం |
| 7. | ఈ | త | | | – | ఈత |
| 8. | హం | స | | | – | హంస |
| 9. | ఉ | డ | త | | – | ఉడత |
| 10. | స | ర | ళ | | – | సరళ |
| 11. | ఆ | ట | | | – | ఆట |
| 12 | చ | ద | రం | గం | – | చదరంగం |
| 13 | క | ధ | | | – | కధ |
| 14 | ఓ | డ | | | – | ఓడ |
| 15 | శం | ఖం | | | – | శంఖం |
| 16 | భ | జ | న | | – | భజన |
| 17 | క | మ | రం | | – | కమరం |
| 18 | ఢం | క | | | – | ఢంక |
| 19 | ఘ | టం | | | – | ఘటం |
| 20 | ఔ | ష | ధం | | – | ఔషధం |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

## IV. రాయడం నేర్చుకుందాం

అ    బొమ్మలను చూడండి. బొమ్మ పేరు దాని కింద ఇచ్చిన ఖాళీలో రాయండి.


..............................


..............................


..............................


..............................


..............................


..............................


..............................


..............................


..............................


..............................


..............................


..............................

© NCERT not to be republished



Scanned with OKEN Scanner









III. కింది అక్షరాలను జతచేసి, పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| న | డక | |
| | గరం | |
| | వల | |
| | యనం | |
| | లత | |

| | | |
|---|---|---|
| క | వనం | |
| | నకం | |
| | మలం | |
| | వచం | |
| | లత | |

**ఉపాధ్యాయులకు సూచన: ఇలాంటివి మరికొన్ని తయారు చేసి విద్యార్థుల చేత సాధన చేయించండి.**

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

IV. కింది వానిలో (జ,ల,క,ఆ.ప,నం,కం,వం,రం,సం,) అక్షరాలను సరియైన ఖాళీలలో ఉంచండి.

**ఉదా:** తట...... జవాబు : తటల

| | | |
|---|---|---|
| 1. కమ...... | 2. భ......న | 3. చవ...... |
| 4. త......న | 5. ......లయం | 6. ......కణం |
| 7. వంద...... | 8. వ......తం | 9. ......దనం |
| 10. సంట...... | | |

V. కింది అక్షరాలకు ం సున్నా / సున్నాలు చేర్చి పదాలు రాయండి

**ఉదా:** కచ : కంచం

| | |
|---|---|
| 1. పత : ...... | 6. ఆరభ : ...... |
| 2. సతక : ...... | 7. సబద : ...... |
| 3. లవగ : ...... | 8. ఆనద : ...... |
| 4. ఉగర : ...... | 9. అఖడ : ...... |
| 5. గధక : ...... | 10. రణరగ : ...... |

VI. కింది అక్షరాలను క్రమపరచి పదాలుగా రాయండి.

**ఉదా :** జభన : భజన

| | |
|---|---|
| 1. పవడ : ...... | 6. ఆరభణం : ...... |
| 2. సలంప : ...... | 7. దరశథ : ...... |
| 3. రనంప : ...... | 8. సంకంత : ...... |
| 4. లణంవ : ...... | 9. ఆరచణ : ...... |
| 5. శఆయ : ...... | 10. పండమం : ...... |

VII. కింది పదాలను చదవండి, సరియైన పదాలను గుర్తించి రాయండి

| | | | | |
|---|---|---|---|---|
| 1. | కంటం | కంఠం | ఖంఠం | : ...... |
| 2. | శంఖం | శంకం | షంకం | : ...... |
| 3. | బయం | యంబ | భయం | : ...... |
| 4. | శపథం | శపదం | శపతం | : ...... |
| 5. | సంగటన | సంఘటన | సంఘరన | : ...... |
| 6. | ఆభరణం | ఆభరనం | ఆబరనం | : ...... |
| 7. | కళంకం | కలంకం | ఖలంకం | : ...... |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

8. పలం ఫళం ఫలం : ..................

9. ఆష ఆశ అస : ..................

10. దనం ధనం ధన : ..................

VIII. కింది గళ్ళలో ఇచ్చిన అక్షరాలు సంఖ్యలతో గుర్తించారు. గళ్ళలోని సంఖ్యల ఆధారంగా కింద ఇచ్చిన అంకెలు సూచించే పదం కనుక్కొని రాయండి.

| అ | ఆ | ఇ | ఉ | ఎ | క | గ | చ | ట | డ | త | న | బ | మ | ర | ల | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |

1. 4, 10, 11 అక్షరాలను కలిపి రాయండి. ..................
2. 6, 14, 16, 17 అక్షరాలను కలిపి రాయండి. ..................
3. 3, 8, 9 అక్షరాలను కలిపి రాయండి. ..................
4. 2, 10, 10, 17 అక్షరాలను కలిపి రాయండి. ..................

**భాషాక్రీడ అక్షరాలతో ఆట–ఉపాధ్యాయులకు సూచనలు.**

- నల్లబల్లపై వర్ణమాలను రాయాలి. లేదా వర్ణమాల చార్టును ప్రదర్శించాలి.
- విద్యార్థులకు 4X5 గళ్ళు ఉన్న పేపరు ముక్క ఇవ్వాలి. లేదా వాళ్ళను గీసుకోమనాలి.
- ఆ గళ్ళలో వారికి నచ్చిన అక్షరం రాసుకోమనాలి.
- వర్ణమాల అక్షరాల చీటీలు ఒక డబ్బాలో సిద్ధంగా పెట్టుకోవాలి.
- తంబోలా ఆడినట్లుగా ఉపాధ్యాయుడు ఒక్కొక్క అక్షరం తీసి చదవాలి. విద్యార్థులు తమవద్ద ఉన్న చీటీలో ఆ అక్షరం ఉంటే దానిపై " గుర్తును ఉంచాలి.
- అందరికంటే ముందుగా ఎవరి అక్షరాలు పూర్తవుతాయో వారు విజేతలు. ఇలా మొదటి ఐదుగురిని కూడా విజేతలుగా ప్రకటించవచ్చు.

## V. భాషను గురించి తెలుసుకుందాం

ఈ క్రింద ఇచ్చిన పదాలను చదవండి, వాటిని పట్టికలో రాయండి వర్ణమాలలో 'అ' నుండి 'ఔ' వరకు అచ్చులు అంటారు. 'క' నుండి 'ఱ' వరకు హల్లులు అంటారు

కథ, చదరంగం, ఉడత, సరళ, ఒర, గంట, ఓడ, ఆట, బలపం, ఎర, ఢంక, ఔషధం, ఘటం, ఈత, పలక, ఊయల, హంస, ఇల, అల, జడ

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

| అచ్చులతో మొదలయ్యే పదాలు | హల్లులతో మొదలయ్యే పదాలు. |
| --- | --- |
| | |

## VI. మనమే చేద్దాం

విద్యార్థులు ఉదాహరణలో చూపించిన విధంగా ఒక పెద్ద పుస్తకం తయారు చేయండి. ఒకవేళ ఆ అక్షరంతో మొదలయ్యే పదాలు రాయలేకపోతే ఆ అక్షరం పదంలో ఏదో ఒక చోట వచ్చేలా పదాలు రాయవచ్చు.

ఉదాహరణ

© NCERT not to be republished



Scanned with OKEN Scanner



# 2

# కుటుంబం



కుటుంబం కుటుంబం
ఇది మన కుటుంబం
అమ్మా, నాన్న, అక్కా, చెల్లి
అన్నదమ్ములతో కుటుంబం
చిన్నా, పెద్దా, అవ్వ, తాతలతో
కలిసి వుండే కుటుంబం
ఆటలు, పాటలు, పిల్లల అల్లరితో
కళకళలాడే కుటుంబం.
వంటలు, వార్పులు, బంధువులతో
సందడి చేసే కుటుంబం
మంచి, చెడులను, తప్పు, ఒప్పులను
విప్పి చెప్పే కుటుంబం
కష్టసుఖాలలో అండగవుండే
ఐకమత్యం కుటుంబం
అదే మన బలగం, అదే మనకు బలం.

## I. మౌఖిక సామర్థ్యాభివృద్ధి ప్రశ్నలు

పై చిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబు చెప్పండి.

1. చిత్రంలో ఎవరెవరు ఉన్నారనుకుంటున్నారు?
2. పిల్లలు ఏం చేస్తున్నారు?
3. వారు, దేని గురించి మాట్లాడుకుంటుండవచ్చు?
4. మీ ఇంట్లో ఎవరెవరు ఉంటారు?
5 కుటుంబం అంటే మీరేమనుకుంటున్నారు?
6 గేయాన్ని అభినయిస్తూ పాడండి.



Scanned with OKEN Scanner

క్రింద బొమ్మలను చూడండి. వాటి పేర్లు చెప్పండి. బొమ్మల ఆధారంగా పదాలను చదవండి.

| | | | | |
|---|---|---|---|---|
|  | తాత | తా | త | ా |
|  | మిరప కాయ | మి | మ | ి |
|  | చీమ | చీ | చ | ీ |
|  | మునగ | ము | మ | ు |
|  | మూకుడు | మూ | మ | ూ |
|  | బెండకాయ | బెం | బ | ెం |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

| | | | | |
|---|---|---|---|---|
|  | మేక | మే | మ | ే |
|  | రైలు | రై | ర | ై |
|  | బొంగరం | బొ | బ | ొ |
|  | తోక | తో | త | ో |
|  | నౌక | నౌ | న | ౌ |
|  | గంప | గం | గ | ం |



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

## గుణింతాలు

వర్ణమాలను రెండు భాగాలుగా విభజిస్తారు. అవి – వర్ణమాలలో అచ్చులు హల్లులు ఉంటాయి.

1. అచ్చులు – 'అ' నుండి 'అః' వరకు ఉన్న అక్షరాలు,
2. హల్లులు – 'క' నుండి 'ఱ' వరకు గల అక్షరాలు.

వర్ణమాల గురించి నేర్చుకున్నాము కదా! ఇప్పుడు గుణింతాల గురించి నేర్చుకుందాం.

'క' నుండి 'ఱ' వరకు ఉన్న అక్షరాలకు (హల్లులకు) 'అ' నుండి 'అః' వరకు ఉన్న అక్షరాలను (అచ్చులను) చేర్చడం వల్ల గుణింతాలు ఏర్పడతాయి.

వర్ణమాలలోని అక్షరాలకు 'అ' చేర్చి చదువుకుంటాము. ఉదాహరణకు – 'క' అనే అక్షరం యొక్క మూల రూపం 'క్' దీనికి అచ్చులు చేర్చి చదవడం వలన గుణింతాక్షరాలు ఏర్పడతాయి. వాటిని రాయడానికి అచ్చుల గుర్తులను చేర్చి రాస్తాము. ముందుగా అచ్చులు, వాటి గుర్తులు నేర్చుకుందాం.

© NCERT not to be republished

| అచ్చులు | గుర్తులు | గుర్తుల పేర్లు | గుర్తుల పేర్ల ఉచ్చరణ ఆంగ్ల అక్షరాలలో |
|---|---|---|---|
| అ | ✓ | తలకట్టు | Talakattu |
| ఆ | ా | దీర్ఘం | Deergham |
| ఇ | ి | గుడి | Gudi |
| ఈ | ీ | గుడి దీర్ఘం | Gudi Deergham |
| ఉ | ు | కొమ్ము | Kommu |
| ఊ | ూ | కొమ్ము దీర్ఘం | Kommu Deergham |
| ఋ | ృ | ఋత్వం | Ritvam |
| ౠ | ◌ౄ | ఋత్వదీర్ఘం | Rithvdirgham |
| ఎ | ◌ె | ఎత్వం | Etvam |



Scanned with OKEN Scanner

| | | | |
|---|---|---|---|
| ఏ | ే | ఎత్వం దీర్ఘం | Etvam Deergham |
| ఐ | ై | ఐత్వం | Aitvam |
| ఒ | ొ | ఒత్వం | Otvam |
| ఓ | ో | ఒత్వం దీర్ఘం | Otvam Deergham |
| ఔ | ౌ | ఔత్వం | Autvam |
| అం | ం | సున్నా | Sunna |
| అః | ః | విసర్గ | Visarga |

**తలకట్టు – దీర్ఘం**

కింది గళ్లలోని 'తలకట్టు', 'దీర్ఘం' తో ఉన్న అక్షరాలలోని తేడాను గమనిస్తూ చదవండి.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
| ా | కా | గా | చా | జా | టా | డా | ణా | తా | దా | నా | పా |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
| ా | బా | మా | యా | రా | లా | వా | శా | షా | సా | హా | ళా |

పైన తెలుసుకున్న విధంగా కింద ఇచ్చిన అక్షరాలకు దీర్ఘం ఇచ్చి రాయండి.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
| ా | | | | | | | | | | | |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
| ా | | | | | | | | | | | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

## 1. చదవడం, రాయడం నేర్చుకుందాం

అ కింది పదాలు, వాక్యాలు హ్రస్వ, దీర్ఘ భేదాలను చూపిస్తూ చదవండి.

✓


కమలం


తల


నగ

ా


కాయ


తాళం


నావ

✓


బలం


మర


రణం

ా


బాణం


మాల


రాగం

ఆ కింది వాటిని చదవండి

1. పాఠశాల భవనం.
2. బాసర జాతర.
3. శారద, ఆహారం జామకాయ.
4. సాయంకాలం వానపాట.
5. మామ పాట, జానపదాల ఊట.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

## గుడి – గుడి దీర్ఘం

కింది గళ్లలోని 'గుడి, 'గుడి దీర్ఘం' తో ఉన్న అక్షరాలలోని తేడాను గమనిస్తూ చదువండి.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | ట | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
| ి | టి | మి | యి | రి | లి | వి | శి | షి | సి | హి | ళి |
| ీ | టీ | మీ | యీ | రీ | లీ | వీ | శీ | షీ | సీ | హీ | ళీ |

పైన తెలుసుకున్న విధంగా కింద ఇచ్చిన అక్షరాలకు గుడి, గుడి దీర్ఘం ఇచ్చి రాయండి.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
| ి | | | | | | | | | | | |
| ీ | | | | | | | | | | | |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | ట | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
| ి | | | | | | | | | | | |
| ీ | | | | | | | | | | | |

ఈ కింది పదాలు, వాక్యాలు హ్రస్వ, దీర్ఘ భేదాలను చూపిస్తూ చదవండి.

ి



చిలక



జింక



దివిటీ

ీ



చీమ



జీడి



దీపం

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

## ి



పిలక



మిరప



శిల

## ీ



పీట



మీగడ



శీతలం

1. శీల జాతీయ గీతం పాడింది.
2. శివాని వీణ వాయించింది.
3. గీత హరికథ వినిపించింది.
4. రహీం పీక ఊదాడు.
5. చీకటికి భయపడక, నిలిచి దివిటీ అంటించండి.

### కొమ్ము – కొమ్ము దీర్ఘం

కింది గళ్లలోని 'కొమ్ము' 'కొమ్ము దీర్ఘం' తో ఉన్న అక్షరాలలోని తేడాను గమనిస్తూ చదవండి.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
| ు | కు | గు | చు | జు | టు | డు | ణు | తు | దు | ను | పు |
| ూ | కూ | గూ | చూ | జూ | టూ | డూ | ణూ | తూ | దూ | నూ | పూ |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
| ు | బు | ము | యు | రు | లు | వు | శు | షు | సు | హు | ళు |
| ూ | బూ | మూ | యూ | రూ | లూ | వూ | శూ | షూ | సూ | హూ | ళూ |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

పైన తెలుసుకున్న విధంగా కింద ఇచ్చిన అక్షరాలకు కొమ్ము 'కొమ్ము దీర్ఘం' ఇచ్చి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ు | | | | | | | | | | | |
| ూ | | | | | | | | | | | |

| ✓ | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ు | | | | | | | | | | | |
| ూ | | | | | | | | | | | |

ఈ కింది పదాలు, వాక్యాలు హ్రస్వ, దీర్ఘ భేదాలను చూపిస్తూ చదవండి.

ు


కుండ


గురువు


తుపాకీ

ూ


కూజా


గూడు


తూనీగ

ు


పురుగు


ముడి


బురుజు

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

## ూ


పూవు


మూకుడు


బూడిద

1. గురువు యువతకు మంచి దారి చూపాడు.
2. పింగాణి కూజా చూడటానికి చాలా బాగుంది.
3. పాండురాజు కుమారులు పాండవులు.
4. పూజిత ఇంట మూడు గులాబి పూలు పూసాయి.
5. మన జాతీయ జంతువు పులి.

**ఋత్వం**

కింది గళ్లలోని 'ఋత్వం' తో ఉన్న అక్షరాలను చక్కగా చదవండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ృ | కృ | గృ | చృ | జృ | టృ | డృ | ణృ | తృ | దృ | నృ | పృ |

| ✓ | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ృ | బృ | మృ | యృ | రృ | లృ | వృ | శృ | షృ | సృ | హృ | ళృ |

© NCERT not to be republished

పైన తెలుసుకున్న విధంగా కింద ఇచ్చిన అక్షరాలకు ఋత్వం ఇచ్చి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ృ | కృ | గృ | చృ | జృ | టృ | డృ | ణృ | తృ | దృ | నృ | పృ |

| ✓ | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ృ | బృ | మృ | యృ | రృ | లృ | వృ | శృ | షృ | సృ | హృ | ళృ |



Scanned with OKEN Scanner

ఈ కింది పదాలు, వాక్యాలు చదవండి.

ృ


తృణం


గృహం


నృపాలుడు

ృ


బృందావనం


వృక్షం


హృదయం

1. నృపాలుని కృపాణము.
2. వృక్షాలు పృథ్విని కాపాడుతాయి.
3. సృజన వృషభ శృంగాలకు రంగు పూసింది.
4. కృషీవలుని కృపవలన అమృతం వంటి ఆహారం అందుతుంది.
5. వృకోదరుడు అంటే భీముడు.

### ఎత్వం, దీర్ఘం ఎత్వం, ఐత్వం

కింది గళ్లలోని ఎత్వం, ఎత్వం దీర్ఘం, ఐత్వంతో ఉన్న అక్షరాలను చక్కగా చదవండి.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
| ె | కె | గె | చె | జె | టె | డె | ణె | తె | దె | నె | పె |
| ే | కే | గే | చే | జే | టే | డే | ణే | తే | దే | నే | పే |
| ై | కై | గై | చై | జై | టై | డై | ణై | తై | దై | నై | పై |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
| ె | బె | మె | యె | రె | లె | వె | శె | షె | సె | హె | ళె |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ే | టే | మే | యే | రే | లే | వే | శే | షే | సే | హే | ళే |
| ై | టై | మై | యై | రై | లై | వై | శై | షై | సై | హై | ళై |

పైన తెలుసుకున్న విధంగా కింద ఇచ్చిన అక్షరాలకు ఎత్వం, ఎత్వం దీర్ఘం & ఐత్వం ఇచ్చి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ె | | | | | | | | | | | |
| ే | | | | | | | | | | | |
| ై | | | | | | | | | | | |

| ✓ | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ె | | | | | | | | | | | |
| ే | | | | | | | | | | | |
| ై | | | | | | | | | | | |

ఈ కింది పదాలు, వాక్యాలు చదవండి.

ె


జెండా


తేలు


వెదురు

ే


జేజేలు


తేనెటీగ


వేపచెట్టు

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

## ై



జైలు



తైలం



వైభవం

1. శైలజ గేదె పాలు తాగింది.
2. వేపగింజల తైలం చేదుగా ఉంది.
3. పాండురాజు కుమారులు పాండవులు.
4. తేనెవంటి తెలుగు వైభవం వీనులకు విందు.
5. భారతదేశ జాతీయ గేయం వందే మాతరం.
6. అధికారులు చేనేత పనివారికి జేజేలు పలికారు.

### ఒత్వం, ఓత్వం దీర్ఘం, ఔత్వం

కింది గళ్లలోని 'ఒత్వం, ఓత్వం దీర్ఘం, ఔత్వంతో ఉన్న అక్షరాలను చక్కగా చదవండి.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |
| ొ | కొ | గొ | చొ | జొ | టొ | డొ | ణొ | తొ | దొ | నొ | పొ |
| ో | కో | గో | చో | జో | టో | డో | ణో | తో | దో | నో | పో |
| ౌ | కౌ | గౌ | చౌ | జౌ | టౌ | డౌ | ణౌ | తౌ | దౌ | నౌ | పౌ |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
| ొ | బొ | మొ | యొ | రొ | లొ | వొ | శొ | షొ | సొ | హొ | ళొ |
| ో | బో | మో | యో | రో | లో | వో | శో | షో | సో | హో | ళో |
| ౌ | బౌ | మౌ | యౌ | రౌ | లౌ | వౌ | శౌ | షౌ | సౌ | హౌ | ళౌ |

పైన తెలుసుకున్న విధంగా కింద ఇచ్చిన అక్షరాలకు ఎత్వం, ఏత్వం దీర్ఘం & ఐత్వం ఇచ్చి రాయండి

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | ణ | త | ద | న | ప |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ొ | | | | | | | | | | | |
| ో | | | | | | | | | | | |
| ౌ | | | | | | | | | | | |

| ✓ | ట | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ొ | | | | | | | | | | | |
| ో | | | | | | | | | | | |
| ౌ | | | | | | | | | | | |

ఈ కింది పదాలు, వాక్యాలు చదవండి.

ొ


కొంగ


గొడుగు


మొసలి

ో


కోడి


గోపురం


మోదుగ

ౌ


కౌముది


గౌను


మౌనం

1. పోతన భాగవతంవంటిది ఈ లోకంలో మరొకటి లేదు.
2. మొనగాడి మోకాలు బెణికి అయోమయంలో పడిపోయాడు.
3. నేటి బాలలే రేపటి పౌరులు. వాళ్ళే దేశగౌరవం నిలపాలి.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

4. శోభన మిజోరం సొగసు చూడటానికి బయలుదేరింది.
5. గౌతమి సంతోషంగా ఎరుపు రంగు గౌను వేసుకుంది.
6. గౌరి తోటలో పొడవు సొరకాయ చూసింది.

## I. పదాలు నేర్చుకుందాం.

కింది పదాలకు అర్థాలు తెలుసుకొని మీ మాతృభాషలో రాయండి.

| పదం | ఉచ్చారణ | అర్థం | మాతృభాష |
|---|---|---|---|
| కమలం | Kamalam | తామర | |
| కాయ | Kaaya | కాయ | |
| తల | Tala | తల | |
| తాళం | Taalam | తాళం | |
| నగ | Naga | నగ | |
| నావ | Naava | పడవ | |
| బలం | Balam | బలం | |
| బాణం | Baanam | బాణం | |
| మర | Mara | యంత్రం | |
| మాల | Maala | దండ | |
| రణం | Ranam | యుద్ధం | |
| రాగం | Raagam | రాగం | |
| చిలుక | Chiluka | చిలుక | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

| పదం | ఉచ్చారణ | అర్థం | మాతృభాష |
| --- | --- | --- | --- |
| చీమ | Cheema | చీమ | |
| జింక | Jimka | జింక | |
| జీడి | Jeedi | జీడి మామిడి | |
| దివిటీ | Diviti | కాగడా | |
| దీపం | Deepam | దీపం | |
| పిలక | Pilaka | పిలక | |
| పీట | Peeta | పీట | |
| మిరప | Mirapa | మిరప | |
| మీగడ | Meegada | మీగడ | |
| శిల | Sila | బండరాయి | |
| శీతలం | Seetalam | చల్లని | |
| కుండ | Kunda | కుండ | |
| కూజా | Kooja | కూజా | |
| గురువు | Guruvu | ఉపాధ్యాయుడు | |
| గూడు | Goodu | పక్షుల ఇల్లు | |
| తుపాకీ | Tupaki | తుపాకీ | |
| తూనీగ | Tooneega | తూనీగ | |
| పురుగు | Prugu | పురుగు | |
| పూవు | Poovu | పూవు | |
| ముడి | Mudi | జుట్టు ముడి | |

| పదం | ఉచ్చారణ | అర్థం | మాతృభాష |
| --- | --- | --- | --- |
| మూకుడు | Mookudu | బాణలి | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

| | | | |
|---|---|---|---|
| బురుజు | Buruju | బురుజు | |
| బూడిద | Boodida | బూడిద | |
| తృణం | Trinam | గడ్డి | |
| బృందావనం | Brindaavanam | అందమైన వనం | |
| గృహం | Griham | ఇల్లు | |
| వృక్షం | Vriksham | చెట్టు | |
| నృపాలుడు | Nripaaludu | రాజు | |
| హృదయం | Hridayam | గుండె | |
| జెండా | Jendaa | జెండా | |
| జీజీలు | Jeejeelu | జీజీలు | |
| జైలు | Jailu | జైలు | |
| తెలుగు | Telugu | ఒక భాష పేరు | |
| తేనె | Teene | తేనె | |
| తైలం | Tailam | నూనె | |
| వెదురు | Veduru | వెదురు | |
| వేప | Veepa | వేప | |
| వైభవం | Vaibhavam | వైభవం | |
| కొంగ | Komga | కొంగ | |
| కోడి | Koodi | కోడి | |
| కౌముది | Kaumudi | వెన్నెల | |
| గొడుగు | Godugu | గొడుగు | |

| పదం | ఉచ్చారణ | అర్థం | మాతృభాష |
|---|---|---|---|
| గోపురం | Goopuram | గోపురం | |
| గౌను | Gaunu | గౌను | |
| మొసలి | Mosali | మొసలి | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

| | | | |
|---|---|---|---|
| మోదుగ | Mooduga | ఒక రకమైన చెట్టు పూలు | |
| మౌనం | Maunam | మాట్లాడకుండా ఉండటం | |

ఆ. కింది అక్షరాల మధ్య తేడాను చెప్పండి. ('ా') గుర్తు ఇచ్చిన అక్షరం చివర 'ఆ' చివర వచ్చేలా పలకాలి.

| | | | | |
|---|---|---|---|---|
| జ - జా | మ - మా | న - నా | స – సా | హ - హా |

ఇ. అలాగే ఈ కింది అక్షరాల మధ్య తేడాను గమనిస్తూ చదవండి.

| | | | | |
|---|---|---|---|---|
| కి - కీ | గు - గూ | చె - చే | దొ – దో | యొ - యో |

## IV. రాయడం నేర్చుకుందాం

అ. ఇప్పటివరకు మీరు కొన్ని కొన్ని గుణింతపు గుర్తులనే రాసారు కదా! ఇప్పుడు అన్ని అక్షరాలకు గుణింతాలు ఒక చోట రాయండి.

| | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ం | ః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్ | క | కా | కి | | | | | | | | | | | | |
| గ్ | | | | | | | | | | | | | | | |
| చ్ | | | | | | | | | | | | | | | |
| జ్ | | | | | | | | | | | | | | | |
| ట్ | | | | | | | | | | | | | | | |
| డ్ | | | | | | | | | | | | | | | |
| ణ్ | | | | | | | | | | | | | | | |
| త్ | | | | | | | | | | | | | | | |
| ద్ | | | | | | | | | | | | | | | |
| న్ | | | | | | | | | | | | | | | |
| ప్ | | | | | | | | | | | | | | | |

© NCERT
not to be republished



Scanned with OKEN Scanner

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ట్ | | | | | | | | | | | | | | | |
| మ్ | | | | | | | | | | | | | | | |
| య్ | | | | | | | | | | | | | | | |
| ర్ | | | | | | | | | | | | | | | |
| ల్ | | | | | | | | | | | | | | | |
| వ్ | | | | | | | | | | | | | | | |
| శ్ | | | | | | | | | | | | | | | |
| ష్ | | | | | | | | | | | | | | | |
| స్ | | | | | | | | | | | | | | | |
| హ్ | | | | | | | | | | | | | | | |
| ళ్ | | | | | | | | | | | | | | | |

ఆ. పట్టిక ఆధారంగా వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| పూజిత | జామకాయ | తింటుంది. | 1. |
| | పూరీలు | | 2. |
| | పులిహోర | | 3. |
| హేమంతుకు | పూతరేకులు | కావాలి. | 4. |
| | జిలేబి | | 5. |
| | అరిసెలు | | 6. |
| | గారెలు | | 7. |
| | చెరుకు గడలు | | 8. |
| | సమోసా | | 9. |
| | దోసకాయ | | 10. |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

ఇ. కింది బొమ్మను చూడండి. పదాలు రాయండి.



## V. భాషను గురించి తెలుసుకుందాం

అ. కింది పదాలను చదవండి. గీత గీసిన అక్షరాల మధ్య ఉన్న తేడాను గమనిస్తూ, స్పష్టంగా పలకండి.

| | |
|---|---|
| అరక – ఆరతి | |
| ఇవతల – ఈగ | |
| ఉమ – ఊయల | |
| ఎలుక – ఏరు | |
| ఒకటి – ఓపిక | |

పక్కన ఉన్న పదాలను చదివారు కదా! వాటిలో మొదటి నిలువు వరుస పదాలు దీర్ఘం తీయకుండా పలుకుతాము. వాటిని 'హ్రస్వాలు' అంటారు. రెండవ నిలువు వరుసలో ఉన్న అక్షరాలను దీర్ఘం తీసి పలుకుతాము. వీటిని 'దీర్ఘాలు' అంటారు.



Scanned with OKEN Scanner

ఆ. అచ్చులతో గుణింతం ఎలా ఏర్పడుతుందో తెలుసుకదా! అందులోని దీర్ఘాక్షరాలు, హ్రస్వాక్షరాలు చెప్పండి. రాయండి.

ఇ. కింది పట్టికలోని 'దీర్ఘ' అక్షరాలను గుర్తించి సున్నా చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| మొ | పూ | బి | జి | దో | ర |
| త | ఏ | లు | జా | ఉ | ఖో |
| స | లే | రే | దూ | ఐ | ట |
| మ | రీ | ఝు | కు | ఊ | కా |
| ఆ | ఒ | యూ | ఎ | ఫు | మో |
| హో | ఋ | పో | టే | ళి | ఓ |

## VI. మనమే చేద్దాం

వార్తా పత్రికలలో ఉన్న శీర్షికలలో గుణింతాక్షరాలతో వచ్చే పదాలను కత్తిరించి ఒక్కొక్క గుణింతపు గుర్తుకు సంబంధించి రెండు పదాలు వచ్చేలా గుణింతపు గుర్తుల క్రమంలో చార్టుపై అతికించండి.



Scanned with OKEN Scanner

# 3 ఒత్తుల ఒరవడి



చిత్రాన్ని చూసి మాట్లాడండి.

1. బాలల్లారా! అచ్చులు చెప్పండి?
2. పిల్లల్లారా! హల్లులు చెప్పండి?
3. మీకు తెలిసిన పదాలు చెప్పండి?

**ఉద్దేశం**
**ఒత్తులను గుర్తించి, స్పష్టంగా పలకడం, రాయడం.**



Scanned with OKEN Scanner



# ఒత్తుల గేయం





ముగ్గులు దగ్గర నిగ్గులు తేలుతు "గ" ఒత్తొచ్చేను తేలిగ్గా

మచ్చిక మెచ్చి పిచ్చుక వాలెను "చ" ఒత్తొచ్చేను ముచ్చటగా

బుజ్జాయి బొజ్జలో కజ్జికాయలు "జ" ఒత్తొచ్చేను నుజ్జు

నుజ్జుగా పట్టు బట్టలు పెట్టెల నిండా "ట" ఒత్తొచ్చేను గుట్టలుగా

లడ్డూ వడ్డన బిడ్డలకూ "డ"ఒత్తొచ్చేను విడ్డూరంగా ముద్దు

ముద్దుగా సుద్దులు చెబుతూ "ద" ఒత్తొచ్చేను ఒద్దికగా

అప్పుల తిప్పలు ముప్పంటూ "ప" ఒత్తొచ్చేను ఒప్పందంతో

డిబ్బీ నిండుగ డబ్బులతో "బ" ఒత్తొచ్చేను అబ్బురంగా

కస్సు బుస్సులకు తుస్సంటూ లొస్సగ వచ్చెను "స"

గుళ్ళో పెళ్ళికి వెళ్ళెదమంటూ "ళ" ఒత్తొచ్చేను పెళ్ళింట







Scanned with OKEN Scanner

అక్షరాలకు గుణింతపు గుర్తులను చేర్చి రాయడం వల్ల గుణింతాలు ఏర్పడతాయనీ, వాటిని రాయడమూ నేర్చుకున్నారు కదా!

ఇప్పుడు ఒత్తులు నేర్చుకుందాం. అచ్చు లేకుండా రెండు హల్లులు వెంట వెంటనే పలికే సందర్భంలో మొదటి హల్లు శబ్దాన్ని సూచించే అక్షరాన్ని పూర్తిగానూ తరువాత వచ్చిన హల్లు శబ్దాన్ని ఒత్తుగానూ రాస్తాము. ఇలా ప్రతి హల్లును ఒత్తుగా ఎలా రాయాలో తెలుసుకుందాం.

'క' నుండి 'ఱ' వరకు ఉన్న హల్లు అక్షరాలకు ఒత్తులు రాసేటప్పుడు వచ్చిన మార్పులను అనుసరించి వాటిని మూడు రకాలుగా విభజించవచ్చు. అవి హల్లులకు తలకట్టు తీయగా ఒత్తుగా ఏర్పడేవి (గ, చ, డ, ద,ప, బ, స, ళ). ఎలాంటి మార్పులేని ఒత్తులు పూర్తి రూపం మారే ఒత్తులు.

ఒత్తుల అక్షరాలు ద్విత్వ, సంయుక్త అక్షరాలుగా రాస్తాము.

ద్విత్వాక్షరాలు – ఒక హల్లుకు అదేహల్లు ఒత్తుగా వచ్చేవి. ఉదాహరణ – క్క, గ్గ, ణ్ణ, ర్ర, ల్ల మొదలయినవి.

సంయుక్తాక్షరాలు – ఒక హల్లుకు వేరొక హల్లు ఒత్తుగా వచ్చేవి. ఉదాహరణ –క్ర, గ్న, త్య, స్మ, ష్ట మొదలయినవి.

## I. పదాలు నేర్చుకుందాం.

| పదం | ఉచ్చారణ | పదం | అర్థం (మీ మాతృభాషలో) |
|---|---|---|---|
| మగ్గం | Maggam | వస్త్ర తయారీ యంత్రం | |
| నిగ్గు | Niggu | వెలుగు | |
| పిచ్చుక | pichchuka | పిచ్చుక | |
| ముచ్చట | muchchata | మాట్లాడటం | |
| విడ్డూరం | vidduram | వింత | |
| సుద్దులు | suddulu | మంచి మాటలు | |
| ఒద్దిక | oddika | వినయం | |



Scanned with OKEN Scanner

| | | |
|---|---|---|
| తిప్పలు | tippalu | కష్టాలు |
| ముప్పు | muppu | ఆపద |
| ఒప్పందం | oppandam | ఒప్పందం |
| అబ్బురం | abburam | వింత |
| లెస్స | lessa | మిక్కిలి |

## II. మళ్ళీ చదువుదాం.

అ. ఒత్తుల గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.

ఆ. ఒత్తుల గేయంలో దీని ద్వారా మీరు ఏమి నేర్చుకున్నారు?

ఇ. పై చిత్రంలోని పదాలు గేయంలో గీత గీసి గుర్తించండి.

## III. విని మాట్లాడుదాం

అ. కింది పదాలను ఉపాధ్యాయుడు/రాలు చదువుతూ ఉంటే జాగ్రత్తగా విని స్పష్టంగా పలకండి. మరికొన్ని చెప్పండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| మగ్గం | బుగ్గ | నిచ్చెన | పుచ్చకాయ | మజ్జిగ | బుజ్జిమేక |
| పుట్టమట్టి | అట్ట పెట్టె | ఒడ్డాణం | కబడ్డీ | ఎద్దుల బండి | అద్దం |
| ఉప్పు కుప్ప | పుప్పొడి | మబ్బులు | రుబ్బడం | తపస్సు | మనస్సు |



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

## IV. రాయడం నేర్చుకుందాం

అ. హల్లుకు తలకట్టు తీయగా ఏర్పడే ఒత్తులు.

| హల్లు | ఒత్తులు | ఒత్తులు చూసి రాయండి | హల్లు | ఒత్తులు | ఒత్తులు చూసి రాయండి |
|---|---|---|---|---|---|
| ఘ | ఘ్ | | ధ | | |
| జ | | | ద | | |
| ఛ | | | ధ | | |
| ఝ | | | ప | | |
| ఠ | | | ఫ | | |
| ట | | | భ | | |
| డ | | | శ | | |
| డ | | | ష | | |
| హ | | | ళ | | |

ఆ. కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లను చదవండి. ఒత్తు అక్షరాన్ని గుర్తించి 'గుర్తు'ను ఖాళీ పెట్టెలో రాయండి.



మొగ్గ | గ్గ | 'గ' ఒత్తు | ..........



పిచ్చుక | చ్చ | 'చ' ఒత్తు | ..........



బజ్జీలు | జ్జ | 'జ' ఒత్తు | ..........



బుట్ట | ట్ట | 'ట' ఒత్తు | ..........



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

| | | | | |
|---|---|---|---|---|
|  | లడ్డు | డ్డ | 'డ' ఒత్తు | ........ |
|  | గద్ద | ద్ద | 'ద' ఒత్తు | ........ |
|  | చెప్పులు | ప్ప | 'ప' ఒత్తు | ........ |
|  | కొబ్బరి | బ్బ | 'బ' ఒత్తు | ........ |
|  | ధనుస్సు | స్స | 'స' ఒత్తు | ........ |
|  | కళ్ళు | ళ్ళ | 'ళ' ఒత్తు | ........ |

ఇ. కింది గీత గీసిన అక్షరాలకు ఒత్తులు చేర్చి వాక్యాలుగా రాయండి.

**ఉదాహరణ** – అమ మజిగ ఇచింది. – అమ్మ మజ్జిగ ఇచ్చింది.

1. నాన కొత బటలు కొనాడు.

 ..................................................................

2. ముదబంతి చెటుకు మొగలు వచాయి.

 ..................................................................

3. కొండపలి కొయ బొమలు బాగునాయి.

 ..................................................................

4. కర పై ఎర దుపటి వేసారు.

 ..................................................................

5. మామయ కసు బుసు మనాడు.

 ..................................................................



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

# రూపం మారే ఒత్తుల పాట




చక్కని చుక్కా మా అక్కా
"క" ఒత్తొచ్చెను ఎంచక్క
పత్తి విత్తనం విత్తారు
"త" ఒత్తొచ్చెను ఉత్తేజంగా
పున్నమి వెన్నెల పన్నీరు
"న" ఒత్తొచ్చెను మిన్నులంటగా
అమ్మ రమ్మనె నెమ్మదిగా
"మ" ఒత్తొచ్చెను కమ్మగా
అయ్యారే నీ చెయ్యి తిరిగితే
"య" ఒత్తొచ్చెను ఒయ్యారంగా
చిర్రుబుర్రును తుర్రున పంపి
"ర" ఒత్తొచ్చెను సర్రు సర్రున
తెల్లని మల్లెల జల్లులతో
"ల" ఒత్తొచ్చెను చల్లచల్లగా
తువ్వాయి మువ్వల సవ్వడిలో
"వ" ఒత్తొచ్చెను నవ్వులతో








Scanned with OKEN Scanner

## I. పదాలు నేర్చుకుందాం.

| పదం | ఉచ్చారణ | అర్థం | మాతృభాషలో అర్థం |
|---|---|---|---|
| ముగ్గు | Muggu | ముగ్గు | |
| నిగ్గు | Niggu | వెలుగు | |
| పిచ్చుక | pichchuka | పిచ్చుక | |
| ముచ్చట | muchchata | ప్రేమ | |
| విడ్డూరం | vidduram | వింత | |
| సుద్దులు | suddulu | మంచి మాటలు | |
| ఒద్దిక | oddika | వినయం | |
| తిప్పలు | tippalu | కష్టాలు | |
| ముప్పు | muppu | ఆపద | |
| ఒప్పందం | oppandam | ఒప్పందం | |
| అబ్బురం | abburam | వింత | |
| లెస్స | lessa | మిక్కిలి | |
| విత్తనం | vittanam | గింజ | |
| ఉత్తేజం | uttejam | ఉత్సాహము | |
| నెమ్మది | nemmadi | మెల్లగా | |
| జల్లు | jallu | తుంపర | |
| తువ్వాయి | tuvvayi | లేగదూడ | |
| మువ్వలు | muvvalu | గజ్జలు | |
| సవ్వడి | savvadi | చప్పుడు | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

## II. మళ్ళీ చదువుదాం - ప్రతిస్పందిద్దాం

అ. ఒత్తుల గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.

ఆ. ఒత్తుల గేయంలో ఒత్తు అక్షరాలకు సున్నా చుట్టండి.

పూర్తిగా రూపం మారిన ఒ

| హల్లు | ఒత్తు | ఒత్తులు చూసి రాయండి. |
|---|---|---|
| క | | |
| త | | |
| న | | |
| మ | | |
| య | | |
| ల | | |
| వ | | |
| ర | | |

© NCERT not to be republished

## III. విందాం - మాట్లాడుదాం

అ. పై గేయంలో ఏయే ఒత్తుల గురించి చెప్పారు?

ఆ. కింది పదాలలో గీత గీసిన అక్షరాల మధ్య తేడా గమనిస్తూ చదవండి.

1. మొకలు – మొక్కలు
2. కతెర – కత్తెర
3. పుపొడి – పుప్పొడి
4. తముడు – తమ్ముడు
5. గురం – గుర్రం
6. వెలులి – వెల్లుల్లి
7. అవ – అవ్వ
8. బసు – బస్సు



Scanned with OKEN Scanner

## IV. రాయడం నేర్చుకుందాం

అ. కింది అక్షరాలను వాటి ఒత్తులతో జత చేయండి.

| | |
|---|---|
| య | |
| ర | |
| న | |
| ల | |
| వ | |
| త | |
| మ | |
| క | |



ఆ. కింది గళ్లలో పారానికి సంబంధించిన కొన్ని పదాలు ఉన్నాయి. వాటిని వెతికి కింద రాయండి.

| | | | |
|---|---|---|---|
| స | తె | గా | చ |
| ని | వ్వ | తు | మ్మ |
| క్కు | ల్ల | డి | న |
| ర్రు | అ | క్క | ని |

1. ..............................  2. ..............................

3. ..............................  4. ..............................

5. ..............................  6. ..............................

7. ..............................  8. ..............................

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

ఇ. కింది పట్టిక ఆధారంగా వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| అప్పన్న | మజ్జిగ | తాగింది |
| వల్లి | కజ్జికాయలు | తిన్నాడు |
| | కొబ్బరి నీళ్ళు | తాగాడు |
| | అన్నం | తిన్నది. |

1. ....................
2. ....................
3. ....................
4. ....................
5. ....................
6. ....................
7. ....................
8. ....................

## V. భాషను గురించి తెలుసుకుందాం

అ. కింది పేరా చదివి ద్విత్వాక్షర పదాలు, సంయుక్తాక్షరపదాలు పట్టికలో రాయండి.

మా అమ్మగారి ఇల్లు చిత్తూరులో ఉంది. సూర్యాపేటనుండి ప్రయాణం చేసి, నిన్న మధ్యాహ్నం చిత్తూరు చేరుకున్నాం. మాకోసం తాతయ్య బిస్కెట్లు, చాక్లెట్లు, పుస్తకాలు, కొత్త బట్టలు కొన్నారు. నేనంటే తాతయ్యకు చాలా ప్రేమ. నాకు తాతయ్య అంటే చాలా ఇష్టం.

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షరపదాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

## VI. మనమే చేద్దాం

ఎర్రా ఎర్రని బస్సు వచ్చే
అందులోన మా నాన్న వచ్చే
మా నాన్న తెచ్చె పుల్లపుల్లని మామిడికాయ.

ఇలా గేయాన్ని పొడిగించి చార్టుపై రాసి తరగతి గదిలో ప్రదర్శించండి.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

# 4

# సంక్రాంతి



**చిత్రాన్ని చూసి మాట్లాడండి.**

1. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?
2. చిత్రాన్ని చూసి ఏమి జరుగుతోందో ఆలోచించి చెప్పండి.
3. వివిధ బంధాలను చిత్రం ద్వారా గుర్తించండి.

**పాఠం ఉద్దేశం:** కుటుంబ విలువలు, కుటుంబ సభ్యుల గురించి తెలుసుకోవటం, తద్వారా సమాజంలో తన స్థానాన్ని తెలుసుకోవటం.



Scanned with OKEN Scanner



సంక్రాంతి తెలుగు వారి అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటి. ఆంధ్ర ప్రాంతంలో ఇది ప్రధానమైన పండుగ. ఇది భోగి, సంక్రాంతి, కనుమ అనే పేర్లతో మూడు రోజుల పాటు ఆనందంగా జరుపుకుంటారు.

మొదటి రోజు భోగి పండుగను జరుపుకుని పాత వస్తువులను భోగిమంటల్లో వేసి చెడు అలవాట్లు తొలగిపోవాలని కోరుకుంటారు. ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి పిల్లలకు భోగిపళ్ళు పోసి ఆశీర్వదిస్తారు.

రెండవ రోజు సంక్రాంతిని పెద్ద పండుగగా జరుపుకుంటారు. పండిన పంటలు ఇంటికి వచ్చిన ఆనందంలో రైతులు ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. గొబ్బెమ్మలు, గాలిపటాలు, హరిదాసు పాటలు, గంగిరెద్దుల ఆటలు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అరిసెలు, బొబ్బట్లు, గారెలవంటి సంప్రదాయ వంటకాలను తయారు చేసి కుటుంబమంతా కలిసి భోజనం చేస్తారు.

మూడవ రోజు కనుమ పండుగను పశువుల పట్ల కృతజ్ఞతగా జరుపుకుంటారు. ఎద్దులను అలంకరించి ప్రత్యేక పూజలు చేసి రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తారు. ఈ పండుగ ప్రకృతి, పశువులు, రైతుల మధ్య ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది. సంక్రాంతి ప్రేమ, ఆనందం, ఐక్యత, తెలుగు సంస్కృతి గొప్పతనానికి ప్రతీకగా నిలిచే మహోత్సవం.



Scanned with OKEN Scanner

## I. పదాలు నేర్చుకుందాం.

| పదం | ఉచ్చారణ | పదం | అర్థం (మీ మాతృభాషలో) |
|---|---|---|---|
| అమ్మ | Amma | తల్లి | |
| నాన్న | Nanna | తండ్రి | |
| అక్క | Akka | (పెద్ద) అక్క | |
| చెల్లెలు | Chellelu | (చిన్న) చెల్లెలు | |
| అన్నయ్య | Annayya | (పెద్ద) అన్నయ్య | |
| తమ్ముడు | Thammudu | (చిన్న) తమ్ముడు | |
| బాబాయ్ | Babai | తండ్రికి తమ్ముడు | |
| పిన్ని | Pinni | అమ్మకి చెల్లెలు | |
| తాతయ్య | Thathayya | నాన్న లేదా తల్లికి తండ్రి | |
| నానమ్మ | Naanamma | నాన్నకి అమ్మ | |
| అమ్మమ్మ | Ammamma | అమ్మకి అమ్మ | |
| పెద్దమ్మ | Peddhamma | అమ్మకి అక్క | |
| పెద్దనాన్న | Peddhanaanna | తండ్రికి అన్న | |
| అత్త | Atha | తండ్రికి చెల్లి లేదా అక్క | |
| మామయ్య | Maamayya | అమ్మకి అన్న లేదా తమ్ముడు | |
| బావ | Baava | అక్క లేదా చెల్లెలి భర్త | |
| వదిన | Vadina | అన్న భార్య | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

## II. మౌఖిక సామర్థ్యాభివృద్ధి

కింది ప్రశ్నల గురించి సొంత మాటల్లో చెప్పండి

1. సంక్రాంతి పండుగ రోజు మీరు ఏమి చేస్తారు?
2. మీరు జరుపుకునే పండుగ గురించి చెప్పండి.

## II. ధారాళంగా చదవండి, అర్థం చేసుకోండి.

కింది బొమ్మల పేర్లను చదవండి..వాటిలోని ఒత్తులు అక్షరాలకు కింద గీత గీయండి


చెట్టు


బొగ్గు


కత్తి


కుర్చీ


దుర్గము


పుట్ట


దువ్వెన


నత్త


డబ్బులు


సబ్బు


బజ్జీ


కప్పు

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

అ. పైన చదివిన పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. పాఠం చదవండి.పాఠంలోని సంక్రాంతి పండుగకు చెందిన పదాల కింద గీత గీయండి.
2. భోగి పండుగ రోజు ఏమి చేస్తారు?
3. సంక్రాంతి రోజు ఏయే వంటకాలను వండుతారు?

ఆ. కింది పేరా చదవండి – అర్థం చేసుకోండి.



నా పేరు సీత. మా ఇంట్లో అందరూ పొరుగు ఊరిలో ఉంటున్న మా చిన్నతాతగారి ఇంట్లో జరిగే పూజకి వెళ్లారు. ఇంట్లో నేను, మా అక్క ఇద్దరం మాత్రమే ఉన్నాం. అమ్మ, నాన్న బయటకు వెళ్లారు. ఆ సమయంలో ఇద్దరు అతిథులు మా ఇంటికి వచ్చారు. వారు మా తాతగారి స్నేహితులు. నాకు ఏం చేయాలో అర్థం కాలేదు. కానీ చిన్నప్పటినుండి చూసిన, మర్యాదలు గుర్తుకు వచ్చి వెంటనే తలుపు తెరచి చిరునవ్వుతో "నమస్తే" అని పలకరించాను. వారిని లోపలికి ఆహ్వానించి కూర్చోమని చెప్పాను. తర్వాత వారికి నీళ్లు తీసుకువచ్చి ఇచ్చాను. నేను గౌరవంగా మాట్లాడుతూ, "అమ్మ, నాన్న కొద్దిసేపట్లో వస్తారు" అని చెప్పాను. వారు నా మర్యాద చూసి చాలా సంతోషించారు. కొద్దిసేపటికి అమ్మ, నాన్న ఇంటికి వచ్చాక వారికి అతిథుల గురించి చెప్పాను. నాన్న నన్నుఎంతో మెచ్చుకున్నారు. అప్పుడు మా నాన్నగారు "పెద్దవాళ్లను గౌరవించడం మన కర్తవ్యం" అని చెప్పారు.

## IV. రాయడం నేర్చుకుందాం

అ. కింది పదాలకు సరైన ఒత్తులు ఉంచి రాయండి.

(మొదటి గడిలో ఉదాహరణ ఉంది. అలాగే మిగతా పదాలకు కూడా రాయండి.)



Scanned with OKEN Scanner

| | | | | | |
|---|---|---|---|---|---|
| అమ్మ | నాన్న | తాతయ్య | నానమ్మ | అమ్మమ్మ | అన్నయ్య |
| తమ్ముడు | అక్క | చెల్లెలు | పిన్ని | బాబాయి | పెదనాన్న |
| పెద్దమ్మ | మేనత్త | మామయ్య | బావ | వదిన | మరదలు |

ఈ. కింది పదాలలో లోపించిన అక్షరాలని రాయండి.

1. అ___ 2. అమ్మ___ 3. తాత___
4. మేన___ 5. అ___య్య 6. పెద్దనా___
7. చె___లు 8. పి___ 9. నాన___
10. మామ___ 11. త___డు 12. పెద్ద___

ఉ. కింది వానిని జతపరచండి.

అమ్మకి అక్క → పెద్దమ్మ (ఇలా కింద ఉన్న వాటిని సరైన పదంతో జతపరచండి)

| | |
|---|---|
| అమ్మకి అమ్మ • | • వదిన |
| అమ్మకి చెల్లెలు • | • నాన్నమ్మ |
| నాన్నకి అమ్మ • | • పిన్ని |
| నాన్నకి అక్క • | • అమ్మమ్మ |
| అన్న భార్య • | • మేనత్త |

ఊ. కింద ఉన్న చిత్రాలను గమనించి ఒత్తుపదాలను చదవండి. పదంలోని ఒత్తు అక్షరానికి సున్నా "○" చుట్టండి.

**ఉదా:** అత్త

అ. మీరు నేర్చుకున్న అంశాల ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

1. అమ్మకు అమ్మని ఏమంటారు?
2. నాన్న అమ్మని ఏమంటారు?
3. అమ్మ అక్కని ఏమని పిలుస్తారు?
4. నాన్న తమ్ముడిని ఏమంటారు?
5. నీకంటే చిన్న అమ్మాయిని, అబ్బాయిని ఏమని పిలుస్తావు?
6. అక్క, అన్న నీకంటే పెద్దవాళ్ళా లేక చిన్నవాళ్ళా ?
7. అత్త అంటే నాన్నకి అక్కనా? అమ్మకి అక్కనా ?

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

ఆ. పట్టికలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| అ | పె | టా | న | తా |
| వ | త్త | క్క | నా | య్య |
| ద | మే | ద్ద | ల్లె | పి |
| త | మ్మ | యి | న్న | ల |
| ది | మా | మ్ము | లు | డు |

.................... ....................
.................... ....................
.................... ....................
.................... ....................
.................... ....................

## I. సృజనాత్మకత

అ. కింద ఇచ్చిన అక్షరాలను చివర వచ్చేలా పదాలు తయారు చేయండి. ఆ పదాలతో చిన్న కథ చెప్పండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ట్ట | ర్రి | న్న | ల్లి | చ్చు | డ్డు | ద్దు | ప్పు | జ్జా | స్సు |

ఆ. "నా దృష్టిలో కుటుంబం అంటే ..............................." - ఈ వాక్యాన్ని మీ మిత్రులతో కలిసి చర్చించి, పూర్తి చేయండి.

## V. భాషను గురించి తెలుసుకుందాం

అక్షరాలకు గుణింతపు గుర్తులను ఉంచి రాయడం నేర్చుకున్నారు కదా! ఇప్పుడు కొన్ని కొత్త విషయాలు తెలుసుకుందాము. అక్క, అత్త, చెట్టు, అగ్గి, పిచ్చుక ఇలా ఏ అక్షరానికి అదే అక్షరం ఒత్తుగా వస్తే దానిని ద్విత్వాక్షరం అని అంటారు.
మరి ఒక అక్షరానికి ఇంకో అక్షరం ఒత్తుగా వస్తే ఏమంటారో తెలుసా? అదే అర్కం, చక్రం, మార్గం, కుర్చీ, ఉప్మా, కళ్యాణి ఇలా అన్నమాట. వాటిని సంయుక్త అక్షరాలు అంటారు.

ఇవే కాక ఇంకొకటి కూడా ఉంది. అదేంటంటే ఒక అక్షరానికి రెండు అక్షరాలు ఒత్తులుగా రావడం వాటిని సంశ్లేష అక్షరాలు అని అంటారు. జ్యోత్స్న, స్త్రీ, రాష్ట్రం,శాస్త్రం,ఈర్ష్య ఇలాంటివి అన్నమాట.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

అ.   కింది పట్టికలోని గడులను పూరించండి.

| ద్విత్వ అక్షర పదాలు (క్క) | సంయుక్త అక్షర పదాలు (నవ్య) | సంశ్లేష అక్షర పదాలు (వస్త్రం) |
|---|---|---|
| | | |

## VI. మనమే చేద్దాం

మీ ప్రాంతంలో జరుపుకునే ఏదయినా పండగ గురించి వివరాలు సేకరించి రాయండి.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner




# నేను - నా సమాజం

కింది చిత్రాన్ని చూడండి - ఆలోచించి మాట్లాడండి.



**చిత్రాన్ని చూసి మాట్లాడండి.**

1. పై చిత్రాన్ని చూడగానే మీకు కలిగిన అనుభూతి తెలపండి.
2. పై చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?
3. మీరు పెద్దయ్యాక చిత్రంలో ఉన్న వారిలో ఎవరిలాగా కావాలనుకుంటున్నారు?

**ఉద్దేశం :** చుట్టూ ఉన్న సమాజాన్ని, వివిధ వృత్తుల గురించి తెలుసుకోవడం. వాక్య నిర్మాణమును నేర్చుకోవడం. స్త్రీ లింగం, పుంలింగం పదాలు తెలుసుకోవడం ఈ పాఠం ప్రధాన ఉద్దేశం.



Scanned with OKEN Scanner

విద్యార్థులకు సూచనలు:-

- చిత్రాలను చూడండి, అర్థం చేసుకొని మాట్లాడండి.
- చిన్న చిన్న పదాలతో వాక్యాలను నిర్మించండి.
- స్త్రీలింగము, పుంలింగము పదాలలోని తేడాలను గుర్తించండి.



నా పేరు లలిత, నేను ఆరవ తరగతి చదువుతున్నాను. మా అమ్మ ఉపాధ్యాయురాలు. మా నాన్నగారు న్యాయవాది. నేను ఉదయం లేవగానే స్నానం చేసి, పూలు కోసి దేవునికి పూజ చేస్తాను. ఎనిమిది గంటలకు పుస్తకాల సంచి తీసుకొని పాఠశాలకు వెళతాను. దారిలో పండ్లు, కూరగాయలు అమ్మే రైతులను చూశాను. రోడ్డు మీద ఉన్న చెత్తాచెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారు. మా స్నేహితులతో కలిసి పాఠశాలకు చేరుకున్నాము. పాఠశాల ముందున్న చెట్లు విరబూసిన పూలతో ఎంతో అందంగా ఉన్నాయి. మా పాఠశాలలో విశాలమైన తరగతి గదులు ఉన్నాయి. చక్కటి వాతావరణంలో మా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు నేర్చుకుంటాము. పాఠశాల సమయం ముగిసాక ఇంటికి వెళ్ళేదారిలో ఎన్నో విషయాలను గమనిస్తాను.

## I. పదాలు నేర్చుకుందాం.

కింది పదాలకు అర్థాలు తెలుసుకొని మీ మాతృభాషలో రాయండి

| పదం | ఉచ్చారణ | పదం | అర్థం (మీ మాతృభాషలో) |
|---|---|---|---|
| రైతు | raitu | పంటలు పండించేవాడు | |
| ఉపాధ్యాయుడు | upadhyayudu | విద్యను బోధించేవాడు | |
| న్యాయవాది | nyaayavaadi | న్యాయం కోసం వాదించేవాడు | |
| కార్మికుడు | kaarmikudu | పనివాడు | |



Scanned with OKEN Scanner

## II. మళ్ళీ చదువుదాం.

అ. పైన చదివిన పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. మీ చుట్టుప్రక్కల నివసించే ఏదైనా ఒక వృత్తి పనివారిని గురించి ఐదు వాక్యాలు రాయండి.
2. మీకు తెలిసిన ఐదు వృత్తుల పేర్లు రాయండి.

ఆ. కింద ఇచ్చిన గద్యాన్ని చదివి, పట్టికను పూరించండి.

రత్నపురం అనే గ్రామంలో ప్రజలంతా కలిసి మెలిసి ఆనందంగా జీవించేవారు. రైతులు పంటలు పండించేవారు. వివిధ రకాల వృత్తులవారు గ్రామప్రజలకు కావలసిన వస్తువులను తయారు చేసేవారు. చేనేత కార్మికులు ఊరి ప్రజలకు కావలసిన వస్త్రాలను నేసేవారు. గ్రామానికి ప్రభుత్వ వైద్యుడు వచ్చి ప్రజలకు వైద్య సేవలు అందించేవాడు. ఆ గ్రామ ప్రజలకు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే, ప్రక్కనే ఉన్న పట్టణంలో ఉన్న న్యాయవాదిని సంప్రదించేవారు. ఈ విధంగా ఆ ఊరిలోని ప్రజలంతా ఒకరికొకరు సహాయం చేసుకుంటూ అన్నదమ్ములవలె ఆనందంగా కాలం గడిపేవారు.

| | |
|---|---|
| 1. ద్విత్వాక్షర పదాలు | |
| 2. సంయుక్తాక్షర పదాలు | |
| 3. ఏకవచన పదాలు | |
| 4. బహువచన పదాలు | |

## III. విని మాట్లాడుదాం

స్త్రీ వాచకాన్ని తెలిపే పదాలు స్త్రీలింగ పదాలు. పురుష వాచకాన్ని తెలిపే పదాలు పుంలింగ పదాలు. స్త్రీ, పురుష వాచకాలు కానివి నపుంసక లింగ పదాలు

అ. కింది పేరాలోని స్త్రీలింగ, పుంలింగ, నపుంసకలింగ పదాలను చెప్పండి. కింద ఇచ్చిన పట్టికలో రాయండి.

రాధాకృష్ణ ఉపాధ్యాయుడు. గోడపక్కన చెట్టుకింద కుర్చీలో కూర్చున్నాడు. టల్లపై పుస్తకంలో రాసుకుంటున్నాడు. గీతిక, కమల, రవి, రాబర్ట్ విద్యార్థులు. పలక బలపాలు తీసుకొని వచ్చారు.



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

| స్త్రీలింగ పదాలు | పుంలింగ పదాలు | నపుంసకలింగ పదాలు |
| --- | --- | --- |
| | | |
| | | |
| | | |

ఆ. కింది పదాలను సరైన చిత్రాలతో జతపరచండి.

1. న్యాయవాది



2. రైతు



3. ఉపాధ్యాయిని



4. వైద్యుడు



5. చేనేత కార్మికుడు



© NCERT
not to be republished



Scanned with OKEN Scanner

## IV. రాయడం నేర్చుకుందాం

అ. కింది చిత్రాల పేర్లు సమూహాలలో చర్చించుకొని చెప్పండి. రాయండి.













ఆ. పట్టణాలలో జీవించే వివిధ వృత్తులవారి జీవన విధానాన్ని గురించి తెలుసుకొని, ఒకరి గురించి ఐదు వాక్యాలు రాయండి.

## V. భాషను గురించి తెలుసుకుందాం

అ. కింది పదాలకు స్త్రీలింగం – పుంలింగం పదాలను రాయండి.

| స్త్రీలింగ పదం | పుంలింగ పదం |
|---|---|
| 1. ఉపాధ్యాయిని | 1. |
| 2. | 2. చిత్రకారుడు |
| 3. సైనికురాలు | 3. |
| 4. | 4. రక్షకభటుడు |
| 5. వైద్యురాలు | 5. |
| 6. | 6. కళాకారుడు |

©NCERT not to be republished



Scanned with OKEN Scanner

ఆ. ఒక వ్యక్తి, వస్తువు, జంతువు లేదా భావాన్ని సూచించే పదాన్ని ఏకవచనం అంటారు. ఒకటికంటే ఎక్కువ వ్యక్తులు, వస్తువులు, జంతువులు లేదా భావాలను సూచించే పదాన్ని బహువచనం అంటారు.

కింద పట్టికలో ఇచ్చిన పదాల ఆధారంగా మిగిలిన పదాలకు బహువచనాలను రాయండి.

| | | |
|---|---|---|
| పాట – పాటలు | పదం – పదాలు | నది – నదులు |
| పడవ – పడవలు | దీపం – దీపాలు | గది – గదులు |
| గంట – | పుస్తకం – | దారి – |
| బల్ల – | వాక్యం – | తరగతి – |
| మాట - | దేశం – | పులి – |

## VI. మనమే చేద్దాం

వివిధ వృత్తి పనివారిని గురించి, వారు చేసే పనిని గురించి తెలుసుకొని, చిత్రాలతో సహా పట్టికను తయారుచేయండి.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner




# పరమానందయ్య శిష్యులు



చిత్రాన్ని చూసి మాట్లాడండి.

1. పై చిత్రం చూస్తే మీకు ఏమనిపించింది?
2. గుర్రం మీద కూర్చొని కట్టెలమోపు మోయడానికి కారణం ఏమిటి?
3. అమాయకత్వం వల్ల కలిగే హాస్యకథలు మీరు విన్నారా?

**ఉద్దేశం:** హాస్య కథల ద్వారా పిల్లల్లో పఠనాభిలాషను పెంపొందించడం, సందర్భోచితంగా ప్రవర్తించాలని తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం.



Scanned with OKEN Scanner

**ప్రక్రియ** – హాస్యకథ. ఒక వ్యక్తి జీవితంలో ముఖ్య సంఘటననుగానీ సన్నివేశాల మధ్య సంబంధాన్నిగానీ హాస్యంగా చిత్రీకరించేది హాస్యకథ.

**ఉపాధ్యాయులకు సూచనలు:-**

- ఈ కథను హాస్యపూర్వకంగా చెప్పండి.
- ఈ కథను నాటకీకరణ చేయించండి.
- కథలో శిష్యులు చేసిన పొరపాటును విద్యార్థులతో చర్చించండి.
- నూతన పదాల అర్థాలను వివరించండి.

అనగనగా ఒక గురువుగారు. ఆయన పేరు పరమానందయ్య. ఆయనకు పదిమంది శిష్యులు. వారు వట్టి అమాయకులు. తెలివి తక్కువతనానికి మరో పేరు. వారి చేష్టలు నవ్వు తెప్పిస్తుంటాయి. ఒకసారి గురువుగారు తన శిష్యులతో ధనం, బియ్యం, వస్తువులు, కట్టెలు మొదలైన వాటిని సేకరించడానికి ఏరు దాటి పక్క గ్రామానికి వెళ్లారు.



గ్రామస్తులు ఇచ్చినవన్నీ మూటలుగా కట్టుకుని తిరుగు ప్రయాణం సాగించారు. "తాము వెళ్ళేటప్పుడు పాదాల లోతు నీళ్ళు మాత్రమే ఉన్న ఏటిలో, ఇంతలోనే ఇన్ని నీళ్ళు ఎలా వచ్చాయబ్బా?" అనే సందేహం కలిగింది శిష్యులకు. ఏటిలోకి ఎప్పుడైనా నీళ్ళు రావచ్చనే జ్ఞానం వారికి లేదు. "ఇంత సామానుతో వస్తుంటే, అసూయ కొద్దీ మా ప్రయాణానికి అడ్డు పడాలనే ఈ ఏరు పొంగి పొర్లి ప్రవహిస్తోంది" అని



Scanned with OKEN Scanner

శిష్యులందరూ అనుకున్నారు. "సరే! ఇక చెయ్యడానికి ఏముంది? ఏరు ఎంతసేపు మేల్కొని ఉంటుంది? ఏదో సమయానికి దానికి కూడా నిద్ర ముంచుకొస్తుందిగా? ఆ సమయం చూసి చకచకా ఏరు దాటేస్తే సరి!" అని ఒక శిష్యుడన్నాడు.



కొంతసేపటికి ఏటిలో నీటి ప్రవాహం తగ్గగానే ఏరు నిద్ర పోయింది అనుకొని ఒకరి చెయ్యి మరొకరు పట్టుకుని అందరూ ఏరు దాటారు. ఇంతలో ఒక శిష్యునికి సందేహం వచ్చింది. "అందరం ఏరు దాటి వచ్చామా! లేదా! లేక ఏరు ఎవరినైనా మింగేసిందా?" అని అనుమానం కొద్దీ ఒకడు తమ పదిమందినీ ఒకటి, రెండు, మూడు, నాలుగు అని.. లెక్కబెట్టాడు. లెక్కకు తొమ్మిదిమందే వస్తున్నారు. ఎన్నిసార్లు లెక్కపెట్టినా, ఎవరు లెక్కపెట్టినా ఇదే వరస. దాంతో "గురువుగారూ! కొంప మునిగిందండీ! మాలో ఒకరిని ఏరు పొట్టన పెట్టేసుకుంది" అంటూ ఆ శిష్యుడు ఏడుపు లంకించుకున్నాడు.





Scanned with OKEN Scanner

అప్పుడు గురువుగారు అందరిని వరసగా నిలబెట్టి, ఒక్కొక్కరిని చేత్తో తట్టి లెక్కబెట్టే సరికి పదిమందీ లెక్క తేలారు. ముందుగా తమను తాము లెక్కించుకొని, తరువాత ఇతరులను లెక్కించుకుంటూ రావాలన్న కనీస జ్ఞానం శిష్యులకు లేకపోవటం చూసి గురువుగారు తల పట్టుకున్నారు. శిష్యులు తమ తెలివి తక్కువతనానికి సిగ్గుపడ్డారు.

## I. పదాలు నేర్చుకుందాం.

కింది పదాలకు అర్థాలు తెలుసుకొని మీ మాతృభాషలో రాయండి .

| పదం | పదం | మాతృభాష |
|---|---|---|
| ఊరు | గ్రామం | |
| అనగనగా | ఒకానొకప్పుడు | |
| శోకం | ఏడుపు | |
| ధనం | డబ్బు | |
| ప్రయాణం | యాత్ర | |
| సందేహం | అనుమానం/సంశయం | |
| శిష్యుడు | విద్యార్థి | |

## II. మళ్ళీ చదువుదాం - ప్రతిస్పందిద్దాం

1. పరమానందయ్య శిష్యులు ఎలాంటి వారు?
2. పరమానందయ్యగారికి శిష్యులు ఎంతమంది?
3. శిష్యులకు వచ్చిన సందేహం ఏమిటి?
4. శిష్యులు చేసిన పొరపాటు ఏమిటి?

ఆ). కింది పేరాను చదవండి. ఖాళీలను పూరించండి.

పరమానందయ్య శిష్యులు పాఠంలో – గద్యం

హుస్నాబాద్ పాఠశాల నుండి ఆరో తరగతి విద్యార్థులు నాగార్జునసాగర్ విహార యాత్రకు బయలుదేరారు. శాంత తన దినచర్యలో ఆ వివరాలు ఇలా రాసుకుంది. నాగార్జునసాగర్ ఆనకట్టపైకి ఉదయం ఎనిమిది గంటలకు చేరుకున్నాము. మా ఉపాధ్యాయులు ఆనకట్ట నిర్మాణం గురించి వివరించారు. అక్కడినుండి



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

జలాశయం మధ్యలో ఉన్న నాగార్జున కొండకు లాంచీలో వెళ్ళాము. కొండపై ఉన్న ప్రదర్శనశాలను సందర్శించి, బౌద్ధమత విశేషాలు తెలుసుకున్నాము. కొండపైనే భోజనం ముగించుకుని, మిత్రులతో సరదాగా గడిపి తిరుగు ప్రయాణం అయ్యాము.

**ప్రశ్నలు**

1. విద్యార్థులు విహారయాత్రకి ఎక్కడికి వెళ్లారు?
2. ప్రదర్శనశాలలో దేని గురించి తెలుసుకున్నారు?
3. నాగార్జున కొండకు ఎలా వెళ్లారు?
4. విహారయాత్ర గురించి ఎవరు రాసుకున్నారు?

## III. విందాం - మాట్లాడుదాం

1. కొందరికి లోకజ్ఞానం ఎందుకు ఉండదో ఉదాహరణ ద్వారా వివరించండి.
2. పరమానందయ్య శిష్యుల కథను సొంత మాటల్లో చెప్పండి?
3. మీకు నవ్వు తెప్పించిన ఏదైనా ఒక సంఘటన గురించి చెప్పండి?
4. ఈ కథను నాటకీకరణ చేయండి.

## IV. రాయడం నేర్చుకుందాం

1. మీరు సందర్శించిన ప్రదేశం గురించి రాయండి.
2. ఏరు నిజంగా నిద్ర పోతుందని మీరు అనుకుంటున్నారా? ఆలోచించి రాయండి.

## V. భాషను గురించి తెలుసుకుందాం

అ. కింది గళ్ళల్లో దాగి ఉన్న వ్యతిరేకపదాలను వెతికి రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఎ | చె | డు | ని |
| అ | క్కు | స్పం | ర్యం |
| ద్ర | దే | వ | ధై |
| హం | నం | జ్ఞా | అ |

తక్కువ ____________

ధైర్యం ____________

సందేహం ____________

మంచి ____________

జ్ఞానం ____________



not to be republished
Scanned with OKEN Scanner

ఆ) కింది పదాలకు చెందిన వచనాలను పాఠంలో వెతికి రాయండి.

| ఏకవచనం | ______ | శిష్యుడు | అమాయకుడు | ______ | ______ |
|---|---|---|---|---|---|
| బహువచనం | గురువులు | | | మూటలు | వస్తువులు |

ఇ) పాఠంలోని ద్విత్వాక్షర పదాలు, సంయుక్తాక్షర పదాల పట్టికను తయారు చెయ్యండి.

| ద్విత్వాక్షర పదాలు | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సంయుక్తాక్షర పదాలు | | | | | | |

ఈ) ఈ కింద ఇచ్చిన పట్టికలో మనిషి, ప్రదేశం, జంతువు, వస్తువుల పేర్లను గళ్ళల్లో నింపుతూ ఆటను ఆడుదామా!

**సూచన:** ఒక గడిని ఒక నిమిషం సమయం లోపు నింప ప్రయత్నం చేయండి.

| మనిషి పేరు | ప్రదేశం పేరు | జంతువు పేరు | వస్తువు పేరు |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

© NCERT not to be republished

పై పట్టికలో మీరు మనుషుల, ప్రాంతాల, జంతువుల, వస్తువుల, పేర్లను తెలిపే పదాలను రాసారు కదా! పేరును తెలిపే పదాన్ని నామవాచకం అంటారు. నామము అంటే పేరు.

పక్షుల, పండ్ల, కూరగాయల, చెట్ల పేర్లను కూడా నామవాచకాలని అంటారు.

ఉదా: గోపి, తిరుపతి, జామ, అలుగడ్డ, నెమలి, పులి, వంకాయ, చింతచెట్టు



Scanned with OKEN Scanner

ఉ. కింది వాక్యాలు చదవండి. నామవాచక పదాలను గుర్తించి కింద గీత గీయండి.

1. రవి నడుస్తున్నాడు
2. వర్షం కురుస్తుంది
3. సూర్యుడు ఉదయించాడు
4. పక్షి ఎగురుతుంది
5. కుర్చీలో కూర్చున్నారు

## VI. మనమే చేద్దాం

పరమానందయ్య శిష్యుల కథను తెలుసుకున్నారు కదా! వారి గురించిన ఇంకొక కథను సేకరించి, చార్టుపై రాసి, తరగతి గదిలో ప్రదర్శించండి.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

7

# వనదేవత



© NCERT not to be republished

**చిత్రాన్ని చూసి మాట్లాడండి.**

1. పై చిత్రంలో మీకు ఏమేమి కనిపిస్తున్నాయి?
2. మీకు తెలిసిన సరస్సుల పేర్లు చెప్పండి.
3. మనం ప్రకృతి సంపదను  ఎలా కాపాడాలి?

**ఉద్దేశం:** ఈ పాఠం యొక్క ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థులలో పర్యావరణ స్పృహను పెంపొందించడం, ప్రకృతి మనకు ప్రాణాధారమని, చెట్లు లేనిదే మానవ మనుగడ సాధ్యం కాదని తెలియజేయడం.



Scanned with OKEN Scanner

**ప్రక్రియ** – ఇది "గేయ కథ". పాడుకోవడానికి అనువుగా ఉన్న కథను గేయకథ అంటారు.

ఉపాధ్యాయులకు సూచనలు:-

- పాఠాన్ని గేయకథ రూపంలో పాడి వినిపించండి.
- కథను విద్యార్థుల చేత సొంత మాటల్లో చెప్పించండి. కొత్త పదాలకు అర్థాలను వివరించండి.



అడవిలోన రంగయ్య ఉండెను
కట్టెలు కొడుతూ కాలము గడిపెను
పచ్చని చెట్లను గొడ్డలితో బాదెను
అడవిని నరుకుతూ సొమ్మును కూడెను



అది చూసి వనదేవత వచ్చెను
"నరకడం ఆపుము" అని పలికెను
"పాలు అమ్మి సాగించు బతుకు" అనెను
ఆవు, దూడలను వరముగ ఇచ్చెను



కొన్నాళ్ళు వాడు హాయిగా బతికెను
కాయకష్టమును మరచిపోయెను
తిరిగి సోమరితనము పెరిగిపోయెను
ఆవు దూడను మేపుట భారమాయెను



మళ్ళీ చెట్లను నరకసాగెను
కోపగించిన వనదేవత వచ్చెను
గొడ్డలి జారి కాలికి తగిలెను
ఇచ్చిన ఆవు - దూడ మాయమాయెను



Scanned with OKEN Scanner

కాలి దెబ్బతో వాడు కునారిల్లెను
చేసిన తప్పుకు కుమిలిపోయెను
ప్రకృతిని ప్రేమిస్తే సుఖములు కలుగును
ప్రకృతిని చెరిపితే కష్టములు పెరుగును !

**ఆలోచించి చెప్పండి.**

వనదేవత రామయ్యని శిక్షించకుండా "ఆవు, దూడను" వరంగా ఎందుకు ఇచ్చి ఉంటుంది?

## I. పదాలు నేర్చుకుందాం.

అ) కింది పదాలకు అర్థాలు తెలుసుకొని మీ మాతృభాషలో రాయండి .

| పదం | అర్థం | మాతృభాష |
|---|---|---|
| సొమ్ము | ధనం, డబ్బు | |
| కునారిల్లెను | నలిగిపోయెను/ బాధపడెను | |
| సోమరితనం | బద్ధకం | |
| భారం | బరువు | |
| శ్రమ | కష్టం | |
| ఒంటరి | ఏకాకి | |

## II. మళ్ళీ చదువుదాం - ప్రతిస్పందిద్దాం

అ) కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.

1. వనదేవత ఇచ్చిన వరం ఏమిటి?
2. రంగయ్య ఎక్కడ ఉండేవాడు?
3. ప్రకృతిని ప్రేమిస్తే ఏమి కలుగుతుంది?
4. వనదేవత ఎందుకు కోపగించుకుంది?



Scanned with OKEN Scanner

ఆ) కింది లేఖను చదవండి . ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

తేదీ: 09-04-2026
హైదరాబాద్

ప్రియమైన స్నేహితుడు రవికి,

నేను ఇక్కడ క్షేమం. నువ్వు కూడా క్షేమంగా ఉన్నావని ఆశిస్తున్నాను. నేను మా కుటుంబంతో కలిసి మన రాష్ట్రంలోని ములుగు జిల్లాలో ఉన్న లక్నవరం చెఱువు చూడడానికి వెళ్ళాను. దట్టమైన అడవులు, ఎత్తైన కొండల మధ్య ఉన్న ఈ చెఱువు చూడటానికి రెండు కళ్లు చాలవు. ముఖ్యంగా అక్కడ ఉన్న తీగల వంతెన ('సస్పెన్షన్ బ్రిడ్జ్') మీద నడుస్తుంటే చెరువు అందాలు చూడముచ్చటగా ఉంటాయి. ఇది హైదరాబాద్‌నుండి సుమారు 200 కిలో మీటర్ల దూరం ఉంటుంది. ఆ చుట్టుప్రక్కన ఉన్న రామప్ప గుడి, పాకాల చెరువు, వరంగల్‌లోని వేయి స్తంబాల గుడి కూడా చూసాము. నువ్వు కూడా వీలు చూసుకుని ఒకసారి ఈ ప్రదేశాన్ని తప్పక సందర్శించు. నీ లేఖ కోసం ఎదురుచూస్తుంటాను. మీ అమ్మ నాన్నలకు నా నమస్కారాలు తెలియజేయగలవు. ఇక సెలవు.

ఇట్లు,
నీ స్నేహితుడు,
విజయ్

చిరునామా:-
కె. రవి,
____________
____________
____________

© not to be republished

పై లేఖారచన ఆధారంగా ప్రశ్నలకు ఒక్క మాటలో సమాధానాలు రాయండి.

1. లేఖను రాసినది ఎవరు? ____________
2. ఏ తేదీన లేఖ రాసారు? ____________



Scanned with OKEN Scanner

3. లేఖ ఎక్కడినుండి రాసారు? ________

4. లేఖలో ఏ ప్రాంతం గూర్చి వివరించారు? ________

## III. విందాం - మాట్లాడుదాం

అ. గేయ కథను విన్నారు కదా! మీరు ఏదైనా ఒక కథను తీసుకొని గేయకథ రూపంలో పాడి వినిపించండి.

ఆ. "మనం ప్రశాంతత కోసం ప్రకృతిని వెతుకుతూ వెళ్లాము కదా! మరి అలాంటప్పుడు ఆ ప్రకృతిని మనమే పాడు చేయవచ్చా? ఎవరైనా ప్రకృతికి హాని కలిగిస్తూ మీకు కనిపిస్తే, వారిని మీరు ఎలా ఆపుతారు?"

ఇ. ఈ కింది గేయాన్ని తప్పులు లేకుండా చదవండి మరియు కింది ఖాళీలను పూరించండి.




1. పచ్చ పచ్చని చెట్ల నీడ మనకు ఎంతో ________ ఇస్తుంది.
2. చల్ల చల్లని పచ్చని తోటలో ________ పాట వినబడుతుంది.
3. కురిసే వానల వల్ల పొలాల్లో ________ పండుతుంది.
4. అడవులను పెంచడం మన అందరి ________.
5. ప్రకృతి మనకు ఇచ్చిన ఒక గొప్పనిధి ________ అని ఈ చిత్రం చెబుతోంది.



Scanned with OKEN Scanner

## IV. రాయడం నేర్చుకుందాం

అ. కింది చిత్రం ఆధారంగా నాలుగు వాక్యాలు రాయండి.



**ఉదా :-** కుంటాల జలపాతం ఆదిలాబాద్ జిల్లాలో ఉంది.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

ఆ. పర్యావరణ పరిరక్షణపై నాలుగు నినాదాలు రాయండి.

**ఉదా :-** పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................



Scanned with OKEN Scanner

## V. భాషను గురించి తెలుసుకుందాం

అ) గళ్ళలోని అక్షరాల సహాయంతో వ్యతిరేక పదాలు గుర్తించి రాయండి.

| | | | |
|---|---|---|---|
| పు | పె | టా | ఖం |
| వ | త్తి | క్క | నా |
| సు | ఓ | ద్ద | ల్లె |
| త | మ్మ | తం | న్న |
| ప్పు | ణ్య | మ్ము | శాం |

పాపం - ..................

కష్టం - ..................

అమ్మ - ..................

కోపం - ..................

తప్పు - ..................

ఆ) కింది పదాలకు వచనాలు మార్చి రాయండి.

1. దెబ్బ - ..................
2. చెట్లు - ..................
3. బొమ్మలు - ..................
4. ఆవు - ..................
5. దూడ - ..................
6. దేవతలు - ..................
7. గొడ్డలి - ..................
8. కట్టె - ..................
9. తప్పులు - ..................

### మీకు తెలుసా ?

పిల్లలూ! పేర్లను తెలిపే పదాలను "నామవాచకాలు" అంటారని తెలుసుకున్నాం కదా! మనకు గేయంనుండి రంగయ్య, గొడ్డలి, వనదేవత, ఆవు, అడవి అనే పదాలన్నీ నామవాచకాలే! మరి ఎందుకు ఇక ఆలస్యం పిల్లలూ! 3,4 పాఠాలలోని నామవాచక పదాలను వెతికి మీ నోటుపుస్తకంలో రాయండి.

### 2. సర్వనామము

నామవాచకానికి (పేర్లకు) బదులుగా వాడే పదాలను సర్వనామము అంటారు. ఒకే పేరును మాటిమాటికీ వాడకుండా ఉండటానికి ఇవి ఉపయోగపడతాయి.

- **ఉదాహరణలు:** అతడు, ఆమె, అది, ఇది, వారు, వీరు, నేను, మేము, మనము, నీవు, మీరు.

### గేయ కథలోని ఉదాహరణలు:

- వాడు:- "కొన్నాళ్ళు వాడు హాయిగా నవ్వేను" (ఇక్కడ 'వాడు' అంటే 'రంగయ్య.')



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

○ అది: "అది చూసి వనదేవత వచ్చెను" (ఇక్కడ 'అది' అంటే రంగయ్య చెట్లను కొట్టే పని).

○ నీవు (నీ): "నీ స్వార్థం కోసం దానిని నాశనం చేస్తే...". (ఇక్కడ 'నీ' అంటే పాఠం చదువుతున్న వారు).

ఇ). క్రింది వాక్యాలలో నామవాచకాలను, సర్వనామాలను గుర్తించి విడివిడిగా రాయండి:

1. రాము తెలివైన బాలుడు. అతడు ప్రతిరోజూ బడికి వెళ్తాడు.
2. సీత పాటలు పాడుతుంది. ఆమె గొంతు చాలా బాగుంటుంది.
3. తోటలో పూలు పూశాయి. అవి చాలా అందంగా ఉన్నాయి.
4. వనదేవత రంగయ్యకి ఆవును ఇచ్చింది. ఆమె అతడిని హెచ్చరించింది.

| క్రమసంఖ్య | నామవాచకము | సర్వనామము |
|---|---|---|
| 1 | రాము | అతడు |
| 2 | ________ | ________ |
| 3 | ________ | ________ |
| 4 | ________ | ________ |

ఈ. ఖాళీలను సరైన సర్వనామ పదాలతో పూరించండి:

(అతడు, ఆమె, అవి, వారు)

1. లత కథలు రాస్తుంది. ........ గొప్ప రచయిత్రి.
2. చెట్లు నీడను ఇస్తాయి. ........ మనకు ప్రాణాధారం.
3. రైతులు పొలం పనులు చేస్తున్నారు. ........ కష్టజీవులు.
4. రవి పరుగు పందెంలో గెలిచాడు. ........ బంగారు పతకం సాధించాడు.

## VI. మనమే చేద్దాం

మీ ఇంటి పరిసరాల్లో ఉన్న వివిధ రకాల మొక్కల పేర్లను సేకరించి, వాటి ఉపయోగాలు రాయండి.



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

# 8

# సత్ప్రవర్తన



చిత్రాన్ని చూసి మాట్లాడండి.

1. మొదటి చిత్రంలో బాబు పళ్ళు తోముకోకుండానే రొట్టె తింటున్నాడు కదా! ఇది సరి అయినదేనా?
2. రెండవ చిత్రంలో బాబు ఎవరికి నమస్కారం చేస్తున్నాడు?

**పాఠం ఉద్దేశం:** "మొక్కై వంగనిది మానై వంగదు" అన్నట్లుగా పిల్లలు చిన్నతనంనుంచీ మంచి అలవాట్లను నేర్చుకోకపోతే పెద్దయ్యాక కష్టాలు పడతారు అని తెలియజేయటమే ఈ పాఠం యొక్క ముఖ్య ఉద్దేశం.

**ప్రక్రియ** – "చిత్రకథ" – "ఒక కథలోని సంఘటనలను, పాత్రలను, మరియు సన్నివేశాలను ఒక క్రమ పద్ధతిలో, దృశ్య రూపంలో అమర్చే విధానమే చిత్రకథ".



Scanned with OKEN Scanner

ప్రతి విద్యార్థి మంచి అలవాట్లతో ఎదగాలి. "నేటి విద్యార్థులే రేపటి పౌరులు." వారి సత్ప్రవర్తనే రేపటి మంచి సమాజానికి కారణం అవుతుంది. సత్ప్రవర్తనకు కారణమయ్యే మంచి అలవాట్లు ఏవో తెలుసుకోండి. వాటిని ఆచరించండి.





















Scanned with OKEN Scanner


7
స్నానం చేయగానే భగవంతునికి నమస్కారం చేస్తాం.


8
మా చెల్లి, నేనూ కలిసి అల్పాహారం తింటాము.


9
అల్పాహారం తిన్న తర్వాత యూనిఫాం వేసుకుని బడికి వెళ్ళడానికి తయారవుతాం.


10
ప్రతిరోజు బడికి వెళ్లేముందు పెద్దల ఆశీర్వాదం తీసుకుంటాం.


11
ప్రతిరోజు క్రమం తప్పకుండా బడికి వెళతాం.


12
బడిలో గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వింటాను.


13
నాకు బొమ్మలు గీయడం అంటే చాలా ఇష్టం.


14
మా అమ్మ, నాన్న, నాన్నమ్మ, తాతయ్య మేము బడినుండి వచ్చేవరకు ఎదురుచూస్తుంటారు.


15
ఇంటికి రాగానే యూనిఫాం తీసేసి బట్టలు మార్చుకుని, తీసేసిన బట్టలను ఉతకడానికి వేస్తాం.



























Scanned with OKEN Scanner

## I. పదాలు నేర్చుకుందాం.

కింది పదాలకు అర్థాలు తెలుసుకొని మీ మాతృభాషలో రాయండి.

| పదం | అర్థం | మాతృభాషలో అర్థం |
|---|---|---|
| పళ్ళు | దంతాలు | |
| ఉదయం | పొద్దున్న | |
| పౌరులు | ప్రజలు | |
| సత్ప్రవర్తన | మంచి నడవడిక | |
| క్రమం | వరుస | |
| బడి | పాఠశాల | |
| గురువులు | ఉపాధ్యాయులు | |
| భోజనం | ఆహారం | |
| బట్టలు | దుస్తులు | |
| సంతోషం | ఆనందం | |

© NCERT not to be republished

## II. మళ్ళీ చదువుదాం - ప్రతిస్పందిద్దాం

అ. పాఠం ఆధారంగా ఈ కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.

1. నీవు నిద్ర లేవగానే మొదటగా ఏ పని చేస్తావు?
2. మంచి ఆరోగ్యం కావాలంటే మనం ఏం చేయాలి?
3. మీరు ప్రతిరోజు పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారా? తీసుకుంటే ఏయే సమయాల్లో తీసుకుంటారు?
4. మీరు బట్టలు మార్చుకున్న తర్వాత ఆ బట్టలను ఏం చేస్తారు?



Scanned with OKEN Scanner

ఆ. పాఠం ఆధారంగా ఈ కింది ప్రశ్నలకు రెండు మూడు వాక్యాలలో సమాధానం ఇవ్వండి.

1. చేతులు, కాళ్ళు శుభ్రం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలేమిటి?
2. మీరు నిద్రపోయేటప్పుడు మీ నానమ్మ తాతయ్యల వద్ద వినే కథలలో ఏదైనా ఒకటి చెప్పండి.

ఇ. ఈ కింది గద్యమును చదివి అర్థం చేసుకోండి.

## బతుకమ్మ పండుగ




బతుకమ్మ పండుగ అనేది తొమ్మిది రోజుల పండుగ. భాద్రపద అమావాస్యనుండి మొదలయ్యే ఈ పండుగ రోజుల్లో పూలను పేర్చి బతుకమ్మలను చేయడం, ప్రతి రోజు ఆ బతుకమ్మలకు నైవేద్యం పెట్టడం ఈ పండుగలో ఒక ముఖ్యభాగం. ప్రకృతి ఒడిలో దొరికే స్వచ్ఛమైన ఆహార పదార్థాలు అయిన నువ్వులు, బియ్యం పిండి, బెల్లం, అటుకులు, పాలతో చేసిన ప్రసాదాన్ని ప్రతిరోజు అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు చివరి రోజు పులిహోర, దద్దోజనం, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం, నిమ్మకాయ అన్నం వంటి ఐదు రకాల అన్న ప్రసాదాలను మరియు చపాతీలు, బెల్లం, నెయ్యి కలిపి చేసిన మలీద ముద్దలు ప్రధాన ఆకర్షణగా ఉంటాయి. ఈ పదార్థాలన్నీ మనకు ఆరోగ్యంతోపాటు వివిధ రకాల పోషకాలను అందిస్తాయి.

కింది ప్రశ్నలు చదివి సరైన సమాధానము గుర్తించండి.



Scanned with OKEN Scanner

1. బతుకమ్మ పండుగ ఎప్పుడు మొదలవుతుంది?

అ. మార్గశిర అమావాస్య ☐ ఆ. వైశాఖ అమావాస్య ☐
ఇ. భాద్రపద అమావాస్య ☐ ఈ. కార్తీక అమావాస్య ☐

2. బతుకమ్మ పండుగ ఎన్ని రోజులు చేస్తారు?

అ. ఐదు రోజులు ☐ ఆ. నాలుగు రోజులు ☐
ఇ. ఎనిమిది రోజులు ☐ ఈ. తొమ్మిది రోజులు ☐

3. వేటిని పేర్చి బతుకమ్మలను చేస్తారు?

అ. ఆకులు ☐ ఆ. పువ్వులు ☐
ఇ. కొమ్మలు ☐ ఈ. కాయలు ☐

4. చపాతీలు, బెల్లం, నెయ్యి కలిపి చేసిన ముద్దలను ఏమంటారు?

అ. దద్దోజనం ☐ ఆ. మలీద ముద్దలు ☐
ఇ. పులిహోర ☐ ఈ. పూర్ణం ☐

## III. విందాం - మాట్లాడుదాం

అ. ఆంధ్రప్రాంతంలో ప్రత్యేకమైన పిండి వంటకం అరిసెలు.

పండుగ, శుభకార్యాలు జరిగే సమయంలో ఈ వంటకాన్ని తయారు చేస్తారు. దీనిని ఇష్టపడని వ్యక్తి ఉండరు.

అరిసెలకు కావలసిన సామాగ్రి

బియ్యం – 1 కిలో
బెల్లం – ¾ కిలో
నువ్వులు – 2 టేబుల్ స్పూన్లు
నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు
నూనె – వేయించడానికి సరిపడా



తయారు చేసే విధానం:

బియ్యాన్ని 6 గంటలు నానబెట్టి నీరు వంపి ఆరబెట్టి మెత్తగా పిండి చేసుకోవాలి.
బెల్లంలో కొద్దిగా నీరు వేసి పాకం తయారు చేయాలి.
పాకంలో బియ్యంపిండి, నువ్వులు వేసి కలిపి ముద్దలా చేసుకోవాలి.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

చిన్న ఉండలు చేసి అరిటాకుల పై ఒత్తి గుండ్రటి ఆకారంలో తయారు చేయాలి.
వేడి నూనెలో బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి.
చివరగా నెయ్యి రాసి వడ్డించాలి.

అ. ఆంధ్ర ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన అరిసెలు తయారు చేసే విధానం తెలుసుకున్నారు కదా! ఈ మాదిరిగానే మీ ప్రాంతంలో ప్రసిద్ధమైన వంటకాన్ని గురించి తెలుపుతూ దాని తయారీ విధానాన్ని మీ స్నేహితులతో పంచుకోండి.

ఇ. పరిశుభ్రత – ఆరోగ్యం అనే అంశం మీద ఒక చిన్న నాటికను ప్రదర్శించండి.

## IV. రాయడం నేర్చుకుందాం

అ. ఈ క్రింది చిత్రాన్ని చూడండి. ఈ బొమ్మలో కనిపిస్తున్న ఖాళీ కంచంలోకి బాణం గుర్తుతో మీకు ఇష్టమైన ఆహార పదార్థాలను చేర్చండి.



ఆ. ఈ పై చిత్రాన్ని చూడండి. బొమ్మలో కనిపిస్తున్న ఆహారపదార్థాలలో వండిన పదార్థాలను వండని పదార్థాలను వేరు చేసి పట్టికలో రాయండి.



Scanned with OKEN Scanner

| పండిన పదార్థాలు | పండని పదార్థాలు |
| --- | --- |
| | |

ఇ. ఈ కింది పోస్టర్ ను ఆధారంగా చేసుకుని అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.






Scanned with OKEN Scanner

క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి

1. పేటిని తాకిన తరువాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి?
2. శుభ్రమైన చేతులు మనల్ని ఎలా ఉంచుతాయి?
3. మనం చేతులను శుభ్రంగా కడుక్కోవడానికి ఏమి ఉపయోగించాలి?
4. ఈ పోస్టరును విడుదల చేసినవారు ఎవరు?

## V. భాషను గురించి తెలుసుకుందాం

అ. ఈ కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.

1. క్రమం - ________    2. శ్రద్ధ - ________
3. వింటాను - ________    4. శుభ్రం - ________

ఆ. ఈ కింది గడులలోని ఏక వచన పదాలను, బహువచన పదాలను గుర్తించి వాటిని కింద ఇవ్వబడిన పట్టికలో రాయండి.

| | | | |
|---|---|---|---|
| వి | లు | వ | పు |
| ప | ద్యా | లు | స్త |
| త్తు | లు | ర్థి | కా |
| కు | ను | కు | లు |

| ఏకవచన పదాలు | బహువచన పదాలు |
|---|---|
| విద్యార్థి | |
| | విలువలు |
| పుస్తకం | |
| పద్యం | |
| | విపత్తులు |

పురుషాలు

మనము మాట్లాడేటప్పుడు లేదా వాక్యాలు రాసేటప్పుడు వ్యక్తులను సూచించే సర్వనామాలను పురుషాలు అంటారు. ఇవి మూడు రకాలు.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

| పురుషం | సర్వనామాలు | అర్థం | ఉదాహరణ |
|---|---|---|---|
| ఉత్తమ పురుష | నేను, మేము | మాట్లాడుతున్న వ్యక్తి తన గురించి తాను మాట్లాడటం. | నేను పాఠశాలకు వెళ్ళాను |
| మధ్యమ పురుష | నీవు, మీరు | ఎదుటి వ్యక్తిని ఉద్దేశించి మాట్లాడటం. | నీవు ఎప్పుడు వస్తావు |
| ప్రథమ పురుష | అతడు, ఆమె, వారు, ఇది, అది, ఇవి, అవి | ఎక్కడో ఉన్న వారిని గురించి మాట్లాడటం. | ఆమె కూడా పాఠశాలకు వస్తుంది. |

వివరణ

నేను/ మేము – ఉత్తమ పురుష

నీవు/ మీరు – మధ్యమ పురుష

అతడు/ ఆమె/ వారు – ప్రథమ పురుష

అ. కింది వాక్యాలు ఏ పురుషలో ఉన్నవో ఖాళీలో రాయండి.

1. మీరు ఎక్కడికి వెళ్తున్నారు ______
2. నేను పాట పాడుతాను ______
3. అతను వస్తాను అన్నాడు ______

## VI. మనమే చేద్దాం

i. మంచి అలవాట్ల ఆధారంగా మీ దినచర్యను రాయండి



Scanned with OKEN Scanner

# 9 మేము లెక్కించగలం



**చిత్రాన్ని చూసి మాట్లాడండి.**

1. పై చిత్రంలో ఎంతమంది అమ్మకందారులు ఉన్నారు?
2. పై చిత్రంలో కనిపిస్తున్న కూరగాయల పేర్లను తెలియజేయండి.
3. ఒక డజనుకు ఎన్ని అరటి పండ్లు వస్తాయో చెప్పండి?

**పాఠం ఉద్దేశం:** విద్యార్థులకు నిత్యజీవితంలో అవసరమైన సంఖ్యలు మరియు కొలతల గురించి తెలుపడమే ఈ పాఠ్యాంశ ప్రధాన ఉద్దేశం.



Scanned with OKEN Scanner

విద్యార్థులకు సూచనలు:-

- పాఠంలోని బొమ్మలను చూడండి.
- వాటి గురించి మాట్లాడండి.
- గేయం పాడేటప్పుడు శ్రద్ధగా వినండి. మీరూ పాడండి.
- గేయాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- ఆ పదాలకు అర్థాలను మీ ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకోండి.

**పాఠ్యభాగ వివరాలు :** ఈ పాఠం 'గేయ' ప్రక్రియకు చెందినది. లయబద్ధంగా పాడటానికి అనువుగా ఉండేది గేయం.

ఉపాధ్యాయులకు సూచనలు: పక్కన ఉన్న తెలుగు అంకెలను కూడా పరిచయం చేయండి.

1 ౧

ఒకటి ఒకటి ఒక్కటి
మనమంతా ఒక్కటి.



2 ౨

రెండు రెండు రెండు
మంచి చెడులు రెండు.



© NCERT not to be republished



Scanned with OKEN Scanner

# 3 ౩

మూడు మూడు మూడు
వర్షా, శీత, వేసవి కాలాలు మూడు



# 4 ౪

నాలుగు నాలుగు నాలుగు
ఋగ్వేదం, యజుర్వేదం
సామవేదం, అధర్వణ వేదాలు
నాలుగు.




# 5 ౫

ఐదు ఐదు ఐదు
నింగి, నేల, నిప్పు, గాలి, నీరు
పంచభూతాలు ఐదు





Scanned with OKEN Scanner

# 6 ౬

ఆరు ఆరు ఆరు
తీపి, పులుపు, ఉప్పు, కారం,
చేదు, వగరు షడ్రుచులు ఆరు.



# 7 ౭

ఏడు ఏడు ఏడు
ఆది, సోమ, మంగళ, బుధ,
గురు, శుక్ర, శని వారములు ఏడు.




# 8 ౮

ఎనిమిది ఎనిమిది ఎనిమిది
మనకున్న దిక్కులు- మూలలు
ఎనిమిది




© NCERT not to be republished



Scanned with OKEN Scanner

# 9 ౯



తొమ్మిది తొమ్మిది తొమ్మిది
నవరసాలన్నవి తొమ్మిది

# 10 ౧౦



పది పది పది
దశావతారాలన్నవి పది

# 11 ౧౧



పదకొండు పదకొండు పదకొండు
క్రికెట్ జట్టులోని ఆటగాళ్లు
పదకొండు



Scanned with OKEN Scanner

# 12వ పాఠం

# తెలుగు నెలలు

| | | | |
|---|---|---|---|
| చైత్రము | వైశాఖము | జ్యేష్ఠము | ఆషాఢము |
| శ్రావణము | భాద్రపదము | ఆశ్వయుజము | కార్తీకము |
| మార్గశిరము | పుష్యము | మాఘము | ఫాల్గుణము |

పన్నెండు పన్నెండు పన్నెండు
ఏడాదికి నెలలున్నవి పన్నెండు

## I. పదాలు నేర్చుకుందాం.

అ. కింది పదాలకు అర్థాలు తెలుసుకొని మీ మాతృభాషలో చెప్పండి, రాయండి.

| పదం | ఉచ్చారణ | పదం | మాతృభాష |
|---|---|---|---|
| గిద్ద | Gidde | 12 గ్రాములు | |
| పిరిచిట్టి | Pirichitti | 24 గ్రాములు | |
| అరసోల | Arasola | 48 గ్రాములు | |
| సోల | Sola | 96 గ్రాములు | |
| తవ్వెడు | Tavvedu | 192 గ్రాములు | |
| మానెడు | Maanedu | 384 గ్రాములు | |
| అడ్డెడు | Addedu | 786 గ్రాములు | |
| కుంచెడు | kunchedu | 1.5 కిలో | |
| తూమెడు/ తూము | Tumedu / Thoomu | 3 కిలోలు | |
| గిద్దెడు | Giddedu | 6 కిలోలు | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

| | | |
|---|---|---|
| అంగుళం | Angulam | 2.54 సెంటీ మీటర్లు |
| బెత్తెడు | Betthedu | 3 అంగుళాలు |
| జానెడు | Jaanedu | 3 బెత్తెలు |
| అడుగు | Adugu | 12 అంగుళాలు |
| మూర | Moora | 2 జానెలు |
| గజం | Gajam | 3 అడుగులు |
| మీటరు | Meetaru | 1.094 గజాలు |
| కుంచం | Kuncham | 10 సెంట్లు |
| గుంట | Gunta | 121 చదరపు గజాలు |
| ఎకరం | Ekaram | 40 గుంటలు |
| అర్ధపావు | Ardhapaavu | 125 మిల్లీ లీటరు |
| పావుశేరు | Paavusheru | 250 మిల్లీ లీటరు |
| అర్ధశేరు | Ardhasheru | 500 మిల్లీ లీటరు |
| శేరు | Sheru | 1000 మిల్లీ లీటరు |
| దినము | Dinamu | రోజు |
| వారం | Vaaramu | ఏడు రోజులు |
| పక్షం | Paksham | 15 రోజులు |
| మాసం | Maasam | నెల |
| త్రైమాసికం | Traimaasikam | మూడు నెలలు |
| అర్ధవార్షికం | Ardhavaarshikam | ఆరు నెలలు |
| వార్షికం/ ఏడాది | Vaarshikam / edaadi | సంవత్సరం |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

ఆ. తెలుగు మరియు ఆంగ్లంలో సంఖ్యలను తెలుసుకోండి. మీ మాతృభాషలో రాయండి.

| సంఖ్య | తెలుగు సంఖ్యలు | తెలుగు పదం | ఉచ్చారణ | మాతృభాష |
|---|---|---|---|---|
| 13 | ౧౩ | పదమూడు | Padamudu | |
| 14 | ౧౪ | పధ్నాలుగు | Padhnaalugu | |
| 15 | ౧౫ | పదిహేను | Padihenu | |
| 16 | ౧౬ | పదహారు | Padahaaru | |
| 17 | ౧౭ | పదిహేడు | Padihedu | |
| 18 | ౧౮ | పద్దెనిమిది | Paddhenimidi | |
| 19 | ౧౯ | పందొమ్మిది | Pandommidi | |
| 20 | ౨౦ | ఇరవై | Iravai | |
| 30 | ౩౦ | ముప్పై | Mupphai | |
| 40 | ౪౦ | నలభై | Nalabhai | |
| 50 | ౫౦ | యాభై | Yaabhai | |
| 60 | ౬౦ | అరవై | Aravai | |
| 70 | ౭౦ | డెబ్భై | Debbhai | |
| 80 | ౮౦ | ఎనభై | Enabhai | |
| 90 | ౯౦ | తొంభై | Tombhai | |
| 100 | ౧౦౦ | వంద | Vanda | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

## II. మళ్ళీ చదువుదాం - ప్రతిస్పందిద్దాం

అ. పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. మనం తెలుగు సంఖ్యలను ఎందుకు నేర్చుకోవాలి?
2. ఋతువులు ఎన్ని? అవి ఏవి?
3. వారాల పేర్లను తెలపండి.
4. మనకున్న వేదాలు ఎన్ని? అవి ఏవి?
5. 12 తెలుగు నెలల పేర్లు రాయండి.

ఆ. పాఠం ఆధారంగా కింది అంకెలకు సరైన పదాలతో జతపరచండి.

| అ) | | ఆ) | |
|---|---|---|---|
| 1) | 01 | అ) | పది |
| 2) | 05 | ఆ) | ఎనిమిది |
| 3) | 07 | ఇ) | ఐదు |
| 4) | 08 | ఈ) | ఒకటి |
| 5) | 10 | ఉ) | ఏడు |

## III. విందాం - మాట్లాడుదాం

అ. కింది అంశాన్ని చదవండి.

ఒక చిన్న గ్రామంలో రామయ్య అనే రైతు ఉండేవాడు. ఒక రోజు అతను తన పొలంలో పనులు చేసుకుంటూ ఉండగా, తన కొడుకు విష్ణుకు కొలతల గురించి నేర్పాలని అనుకున్నాడు.

రామయ్య ఇలా అన్నాడు:

"విష్ణు! వంటింట్లో అమ్మ పిడికెడు బియ్యం, చిటికెడు ఉప్పు వేసి అన్నం వండుతుంది. అలాగే దోసెడు నూనె వేసి వంట చేస్తుంది. ఇవన్నీ చిన్న కొలతలు."

అతను మరింత వివరించాడు:

"నాటికాలంలో ఎక్కువమందికి వంట వండడానికి అవసరమైన బియ్యాన్ని తవ్వ, అడ్డెడు, సేరు, కుంచంలలో కొలిచేవారు, ఇప్పుడు గ్రాము, కిలోగ్రాములలో కొలుస్తున్నారు."



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

విష్ణు ఆసక్తిగా అడిగాడు:

"నాన్నా! మరి పొడవులను ఎలా కొలుస్తారు?"

రామయ్య నవ్వుతూ చెప్పాడు:

"చిన్నదాన్ని అంగుళం అంటారు. కొంచెం పెద్దది బారెడు. ఇంకా పెద్దగా కొలవాలంటే గజము, మీటరు ఉపయోగిస్తాం. మన గ్రామం నుండి పట్టణం వరకూ ఉన్న దూరాన్ని కిలోమీటర్లలో కొలుస్తారు."

అప్పుడే వచ్చిన అమ్మ "విష్ణు! నీకు ద్రవ పదార్థాల కొలతలు తెలుసా?" అని అడిగింది.

దానికి విష్ణు "ఎలా కొలుస్తారు అమ్మా!" అంటూ ప్రశ్నించాడు.

"ఈ రోజు పాలు పోసే వ్యక్తి వచ్చాడు కదా! అతను పాలు ఎలా పోస్తాడు?" అని అమ్మ అడిగింది. "ఒక డబ్బాతో కొలిచాడు" అన్నాడు విష్ణు. "ఆ డబ్బానే లీటరు అంటారు. ద్రవ పదార్థాలను లీటర్లలో కొలుస్తారు" అని వివరించింది సీతమ్మ.

అలా రామయ్య, సీతమ్మలు తమ కొడుకుకు చిన్న చిన్న ఉదాహరణలతో కొలతలన్నీ నేర్పించారు. విష్ణు చాలా సంతోషంగా "నాన్నా! ఇప్పుడు నాకు అన్ని కొలతలు బాగా అర్థమయ్యాయి!" అన్నాడు

పై కథ ఆధారంగా కింద అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. దూరాన్ని కొలిచే కొలతల పేర్లను రాయండి?
2. ఘన పదార్థాలను కొలిచే కొలతల పేర్లను రాయండి?
3. ద్రవ పదార్థాలను కొలిచే కొలతల పేర్లను రాయండి?
4. పై కథకు శీర్షికను పెట్టండి?

ఆ. కింద ఇచ్చిన సంభాషణలను చదవండి. (సరదాగా కాస్త నవ్వుకుందాం)

1. టమాటా: "నేను ఎర్రగా ఉన్నాను!"
   బెండకాయ: "అయితే నేను తెలివితేటలు ఇస్తాను. మనిద్దరం కలిస్తే సాంబార్ హిట్!"

2. పాలకూర అన్నది: "నన్ను తింటే బలం వస్తుంది!"
   పిల్లాడు: "అందుకే నువ్వు ఇంత బలంగా నేల మీద పడిపోయావా?"

3. మామిడి పండు: "నేనే రాజు!"
   అరటి పండు: "సరే రాజా... కానీ నా మీద కాలు వేశారా జారిపడతారంతే!"



Scanned with OKEN Scanner

4. పాలు చెప్పింది: "నేను తెల్లగా శుభ్రంగా ఉంటాను!"
పెరుగు నవ్వింది: "ఒక్క రోజు నాతో ఉంటే నువ్వూ మారిపోతావు!"

5. నూనె: "నేను లేకుండా వంట లేదు!"
నెయ్యి: "అయ్యో నేను వస్తే వంటకు తిరుగే లేదు!"

6. నీళ్లు అన్నాయి: "మేము లేకపోతే జీవనం లేదు!"
గాలి చెప్పింది: : "నేను లేకపోతే అసలు జీవమే లేదు!"

7. వంకాయ అడిగింది: "నన్ను ఎందుకు ఎప్పుడూ కూరలో వేస్తారు
బంగాళాదుంప: "నువ్వు లేకపోతే కూరకి రుచి రాదు!"

8. కీరదోసకాయ: "నేను చాలా చల్లదనాన్ని ఇస్తా!"
మిరపకాయ: "అవును... నీ చల్లదనాన్ని తగ్గించేది నేనేగా!"

ఇలాగే సరదాగా నవ్వుకునే సంభాషణలు రెండు తయారు చేసి, మీ స్నేహితులతో పంచుకోండి.

## IV. రాయడం నేర్చుకుందాం

అ. కింద అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) పై అంశాల ఆధారంగా మీ ఇంట్లో వారానికి సరిపడే కూరగాయలను ఎంత పరిమాణంలో కొనుగోలు చేస్తారో రాసుకొని రండి.
2) మీ తరగతికి అవసరమైన సమయ పట్టిక తయారు చేయండి.
3) మీ పాఠశాలలో జరిగే నిత్యకృత్యాల గురించి కొత్తగా చేరిన విద్యార్థికి నీకూ మధ్య జరిగిన సంభాషణ రాయండి.

ఆ. కింది బొమ్మలను చూసి వాటి పేర్లను తెలుసుకోండి. వీటిల్లో ప్రస్తుతపు కొలతలు, పాతరకం కొలతలు ఉన్నాయి. రెండింటికి మధ్యగల తేడాలను తెలుసుకుని వాటి పేర్లను కింది పట్టికలో రాయండి.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner



త్రాసు



5 కేజీలు



లీటర్ల కొలత



గడియారం



తులం బంగారం



కొలబద్ద



ధాన్యపు కొలతల పాత్రలు



టేపు

| పాత కాలపు కొలతలు | ప్రస్తుత కొలతలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

not to be republished



Scanned with OKEN Scanner

## V. భాషను గురించి తెలుసుకుందాం

అ. కింది ఏకవచన పదాలకు బహువచన పదాలు రాయండి.

1) దినం ________
2) మాసం ________
3) ఋతువు ________
4) కాలం ________
5) దిక్కు ________

ఆ. కింది పదాలకు వ్యతిరేక పదాలను రాయండి.

1. పొడువు – ________ 2. బరువు – ________
3. దగ్గర – ________ 4. లాభం – ________
5. తక్కువ – ________ 6. మంచి – ________

ఇ. కింది వాక్యాలు ఏ పురుషలో ఉన్నాయో రాయండి.

1) నేను బడికి వెళ్తున్నాను. – ________
2) నువ్వు ఆటలు ఆడుకుంటావా? – ________
3) అతను పుస్తకం చదువుతున్నాడు. – ________
4) వారు పరుగెడుతున్నారు. – ________
5) అవి మామిడి పండ్లు. – ________

ఈ. భాషాభాగాలలో విశేషణం

మన తెలుగు భాషను ఐదు భాగాలుగా విభజించారు. అందులో నాలుగవది విశేషణం. ఇది నామవాచకం లేదా సర్వనామం యొక్క గుణం, రంగు, పరిమాణం, సంఖ్య, స్వభావం మరియు ఆకారం వంటి లక్షణాలను తెలుపుతుంది. ఇది ఒక వస్తువు లేదా వ్యక్తి గురించి మరింత సమాచారాన్ని అందిస్తుంది.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

ఉదాహరణలు:
మంచి, చెడు, తెల్లని, ఎర్రని, పొట్టి, పొడుగు. ఎక్కువ, తక్కువ, కొద్ది, ఐదు
వాక్య ప్రయోగం: సీత అందమైన అమ్మాయి" (అందమైన - విశేషణం )

## అభ్యాసాలు :

కింది వాక్యాలలోని విశేషణాలను గుర్తించి రాయండి.

1. గుర్రం వేగంగా పరుగెడుతుంది. – ____________
2. రవళి అందమైన అమ్మాయి. – ____________
3. రఘు చాలా పొడవుగా ఉంటాడు. – ____________
4. ఈరోజు తరగతిలో తక్కువమంది పిల్లలు ఉన్నారు. – ____________
5. పాండవులు ఐదుగురు అన్నదమ్ములు. – ____________

## VI. మనమే చేద్దాం

అ. ప్రాచీన కాలంలో ఉపయోగించే కొలమానాల చిత్రాలను, ప్రస్తుతకాలంలో ఉపయోగించే కొలమానాల చిత్రాలను సేకరించి చార్టుపై ప్రదర్శించండి.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner



# 10 చేతివృత్తుల గొప్పతనం







చిత్రాన్ని చూసి మాట్లాడండి.

1. పై చిత్రంలో మీరు ఏమేమి గమనించారు?
2. ఇటువంటి వస్తువులు  ఎప్పుడైనా చూసారా?
3. ఈ బొమ్మలు ఏ ప్రాంతాలలో ఎక్కువగా లభిస్తాయి?
4. భారతదేశంలో ఇటువంటి హస్తకళలు ఎక్కడ కనిపిస్తాయి?

**ఉద్దేశం:** ఈ పాఠం యొక్క ప్రధాన ఉద్దేశం విద్యార్థులలో భారతీయ కళలు - సంస్కృతి, విజ్ఞానంపట్ల అవగాహన కల్పించడం.

**ప్రక్రియ** – "సంభాషణ" ప్రకియకు చెందినది. సంభాషణ అనగా ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ వ్యక్తుల మధ్య జరిగే మాటల ప్రక్రియ.



Scanned with OKEN Scanner

**ఉపాధ్యాయులకు సూచనలు:-**

- ఈ పాఠాన్ని సంభాషణ పద్ధతిలో చెప్పండి. మన భారతీయ హస్తకళల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి రేకెత్తించే విధంగా పాఠ్యబోధన చేయండి. ఈ కళల వెనుక దాగి ఉన్న కళాకారుల కృషిని విద్యార్థులు అభినందించే విధంగా చేయండి.



**నేతకళ:** నువ్వన్నట్లుగా మగ్గం మీద కూర్చుని పని చేసేటప్పుడు, ఒక దారపు పోగు అటుదిటైనా నేసే రూపము మారిపోతుంది అన్నది నిజం. నీవేమైనా తక్కువా! నీ చేతులతో నువ్వు దేశమంతా కొలిచే అయోధ్యా రాముడు, బుద్ధుడు లాంటి ఎన్నో అద్భుతాలే చేసావు కదా!



**హస్తకళ:** వందనాలు నేతన్నా! అవును హస్తకళ అంటేనే చేతులతో చేసేది కదా! నీ పనితో పోలిస్తే నేనెంత? ఎన్నో వందల యేళ్ళ చరిత్ర నీది. దారానికి రంగులు అద్ది "నువ్వు సృష్టించే వస్త్రం ఒక కావ్యంలా ఉంటుంది."

**హస్తకళ:** అన్నా! నీవు మాత్రం అగ్గిపెట్టెలో పట్టేంత వస్త్రాన్ని చేసావుగా, నువ్వేమైనా తక్కువా! లోకమంతా మెచ్చుకున్నారు.





**శిల్పకళ:** వందనాలు శిల్పకళా మిత్రమా! ఎలా వున్నావు? ఈ మధ్య కాలంలో నీ గురించి అందరూ గొప్పగా చెప్పుకోవడం వింటున్నాం. చెక్కతో, మట్టితో, లోహంతో నువ్వు ఎంతో అందంగా, నీ చేతులతో చేసే వస్తువులు /శిల్పాలు చూస్తుంటే నాకెంతో ముచ్చటగా వుంది.



Scanned with OKEN Scanner

**చేనేత కళ:** నిజమే అన్నా! నేను చేసిన మంగళగిరి, పెడన, ఇక్కత్, గద్వాల, నారాయణ పేట, పట్టు వస్త్రాలు లేని ఇల్లు లేదంటే నమ్ము.





**హస్తకళ:** అన్నా! ఈ మధ్య నూతన సాంకేతికత పద్ధతులు రావడంతో మనం ప్రజలందరికీ ఇంకా దగ్గర అవుతున్నాం. ఇది మనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది కదా!

**సాంకేతికత:** నాదేముంది. "నా పుట్టుకకు మీలాంటి వారి కొత్త ఆలోచనలే మూలం కదా!" మన కళలను ముందు తరాలకు తెలియజేయడానికి నేను ఎప్పుడూ మీకు అండగా ఉంటాను. కానీ నన్ను మీరు ఏ విధంగా ఉపయోగించుకుంటారో మీ మీదే ఆధారపడి ఉంది.





పోచంపల్లి వస్త్రాలు (ఇక్కత్) నేస్తున్న నేతన్న - (జ్యామితీయ ఆకృతులు)



Scanned with OKEN Scanner



కొండపల్లి ప్రతిమలు చేస్తున్న కళాకారిణి

**మీకు తెలుసా?**
సుమారు 5.5 మీటర్ల పొడవు, 48 అంగుళాల వెడల్పు, 160 గ్రాముల బరువు ఉండి, అగ్గిపెట్టెలో పట్టేంత చీరను రాజన్న సిరిసిల్ల జిల్లా నేతన్నలు నేసారు.

## I. పదాలు నేర్చుకుందాం.

కింది పదాలకు అర్థాలు తెలుసుకొని మీ మాతృభాషలో రాయండి.

| పదం | అర్థం | మాతృ భాష |
|---|---|---|
| వందనాలు | నమస్కారాలు | |
| ప్రతిమ | బొమ్మ | |
| నూతన | కొత్త | |
| లోకం | ప్రపంచం | |
| అండ | తోడు | |

## II. మళ్ళీ చదువుదాం - ప్రతిస్పందిద్దాం

అ. పాఠం చదివి, కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1) ఈ పాఠంలో ఎవరెవరి మధ్య సంభాషణ జరిగింది?

..............................................................................

2) హస్తకళ అంటే ఏమిటి?

..............................................................................



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

3) నేతకళకు ఎన్నేళ్ళ చరిత్ర ఉంది?

..................................................................................

4) నేతకళ, హస్తకళలకు సాంకేతికత ఏ విధంగా సహాయపడుతుందో ఆలోచించి రాయండి .

..................................................................................

అ. పాఠం చదివి ఈ క్రింది వాక్యాలు ఎవరన్నారో ( ) గుర్తించండి.

| | వాక్యం | ఎవరన్నారు? |
|---|---|---|
| 1) | నువ్వు సృష్టించే వస్త్రం ఒక కావ్యంలా ఉంటుంది. | నేతకళ/హస్తకళ/సాంకేతికత |
| 2) | "నా పుట్టుకకు మీలాంటి వారి కొత్త ఆలోచనలే మూలం కదా!" | నేతకళ/హస్తకళ/సాంకేతికత |
| 3) | అయోధ్యారాముడు, బుద్ధుడు లాంటి ఎన్నో అద్భుతాలే చేసావు కదా! | నేతకళ/హస్తకళ/సాంకేతికత |

ఇ. కింది పేరాను చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ఆసియాలోనే గొప్ప యంత్రం:**

చింతకింది మల్లేశం నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన వ్యక్తి. అతని తల్లి చీరలు నేసేది. ఒక చీరకు ఆసు పోయడానికి దారాన్ని పిన్నుల చుట్టు 9 వేలసార్లు అటూ ఇటూ తిప్పవలసివచ్చేది. ఇలా రోజుకి 18వేలసార్లు దారాన్ని కండెల చుట్టూ తిప్పితే గానీ (25 కి.మీ) రెండు చీరలు తయారయ్యేవి కావు. దారాన్ని కండెల చుట్టూ తిప్పుతుంటే మల్లేశం తల్లి చేతులు లాగుతూ ఉండేవి. అమ్మ భుజం నొప్పితో రోజంతా బాధపడుతుంటే అమ్మ కష్టం గట్టెక్కేదెలా, ఏదో ఒకటి చేయాలనుకున్నాడు. తన సృజనాత్మకతను ఉపయోగించి 2000 ల సంవత్సరంలో నూతనంగా "ఆసు యత్రం" కనిపెట్టాడు. యంత్రం తయారుచేయడానికి ఏడేళ్లు పట్టింది. దానికి తన అమ్మ పేరే పెట్టాడు."లక్ష్మి ఆసు యంత్రం". 2011లో ఆసు యంత్రానికి సాఫ్ట్‌వేర్ జత చేస్తామనీ అమెరికా ముందుకు వచ్చింది. ఆసియాలో "ది బెస్ట్" అని ప్రశంస పొందింది. అదే ఏడాది "ఉత్తమ గ్రామీణ ఆవిష్కరణ"గా ఎంపిక కాబడింది. ఈ ఆవిష్కరణకు మల్లేశంగారు రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్నారు.



Scanned with OKEN Scanner

ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి

**ప్రశ్నలు:**

1) ఆసియాలోనే "ది బెస్ట్" యంత్రంగా పిలువబడే యంత్రాన్ని తయారు చేసినది ఎవరు?

2) ఎవరికోసం ఆసు యంత్రం తయారుచేయబడింది?

3) ఆసు యంత్రానికి పెట్టిన పేరు ఏమిటి?

4) ఆసు యంత్రం సిద్ధం అవ్వడానికి ఎంత కాలం పట్టింది?

5) మీరు మీ తల్లిదండ్రులకు/ఇతరులకు ఏదైనా సహాయం చేసారా? రాయండి.

## III. విందాం - మాట్లాడుదాం

అ. కొండపల్లి, ఏటికొప్పాక, ఫిలిగ్రీ మొదలైన హస్తకళల గురించి విన్నారు కదా! భారతదేశంలో ప్రసిద్ధి చెందిన ఇంకొన్ని హస్త కళల గురించి చెప్పండి. ఈ కళలకు సంబంధించిన వస్తువులు సేకరించి, తరగతి గదిలో ప్రదర్శించండి.

ఆ. ఉపాధ్యాయులు చెప్పే విషయాన్ని శ్రద్ధగా వింటూ, ఈ పనిని పూర్తి చేయండి.

"చక్కని చొక్కా చేద్దామా!"



1) చతురస్ర ఆకారంలో ఉన్న ఒక పేపర్‌ను తీసుకోండి.



© NCERT not to be republished



Scanned with OKEN Scanner

2) మధ్యలో నిలువుగా మడవండి.



3) కింది అంచుల వద్ద కొద్ది వరకు పైకి మడవండి.



4) పై భాగాన్ని కొద్దిగా కిందకు మడవండి. (కాలర్ కోసం)



5) కింది వైపు మడిచిన భాగాన్ని కాలర్ కిందకు దూర్చండి.



చక్కని చొక్కా సిద్ధం.

© NCERT not to be republished

## IV. రాయడం నేర్చుకుందాం

అ. రెండు తెలుగు రాష్ట్రాలలో గల చేనేతలకు ప్రసిద్ధమైన ప్రాంతాల పేర్లు, వాటి ప్రత్యేకతలు రాయండి. (ఒక్కో రాష్ట్రం నుంచి ఐదు చొప్పున మొత్తం పది ప్రాంతాల గురించి రాయండి.)

ఆ) సంభాషణ:

మీ పాఠశాల నుండి మిమ్మల్ని తెలంగాణ రాష్ట్రంలోని పోచంపల్లి/ ఆంధ్ర రాష్ట్రంలోని పెడన గ్రామానికి తీసుకువెళ్ళారు. అక్కడ నేత కళాకారులను కలిసారు. వారితో ఏమి మాట్లాడాలి అనుకున్నారో సంభాషణ రూపంలో ఊహించి రాయండి.



Scanned with OKEN Scanner

ఉదాహరణగా ఇవ్వబడిన సంభాషణను పొడిగించండి.

**విద్యార్థి:** నమస్కారం నేతన్న!

**నేత కళాకారుడు:** నమస్తే బాబు. ఏంటి ఇలా వచ్చారు?

**విద్యార్థి:** మీ గురించి మా పాఠంలో గొప్పగా విన్నాము. కళ్ళారా చూద్దామని వచ్చాము.

**నేత కళాకారుడు:** అవునా, సంతోషం నాయనా!

**విద్యార్థి:** ______________________

**నేత కళాకారుడు:** ______________________

**విద్యార్థి:** ______________________

**నేత కళాకారుడు:** ______________________

## V. భాషను గురించి తెలుసుకుందాం

అ. వచనాలు: ఈ కింది వాక్యాలలో గీత గీసిన పదాలను ఏకవచన రూపంలోకి మార్చి, వాక్యాన్ని తిరిగి రాయండి.

1) దారాల పోగులతో వస్త్రాలు నేస్తారు.

______________________

2) మీరు చేతులతో చేసిన బొమ్మలు అందంగా ఉన్నాయి.

______________________

3) మీరు మీ తల్లిదండ్రులకు ఎటువంటి పనుల్లో సహాయం చేస్తారు ?

______________________

ఆ. వ్యతిరేక పదాలు: గీత గీసిన పదాలకు - వ్యతిరేక పదాలతో ఖాళీలను పూరించండి.

1) మనం పెద్దలను అగౌరవ పరచకూడదు. వారిని ______________ తో చూడాలి.

2) ఎప్పుడు అబద్ధం చెప్పకూడదు. ______________ మాట్లాడాలి.

3) ఆ గుడి పురాతనమైనది, కానీ పక్కనే ఉన్న పాఠశాల ______________.



Scanned with OKEN Scanner

ఇ. ముందు పాఠాల్లో నామవాచకం, సర్వనామం, క్రియ, విశేషణం గురించి తెలుసుకున్నాము కదా! ఇప్పుడు అవ్యయం గురించి తెలుసుకుందాం.

కానీ, ఎప్పుడు, కాబట్టి, అప్పుడు, ఇప్పుడు, ఆహా, ఓహో, భళా, అమ్మో, అయ్యో, ఔరా మొదలైన పదాలు అవ్యయాలు.

ఉదాహరణలు:

1) ఆహా! నీవు చేసిన వంట ఎంత బాగుందో.

2) వాన పడింది కాబట్టి నేను రాలేదు.

నిర్వచనం: అవ్యయం అనగా లింగ, వచన, విభక్తి కానిది.

ఈ కింది ఖాళీలను సరైన అవ్యయ పదాలతో పూరించండి.

1) ______________ ఎంత ఘోరం జరిగిపోయింది.

2) నేను రాలేను ______________, నా మిత్రుడు వస్తాడు.

3) ఓహో: ______________ ఒక వాక్యాన్ని రాయండి.

## VI. మనమే చేద్దాం

అ) బంక మట్టితో మీకు నచ్చిన బొమ్మలు చేసి, తరగతిలో ప్రదర్శించండి. దానిని తయారు చేసినప్పుడు మీరు ఎంత శ్రమ పడ్డారో తరగతిలో చెప్పండి.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

# 11

# నా ప్రయాణం



**ఉద్దేశం:** గోదావరి తీరంలో వెలసిన పుణ్యక్షేత్రాల విశిష్టతను, నదుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడం ఈ పాఠం ఉద్దేశం.



Scanned with OKEN Scanner

**ప్రక్రియ:** స్వగతం. ఎవరికివారే తమకు సంబంధించిన విషయాలను తమలో తాము అనుకోవడం, ఎదుటివారికి తెలిసేటట్లుగా చెప్పుకోవడమే స్వగతం. ఇది ఉత్తమ పురుష (నేను, మేము) కథనంలో ఉంటుంది .

ఉపాధ్యాయులకు సూచనలు :

- పాఠంలో వచ్చే నూతన పదాలకు (ఉదాహరణ-ప్రవాహం, జీవనది, పుణ్యక్షేత్రం) అర్థాలను సందర్భోచితంగా వివరించండి.
- నది ఆత్మకథ లేదా గోదావరి అందాలు అనే అంశంపై విద్యార్థులచే చిన్న వ్యాసాలు లేదా కవితలు రాయించండి.
- గోదావరి నదిపై గల ఆనకట్టలు మరియు పాపికొండల దృశ్యాలను చిత్రాలు లేదా వీడియో ద్వారా చూపించండి

## మిత్రులారా! మీరు

ఎప్పుడైనా దూరప్రాంతాలకు ప్రయాణం చేశారా? మనం ప్రయాణించేటప్పుడు ఎంతో మందిని కలుస్తాం. కొత్త స్నేహాలు, పరిచయాలు ఏర్పడతాయి. నాకు ప్రయాణం అంటే చాలా ఇష్టం. ఇంతకీ నేను ఎవరో చెప్పలేదు కదూ! నేను, గోదావరి నదిని.



గోదావరి నది



Scanned with OKEN Scanner

నేను మహారాష్ట్రలోని త్రయంబకం వద్ద పుట్టాను. నాకు దక్షిణ గంగ, గౌతమి నది అనే పేర్లు ఉన్నాయి. నా ప్రయాణం త్రయంబకంలో మొదలుపెట్టి నిజామాబాదు జిల్లాలోని కందకుర్తి వద్ద తెలంగాణలోనికి ప్రవేశిస్తాను. అక్కడినుండి ప్రయాణిస్తూ అదిలాబాదు జిల్లాలోని బాసర సరస్వతి క్షేత్రాన్ని దాటి పోచంపాడు దగ్గర ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ద్వారా ఎందరో రైతులను ఆదుకున్నాను.


ధర్మపురి

అక్కడినుండి మెల్లగా నిర్మల్ జిల్లా సరిహద్దులు దాటి జగిత్యాల జిల్లాలోని ధర్మపురి దిక్కుగా ప్రవహిస్తాను.

ధర్మపురి మహిమ కలిగిన నారసింహ క్షేత్రం. అక్కడినుండి మెల్లగా ముందుకు సాగుతుంటే


కోటిలింగాల

నాకు దక్షిణం వైపు ఒడ్డున కోటిలింగాల ఉన్నది. భారతదేశాన్ని సగభాగందాకా పరిపాలించిన శాతవాహనుల తొలి రాజధాని కోటిలింగాల.

ప్రముఖ చరిత్రకారుడు మెగస్తనీస్ "ఇండికా" గ్రంథంలో కోటిలింగాల యొక్క గొప్పతనాన్ని వివరించాడు.


బొగ్గు గనుల తవ్వకం


రామగుండం ఎన్.టి.పి.సి

నేను అందరికీ వెలుతురును కూడా ఇస్తాను. అది ఎలా అనుకుంటున్నారా! నా ఒడ్డున గల మట్టి పొరల్లో ఎంతో బొగ్గు ఉన్నది. ఇక్కడ తీసిన బొగ్గును పక్కనే ఉన్న రామగుండం NTPC లోనే కాకుండా చాలా ప్రదేశాలకు తీసుకుపోయి, విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. ఈ విద్యుత్ దక్షిణ భారత దేశానికంతా వెలుగులు పంచుతున్నది. ఇక ఇక్కడినుండి మంథని చేరుకొని, కొంత దూరం ముందుకు పోయి, చెన్నూరులో ఉత్తర దిక్కు ప్రవహిస్తాను.



Scanned with OKEN Scanner

చెన్నూరు నుండి ముక్తిని ప్రసాదించే కాళేశ్వరం దిక్కు కదులుతాను. ఇక్కడే నా లోపల ప్రాణహిత, సరస్వతి నదులను కలుపుకుంటాను. అందుకే దీనిని త్రివేణీ సంగమం అంటారు. కాళేశ్వరం నుండి సెలవు తీసుకున్న తర్వాత, వరంగల్ జిల్లాలో ప్రవేశిస్తాను. ఇక్కడ వీర వనితలైన సమ్మక్క-సారలమ్మ పేరు మీద అతి పెద్ద గిరిజనుల జాతర జరుగుతుంది. తర్వాత అడవుల జిల్లా ఖమ్మంలో ప్రవేశించగానే ఒళ్ళు పులకరిస్తుంది. ఎందుకనుకుంటున్నారా!



కాళేశ్వరం



భద్రాచలం

సీతమ్మ, శబరి, రాముడు గుర్తుకొస్తారు. ఇక్కడే భక్త రామదాసు భద్రాచలంలో రాముడి గుడి కట్టించాడు. తర్వాత పాపికొండల అందాలను తిలకిస్తూ, తెలంగాణ రాష్ట్రం దాటి ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టు దిగువన పట్టిసీమ వద్ద శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామిని దర్శించుకుంటాను. అక్కడ శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అక్కడినుండి దిగువన ధవళేశ్వరం వద్ద సర్ ఆర్థర్ కాటన్ ఆనకట్టను నిర్మించి, గోదావరి జిల్లాలను సశ్యశ్యామలం చేసాడు. ఆ ఆనకట్టను దాటి ఏడు పాయలుగా విడిపోయి, అంతర్వేది దగ్గర బంగాళాఖాతంలో కలుస్తాను. ఇదిగో! ఇంకో విషయం చెబుతున్నాను వినండి! మీ వాళ్ళందరూ నా నీళ్ళలో చెత్త చెదారం, కర్మాగారాలనుంచి వెలువడే రసాయనాలతో కలిసిన మురుగు నీటిని కలుపుతున్నారు. నా నీటిని పాడుజేయకుండా మీరు చూడాలి. సాగు, తాగునీటిని పాడుచేస్తే మీకు అనారోగ్యం తప్పదు సుమా! మీకే కాదు, అన్ని జీవులకు ప్రమాదమే! ఉంటా మరి!!



Scanned with OKEN Scanner

## I. పదాలు నేర్చుకుందాం.

కింది పదాలకు అర్థాలు తెలుసుకొని మీ మాతృభాషలో రాయండి .

| క్రమ సంఖ్య | పదం | అర్థం | మాతృభాష |
|---|---|---|---|
| 1 . | ప్రయాణం | పయనం /వెళ్ళుట | |
| 2. | క్షేత్రం | పవిత్రమైన చోటు / పుణ్యస్థలం | |
| 3. | విశిష్టత | గొప్పతనం / ప్రత్యేకత | |
| 4. | తిలకించటం | చూడటం | |
| 5. | ముక్తి | మోక్షం | |
| 6. | జాతర | ఉత్సవం | |
| 7. | తీరం | ఒడ్డు | |

## II. మళ్ళీ చదువుదాం - ప్రతిస్పందిద్దాం

అ.

1) గోదావరి నది ఎక్కడ పుట్టింది? దానికి గల ఇతర పేర్లు రాయండి.

2) కోటి లింగాల గురించి రాయండి .

3) గోదావరి నదిపై ఉన్న పుణ్యక్షేత్రాల పేర్లు రాయండి.



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

అ. పాఠం ఆధారంగా పదాలను జతపరచండి.

| ఎ | బి |
|---|---|
| 1) బాసర | అ) ఖమ్మం |
| 2) పోలవరం | ఆ) ఆనకట్ట |
| 3) కాళేశ్వరం | ఇ) వరంగల్ |
| 4) భద్రాచలం | ఈ) ప్రాజెక్టు |
| 5) సర్ ఆర్థర్ కాటన్ | ఉ) ఆదిలాబాద్ |

## III. విందాం - మాట్లాడుదాం

రామప్ప దేవాలయం తెలంగాణలోని ములుగు జిల్లాలో ఉంది. ఇది కాకతీయుల కాలం నాటి అద్భుతమైన కట్టడం. ఈ ఆలయంలోని శిల్పకళ, నృత్య భంగిమలు ఎంతో ఆకట్టుకుంటాయి. దీని ప్రత్యేకత ఏమిటంటే, ఇక్కడి ఇటుకలు నీటిలో తేలుతాయి. 2021లో ఈ దేవాలయానికి యునెస్కో (UNESCO) ప్రపంచ వారసత్వ హోదా లభించింది.



పై పేరా చదివి,దిగువ ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) రామప్ప దేవాలయం ఏ జిల్లాలో ఉంది?

2) ఈ ఆలయాన్ని ఏ వంశపు రాజులు నిర్మించారు?

3) ఈ ఆలయానికి ఏ అంతర్జాతీయ సంస్థ ప్రపంచ వారసత్వ హోదా ఇచ్చింది?

4) ఈ ఆలయ నిర్మాణంలో నీటిలో తేలేలా ఉపయోగించిన వస్తువులేవి?

© SCERT not to be republished



Scanned with OKEN Scanner

## IV. రాయడం నేర్చుకుందాం

అ. కింది చిత్రం ఆధారంగా మంజీర నదినుండి నీరు మన ఇళ్లలోని కుళాయిలకు వచ్చే ప్రక్రియను తెలుసుకొని రాయండి.






Scanned with OKEN Scanner

ఆ. జల సంరక్షణకోసం రెండు నినాదాలు రాయండి. తరగతి గదిలో ప్రదర్శించండి.

ఉదా: నీరే మనిషికి ప్రాణాధారం నీరే జగతికి మూలాధారం.

1) ______________________

______________________

2) ______________________

______________________

ఇ. ఈ కింది పదాలకు సొంత వాక్యాలు రాయండి .

1) ఆదుకోను: ______________________

2) తిలకించు: ______________________

3) విశిష్టత: ______________________

4) పులకించు: ______________________

ఈ. కింద ఇచ్చిన పదాలను చదవండి. ప్రతి వరుసలో వేరుగా ఉన్న పదానికి సున్నా చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1) | యమునా | తుంగభద్ర | బ్రహ్మపుత్ర | వరంగల్ |
| 2) | శ్రీరాముడు | నరసింహస్వామి | రంగమ్మ | శివుడు |
| 3) | గ్రామం | మండలం | జిల్లా | చరిత్ర |
| 4) | రొయ్యలు | కోళ్లు | చేపలు | మొసళ్ళు |

## V. భాషను గురించి తెలుసుకుందాం

అ. కింది బహువచన పదాలకు ఏకవచన పదాలు రాయండి.

1) జిల్లాలు ______________________

2) దిక్కులు ______________________

3) అడవులు ______________________

4) జాతరలు ______________________



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

ఆ. కింద కొన్ని పదాలు ఇవ్వబడ్డాయి. పాఠం ఆధారంగా అవి ఏ భాషాభాగాలకు చెందినవో గుర్తించి, సరైన గడిలో రాయండి.

**పదాలు:**

గోదావరి, ఆమె, తెల్లగా, పరిగెత్తింది, ఆహా!, అదిలాబాద్, నేను, గొప్పగా, చదువుతున్నది మరియు పుస్తకం, వారు, నల్లగా, గర్జించింది, అక్కటా!

| నామవాచకం | సర్వనామం | క్రియ | విశేషణం | అవ్యయం |
|---|---|---|---|---|
| ఉదా: గోదావరి | ఉదా: ఆమె | ఉదా: పరిగెత్తింది | ఉదా: తెల్లగా | ఉదా: ఆహా! |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

ఆ. కింది వాక్యాలలో గీత గీసిన పదం ఏ భాషాభాగమో పక్కన ఉన్న బ్రాకెట్లలో రాయండి.

1) పట్టిసీమ ఒక పుణ్యక్షేత్రం. ..........

2) అతడు భోజనం చేస్తున్నాడు. ..........

3) గోదావరి నది మెల్లగా ప్రవహిస్తుంది. ..........

4) భక్త రామదాసు గుడి కట్టించాడు. ..........

5) భళా! ఆ శిల్పం ఎంత బాగుందో! ..........

ఇ. పిల్లలూ! ఇప్పుడు విభక్తుల పట్టికను పరిచయం చేసుకుందాము.

వాక్యంలోని పదాల మధ్య పరస్పర సంబంధాన్ని కలిగించే ప్రత్యయాలను లేదా అక్షరాలను విభక్తులు అంటారు. ఇవి వాక్యంలో అర్థాన్ని పూర్తి చేయడానికి మరియు పదాలను ఒకదానితో ఒకటి అనుసంధానించడానికి ఉపయోగపడతాయి.



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

## విభక్తులు

| | విభక్తులు | ప్రత్యయాలు |
|---|---|---|
| 1) | ప్రథమా విభక్తి | డు, ము, వు, లు |
| 2) | ద్వితీయా విభక్తి | నిన్, నున్, లన్, గూర్చి, గురించి |
| 3) | తృతీయా విభక్తి | చేతన్, చేన్, తోడన్, తోన్ |
| 4) | చతుర్థీ విభక్తి | కొఱకున్, కై(కోసం) |
| 5) | పంచమీ విభక్తి | వలనన్, కంటెన్, పట్టి |
| 6) | షష్ఠీ విభక్తి | కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ |
| 7) | సప్తమీ విభక్తి | అందున్, నన్ |
| 8) | సంబోధన ప్రథమా విభక్తి | ఓ, ఓరి, ఓయి, ఓసి |

© NCERT not to be republished

## VI. మనమే చేద్దాం

- మీ గ్రామంలో లేదా పట్టణంలో ఉన్న పెద్దలను అడిగి, గతంలో నదులు/చెరువులు ఎలా ఉండేవో, ఇప్పుడు ఎలా మారాయో తెలుసుకొని రాయండి.
- భారతదేశంలోని వివిధ నదీతీర ప్రాంతంలో ఉన్న పుణ్యక్షేత్రాల పేర్లు తెలపండి?



Scanned with OKEN Scanner

# 12 మహానుభావులు – మార్గదర్శకులు

- నైతిక విలువలు







చిత్రాన్ని చూసి మాట్లాడండి.

1. పై చిత్రాలలో ఎవరెవరు ఉన్నారు?
2. పై చిత్రాలలో మీరు ఎటువంటి మంచి విలువలను గమనించారు?
3. పై చిత్రంలో పిల్లలు ఎవరిని గౌరవిస్తున్నారు?

**ఉద్దేశం:** మనిషి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేవి మంచి విలువలు. మహనీయుల జీవితాలనుండి పొందిన ప్రేరణ ద్వారా సత్యం, ధర్మం, దానం, పట్టుదల వంటి మానవతా విలువలు పెంపొందుతాయి. నైతిక విలువలను తెలుపుతూ విద్యార్థులకు ప్రేరణ కల్పించండి.

**ప్రక్రియ:** ఈ పాఠం సంభాషణ ప్రక్రియకు చెందింది. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది వ్యక్తుల మధ్య ఆలోచనలు, భావాలు సమాచారం పరస్పరం పంచుకునే విధానమే సంభాషణ.



Scanned with OKEN Scanner




**టీచర్:** ప్రియమైన విద్యార్థులారా! మంచి విలువలను పాటించి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన వారిని గురించి తెలుసుకుందామా?

**పిల్లలు:** తప్పకుండా తెలుసుకుందాం టీచర్.



**టీచర్:** సత్య హరిశ్చంద్రుడు - విశ్వామిత్రుడు పెట్టిన పరీక్షలో ఓడిపోకుండా, ఎన్ని కష్టాలు ఎదురైనా సత్యం కోసం తన రాజ్యాన్ని త్యాగము చేసి, భార్యాబిడ్డలను అమ్మి, స్మశానంలో కాటికాపరిగా పనిచేశాడు కానీ ఆడినమాట తప్పలేదు.

**జోసెఫ్:** టీచర్! మన భారతదేశంలో త్యాగమూర్తులుగా కీర్తింపబడిన వారు ఇంకా ఎవరైనా ఉన్నారా?

**టీచర్:** అవును జోసెఫ్, అలాంటివారు ఎందరో ఉన్నారు. వారిలో రంతిదేవుడు, సక్తుప్రస్థుడు, కర్ణుడు, బలిచక్రవర్తి, శిబి చక్రవర్తి వంటివారు బాగా ప్రసిద్ధి చెందినవారు.



Scanned with OKEN Scanner

విజయ్: శిబి చక్రవర్తి గురించి చెప్పండి టీచర్!

టీచర్: తప్పకుండా చెప్తాను విజయ్. వినండి - ఇంద్రుడు, అగ్నిదేవుడు శిబి చక్రవర్తిని పరీక్షించాలనుకున్నారు. వారు డేగ, పావురాలుగా మారారు. డేగ, పావురాన్ని తరుముతుండగా అది ప్రాణభయంతో పారిపోయి శిబి చక్రవర్తి వద్దకు వచ్చి తన ప్రాణాన్ని కాపాడమని కోరింది. పక్షి ప్రాణాన్ని కాపాడటానికి, పావురానికి బదులుగా తన శరీరమునుండి మాంసం కోసి ఇవ్వడానికి సిద్ధపడ్డాడు శిబి చక్రవరి.



జయ: మాంసాన్ని కోసి ఇచ్చాడా! అప్పుడేమైంది టీచర్?

టీచర్: అప్పుడు డేగ, పావురం ఇంద్రుడు, అగ్నిదేవుడిలా ప్రత్యక్షమయ్యారు. శిబి చక్రవర్తి త్యాగాన్ని మెచ్చుకుని శిబి చక్రవర్తి పేరు భూమి ఉన్నంత కాలం ఉంటుందని వరం ఇచ్చారు.



సలీం: టీచర్! ఈ రోజుల్లో కూడా అలాంటి వారు ఎవరైనా ఉన్నారా?

టీచర్: చాలామంది ఉన్నారు సలీం. బూర్గుల రామకృష్ణారావు, రతన్ టాటా, అబ్దుల్ కలాం వంటి వారు వారిలో కొందరు.

విజయ్: నాకు అబ్దుల్ కలాం గారి గురించి తెలుసు టీచర్.

టీచర్: అవునా! అయితే ఆయన గురించి నీకు తెలిసింది చెప్పు విజయ్.

విజయ్: ఆయన ఒక శాస్త్రవేత్త, ఆయనని "మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని అంటారు.

జయ: ఆయన భారతదేశ రాష్ట్రపతిగా కూడా పనిచేశారు కదా! విజయ్.

విజయ్: అవును.

టీచర్: మీరిరువురు చెప్పినది నిజమే. "పెద్ద పెద్ద కలలు కనండి, కష్టపడండి, విజయం సాధించండి" అనే సందేశాన్ని ఇచ్చిన మహానుభావుడు.



Scanned with OKEN Scanner

**రఘు:** టీచర్, ఆయన ఎందుకు విద్యార్థులకు ఆదర్శం?

**టీచర్:** మంచి ప్రశ్నవేశావ్ రాము. ఎందుకంటే ఆయనలో కష్టపడే స్వభావం, పట్టుదల, క్రమశిక్షణ అనే లక్షణాలు ఒక నిరు పేద కుటుంబంనుంచి దేశ ప్రథమ పౌరుడి స్థానంలో నిలబడేలా చేసాయి. పేదవాడినని ఆలోచిస్తూ కూచోవడం కాదు, ఉన్నత స్థానాన్ని పొందాలనే పెద్ద కలలు కనాలి. వాటిని చేరుకోవడానికి శ్రమించాలి. అనేది అయన జీవితంనుండి మనం గ్రహించాల్సిన ఆదర్శ లక్షణం.

**గీత:** టీచర్, ఆయన ఎక్కువగా విద్యార్థులతో మాట్లాడేవారు కదా! అలా ఎందుకు మాట్లాడేవారు?

**టీచర్:** ఎందుకంటే, విద్యార్థులే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దగలరు అని ఆయన నమ్మకం. అందుకే వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలనే ఆశయంతోనే విద్యార్థులతో మాట్లాడేవారు.

**జయ:** మన భారతదేశంలో విద్యార్థులకు ఆదర్శమూర్తులైన మహిళామణులు ఎవరైనా ఉన్నారా?



**టీచర్:** ఎంతోమంది ఉన్నారు.

**రఘు:** టీచర్, సుధామూర్తి గారు ఆ కోవలోకే వస్తారు కదా!

**టీచర్:** అవును రఘు. నువ్వు చెప్పింది నిజమే!

**గీత:** ఆమె ఒక రచయిత్రి మాత్రమే కాదు, సేవా కార్యక్రమాలు కూడా చేస్తారని విన్నాను టీచర్!

**టీచర్:** నిజమే! సుధామూర్తి గారు ఒక గొప్ప రచయిత్రి, సమాజ సేవకురాలు. అంతేకాదు భారతదేశంలో ప్రసిద్ధి చెందిన ఐటీ రంగ ప్రముఖురాలు. ఆమె సాధారణమైన జీవనం, ఉన్నతమైన ఆలోచనలు కలిగిన వ్యక్తి. భారతదేశంలో మొదటి మహిళా ఇంజినీర్లలో ఒకరిగా గుర్తింపు పొందారు. ఐటీ రంగంలో మహిళలకు మార్గదర్శకురాలిగా నిలిచారు.

**జయ:** టీచర్, ఆమె ఎందుకు విద్యార్థులకు ఆదర్శం?

**టీచర్:** మంచి ప్రశ్న! సుధామూర్తి గారు చిన్నప్పటినుంచే కష్టపడి చదివారు. విద్య ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని నమ్మితారు. ఆమె ఎప్పుడూ నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగారు. ఆమె ఇతరులకు సహాయం చేయడం ద్వారా గొప్ప వ్యక్తిగా నిలిచారు.



Scanned with OKEN Scanner

**టీచర్:** విద్యార్థులారా, మహానుభావుల జీవితాలు మనకు మార్గదర్శకాలు. వారి జీవితం ద్వారా మనం మంచి గుణాలు అలవర్చుకొని మంచి మనుషులుగా ఎదగాలి.

**విద్యార్థులు:** తప్పకుండా టీచర్!

## I. పదాలు నేర్చుకుందాం.

అ. కింది పదాలకు అర్థాలు తెలుసుకోండి.

| పదం | అర్థం | మీ మాతృభాషలో |
|---|---|---|
| మహానుభావులు | గొప్పవారు | |
| మార్గదర్శకులు | దారి చూపేవారు | |
| ధర్మం | న్యాయం | |
| పట్టుదల | కృషి | |
| సత్యం | నిజం | |
| గౌరవం | ఆదరం | |
| వినయం | నమ్రత | |
| భక్తి | నమ్మకం | |
| సహనం | ఓపిక | |
| క్రమశిక్షణ | నియమం పాటించడం | |
| ధైర్యం | సాహసం | |
| సేవ | సహాయం | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

## II. మళ్ళీ చదువుదాం - ప్రతిస్పందిద్దాం

అ. పాఠ్యభాగం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

1) హరిశ్చంద్రుడు ఎన్ని కష్టాలు ఎదురైనా ఇచ్చిన మాట తప్పలేదు. మీ జీవితంలో అటువంటి పరిస్థితి ఎదురైతే మీరు ఏమి చేస్తారో వివరించండి.

2) అబ్దుల్ కలాం గారు 'కలలు కనండి, వాటిని నెరవేర్చుకోండి' అని అన్నారు కదా! మరి మీరు కన్న కలల గురించి మీ అనుభూతిని రాయండి.

3) మీరు ఎప్పుడైనా ఇతరుల కోసం త్యాగం చేసారా? త్యాగం చేసి ఉంటే మీ అనుభవాలలో ఏదైనా ఒక దానిని గురించి రాయండి.

4) సుధామూర్తి గారు మంచి రచయితగా పేరు ప్రఖ్యాతలు పొందారు కదా! ప్రస్తుతం గుర్తింపు పొందిన, మీకు తెలిసిన ఒక మంచి రచయిత గురించి క్లుప్తంగా రాయండి.

ఆ. పాఠ్యభాగం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

1) మీకు నచ్చిన మహానుభావుడి గురించి చెప్పండి.

2) మీరు జీవితంలో ఏమి సాధించాలనుకున్నారు? ఎవరిని ఆదర్శంగా తీసుకుంటారో చెప్పండి?

ఇ. పాఠ్యభాగం ఆధారంగా కింది ఖాళీలను పూరించండి.

1) విశ్వామిత్రుడికి ఇచ్చిన మాట కోసం రాజ్యాధికారాన్ని త్యాగం చేసిన రాజు ______

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

2) శిబి చక్రవర్తిని ఆశ్రయం కోరినది ________

3) అబ్దుల్ కలాం గారు భారతదేశ రక్షణ రంగంలో ________ పోషించారు.

4) సుధామూర్తి గారు పిల్లలకు ________ విద్యను అందించారు.

## III. వినదాం - మాట్లాడుదాం

అ. కింద ఇచ్చిన గేయాన్ని తరగతి గదిలో రాగయుక్తంగా పాడండి.



**బాలలం మేం బాలలం**

**భావిభారత పౌరులం**

అమ్మానాన్నల జ్యోతులం
ఆనందపు సిరిమువ్వలం
నవ్వుల పువ్వుల కాంతులం
చిక్కని చక్కని నేస్తాలం

విలువలతో మేం మెలుగుతాం
క్రమశిక్షణతో కదులుతాం
ప్రతి రోజు బడికి వెళతాం
గురువులందరినీ గౌరవిస్తాం



Scanned with OKEN Scanner

||బాలలం మేం.....
పౌరులం||

||బాలలం మేం.....
పౌరులం||

పాఠాలన్ని చదివేస్తాం
మదిలో వెలుగులు నింపేస్తాం
అజ్ఞానాన్ని తొలగిస్తాం
జ్ఞాన జ్యోతులను వెలిగిస్తాం
||బాలలం మేం.....
పౌరులం||

సద్గుణాలను పాటిస్తాం
రాముని బాటలో నడిచేస్తాం
సత్య, ధర్మాలను నిలబెడతాం
తల్లిదండ్రులను సేవిస్తాం
||బాలలం మేం.....
పౌరులం||

ఆటల పోటీలు ఆడేస్తాం
బహుమతులన్నీ గెలిచేస్తాం
ప్రకృతిని మేం ప్రేమిస్తాం
పర్యావరణం రక్షిస్తాం
||బాలలం మేం.....
పౌరులం||

పట్టుదలతో చదివేస్తాం
పరీక్షలన్నీ రాసేస్తాం
మంచి మార్కులు సాధిస్తాం
భవితకు మార్గం వేసేస్తాం
||బాలలం మేం.....
పౌరులం||

అందుకే మేమందరం
రేపటి భారత పౌరులం.

అ. పై గేయం ఆధారంగా ఈ కింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

1) పై గేయం దేని గురించి తెలుపుతోంది?

---

2) భావి భారత పౌరులు అంటే మీకేమి అర్థం అయింది?

---

ఆ. కింది గద్యాన్ని చదివి, ఐదు ప్రశ్నలు తయారు చేసి చెప్పండి. రాయండి.

అబ్దుల్ కలాం గారు 15 అక్టోబర్ 1931 వ సంవత్సరంలో తమిళనాడులోని రామేశ్వరంలో పేద కుటుంబంలో జన్మించారు. న్యూస్ పేపర్ బాయ్ నుండి



Scanned with OKEN Scanner

దేశపు అత్యున్నత పదవి వరకు ఎదిగారు. 1958 సంవత్సరంలో డి ఆర్ డి ఓ లో చేరారు. 1969 లో ఇస్రో లో చేరి ఎస్ఎల్ వి-3 రాకెట్, ఇండియా మొదటి శాటిలైట్ లాంచ్ వెహికల్, అగ్ని పృథ్వీ మిసైల్స్ తయారీలో కీలక పాత్ర పోషించారు. యువత దేశభవిత అని నమ్మి చివరి వరకూ యువతతోనే గడిపిన మహనీయులు.

## IV. రాయడం నేర్చుకుందాం

అ. ఈ కింది పట్టిక లో కొన్ని విలువలకు సంబంధించిన పదాలు ఉన్నాయి. వాటిని గుర్తించి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| ప | ని | స | త్య | ము |
| ట్టు | దా | క్ర | సే | వ |
| ద | యి | మ | న్యా | త్యా |
| ల | తీ | శి | యం | గ |
| ధ | ర్మం | క్ష | ణ | ము |

1) ..............................
2) ..............................
3) ..............................
4) ..............................
5) ..............................
6) ..............................
7) ..............................
8) ..............................

ఆ. కింది అంశాన్ని చదివి అడిగిన విధంగా రాయండి.

మీకు నచ్చిన ఆదర్శమూర్తి చిత్రం గీయండి. ఆమె/అతడి గురించి 5 వాక్యాలు రాయండి.

## V. భాషను గురించి తెలుసుకుందాం

**కాలాలు మూడు రకాలు అవి:**

1. భూతకాలం 2. వర్తమాన కాలం 3. భవిష్యత్ కాలం.

**భూతకాలం:** జరిగినపోయిన కాలాన్ని గురించి తెలిపేది.

**ఉదా:** 1) పల్లవి అన్నం తిన్నది.
2) దివ్య పుస్తకం చదివింది.
3) అన్నయ్య బొమ్మలు తెచ్చాడు.



Scanned with OKEN Scanner

**వర్తమాన కాలం:** జరుగుతున్న కాలాన్ని గురించి తెలిపేది.

**ఉదా:** 1) రాకేష్ అన్నం తింటున్నాడు.

2) రమ పుస్తకం చదువుతున్నది.

3) సరళ నాట్యం చేస్తున్నది.

**భవిష్యత్ కాలం:** రాబోయే కాలంలో అనగా జరగబోయే పనిని తెలిపే వాక్యాలుగా గలవి.

**ఉదా:** 1) రేపు రమ్య ఊరికి వెళ్తుంది.

2) మా అమ్మ రేపు ఊరు నుండి వస్తుంది.

3) రఘు రేపు సినిమాకి వెళ్తాడు.

అ. కింది వాక్యాలు ఏ కాలంలో ఉన్నాయో గుర్తించి రాయండి.

1) జీవన్ పాట పాడుతున్నాడు. ____________

2) రజియా నవ్వింది. ____________

3) కృష్ణ ఆడుకుంటున్నాడు. ____________

ఆ. కాలాలకు సంబంధించిన కింది వాక్యాలను అడిగిన విధంగా రాయండి.

1) భూతకాలం – సుమ ముగ్గులు వేసింది.

వర్తమానకాలం – ____________

భవిష్యత్ కాలం – ____________

2) భూతకాలం – ____________

వర్తమానకాలం – రహీం బడికి వెళుతున్నాడు.

భవిష్యత్ కాలం – ____________

3) భూతకాలం – ____________

వర్తమానకాలం – ____________

భవిష్యత్ కాలం – విజయ్ పుస్తకం చదువుతాడు.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

## VI. మనమే చేద్దాం

అ. ఈ కింది చిత్రాలను చూడండి వారి పేరును రాసి, వారు పాటించిన విలువలను గుర్తించి రాయండి.









© NCERT not to be republished



Scanned with OKEN Scanner

# 13 జానపద కళ





**చిత్రాన్ని చూసి మాట్లాడండి.**

1. పై చిత్రంలో ఏ ఏ జానపద కళలు కనిపిస్తున్నాయి?
2. మీకు తెలిసిన కొన్ని జానపద కళల పేర్లను తెలపండి.
3. మీ రాష్ట్రంలోని ఏదైనా ఒక జానపద కళ గురించి చెప్పండి.
4. చిత్రంలో "బతుకమ్మ" చుట్టూ మహిళలు ఎలా నిలబడి ఉన్నారు?
5. కోలాటం నృత్యంలో ఉపయోగించే సాధనాలేవి?

**ఉద్దేశం:** ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడి వాటిని భావితరాలకు అందించడం, వినోదంతో పాటు మంచి విలువలను పెంపొందించడం, ఐక్యత భావాన్ని బలపరచడం, మరుగున పడుతున్న ఈ కళలను విద్యార్థులు సంరక్షించుకోవాలని మరియు వాటిపై ఆసక్తిని పెంపొందించేలా ప్రేరేపించడం ఈ పాఠం ఉద్దేశం.

**ప్రక్రియ:** ఈ పాఠం బుర్ర కథ ప్రక్రియకు చెందింది. బుర్రకథ అనేది ఒక జానపద కళారూపం.



Scanned with OKEN Scanner

## బుర్రకథ – కళలు – వైభవం




సభాప్రవేశం - కథకుడు, వంత 1 (రాజు), వంత 2 (రమ)

రాజు: అన్నా! ఈరోజు మనం ఏం కథ చెప్పుకోబోతున్నాం.

కథకుడు: కళలకు సంబంధించిన ఒక చక్కటి కథను చెప్పుకోబోతున్నాం.

రమ: కల అంటే గుర్తుకొచ్చింది. నాకు నిన్న రాత్రి ఒక కల వచ్చింది. ఆ కలలో పది లక్షల లాటరీ తగిలిందట.

రాజు: ఇంతకు ఆ డబ్బుని ఏం చేశావు?

రమ: ఏం చేస్తాను! మెలకువ వచ్చింది. డబ్బు ఎక్కడ పెట్టానా అని వెతుక్కున్నాను.

రాజు: హ్ హ్ హ్.

కథకుడు: ఆపండి రా! నేను చెప్పబోయేది కల గురించి కాదు; కళ గురించి.

మన భారతదేశం కళలకు పుట్టినిల్లు. కళలు రెండు రకాలు - లలిత కళలు, జానపద కళలు. సమాజ వికాసానికి కళలు ఎంతో తోడ్పడతాయి.



Scanned with OKEN Scanner

మనలో చైతన్యాన్ని పెంపొందిస్తాయి. మన సమాజానికి ఎంతో ఉపయోగపడతాయి. వినండి.

కథకుడు: జయము జయము మన భరతమాతకు జయము దిగ్విజయము. ॥ తందానా తందానా తాన తందనాన ॥ చదువులనిచ్చే సరస్వతి తల్లి చల్లగా చూడమ్మా॥ తందానా తందానా తాన తందానా ॥

ఓ బాలభానుడా ! ఓ భారతీయుడా ! వినవయ్య వీనుల విందుగా

తెలుసుకోవయ్య కళల దండిగా. ॥తందానా తందానా దేవనందనాన॥

భారతదేశం కళలకు నిలయం ॥ తందానా తందాన తందన॥

సంప్రదాయాలకు పుట్టినిల్లు రా ॥ తందానా తందాన తందన॥

సంగీతాన్ని సాధన చేయగ ॥ తందానా తందానా తందానా ॥

సకల బాధలు మాసిపోవురా ॥ తందానా తందాన తందన॥

చిత్రలేఖనం చిత్రమైనది ॥ తందానా తందాన తందన॥

విశ్వ ప్రజలకు విద్యనొసగును ॥ తందానా తందాన తందాన॥

సాహిత్యమెంతో సారవంతము ॥ తందాన తందానా తందన ॥

సకల జనులకు ముక్తినిచ్చురా ॥ తందాన తందానా తందన ॥

సుందరమైనది శిల్పకళరా ॥ తందాన తందానా తందన ॥

అద్భుతాలనే చేసి చూపురా ॥ తందానా తందానా తందాన॥

నవరసమ్ముల నాట్యకళరా ॥ తందాన తందానా తందన ॥

హావభావములకు ఆటపట్టురా ॥ తందానా తందాన తందానా॥

రాజు: ఓహో మన లలితకళలకు ఇంత వైభవం ఉందన్నమాట.

రమ: ఉందన్న మాట కాదురా వేళాకోళం. ఉన్న మాటే.

కథకుడు: మీరు ఇలాగే కొట్టుకుంటారా, నన్ను ఏమైనా కథ చెప్పనిస్తారా?

రాజు: చెప్పండి గురువుగారు. ఇంతకు జానపద కళలు అంటే ఏమిటి?

కథకుడు: జానపదులు అంటే గ్రామాల్లో నివసించేవారు, జనపదులకు ఆనందం కలిగించడానికి ప్రదర్శించే కళలే జానపద కళలు. వాటిలో కొన్నింటి గురించి చెప్తాను వినండి.

రమ: సరే గురువుగారు చెప్పండి.



Scanned with OKEN Scanner

కథకుడు: పగటివేషము, చిందుబాగోతం || తందానా తందాన తందాన||

గొల్ల సుద్దులు, బుర్ర కథలు || తందానా తందాన తందన||

హరికథలు, తోలు బొమ్మలు || తందానా తందాన తందన||

కోలాటం, మరి పగటి వేషాలు || తందానా తందాన తందన||

నాటినుండి నేటివరకు || తందానా తందాన తందన||.

తరతరాలకు పెన్నిధి ఆయెను || తందానా తందాన తందన||

కథకుడు: || తరికిట ఝుంతరిత ||

రమ: నాకు చిన్న సందేహం గురువుగారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న కళల గురించి కొంచెం చెప్తారా?

రాజు: నీది ఒట్టి మట్టిబుర్ర. ఎన్నిసార్లు చెప్పినా మరిచిపోతావు. అయినా మన గురువుగారు ఇంకోసారి చెబుతున్నారు విను.

కథకుడు: తెలుగు రాష్ట్రాల కూచిపూడి మరి || తందానా తందాన తందన||

కేరళవారి కథకళి మరి || తందానా తందానా తందనా ||

తమిళనాటగల భరతనాట్యము || తందానా తందానా తందనా ||

పంజాబులోని బాంగ్రా నృత్యం || తందానా తందాన తందనా ||

గుజరాత్ వారి దాండియా నృత్యం || తందానా తందాన తందానా||

ఉత్తర ప్రదేశ్ కథక్ నృత్యము || తందానా తందానా తందానా||

భావ సమ్మేళనం ఒడిస్సీ నృత్యం || తందానా తందానా తందానా||

నృత్యాలన్నీ కలిసాయా మన ప్రత్యేకత చాటాయా

|| భళానంటానోయ్ తమ్ముడా సై మేలు భళా నోయి తందానా.||

కథకుడు: || తరికిట ఝుంతరిత ||

ఒరేయ్ బంటీ, మన గురువుగారు కళల గురించి చాలా బాగా వివరించారు.

అయితే మనం ఈ కథంతా ఈచెవిలోంచి విని ఆ చెవిలోనుంచి వదిలేయడం కాదురా

రమ: మరి ఏం చేయాలంట?

కథకుడు: మీరిద్దరూ శ్రద్ధగా వినండి, చెపుతాను. లలిత కళలు మరియు జానపద కళలు. మన తరతరాల భారతీయ సంస్కృతికి ప్రతీకలు.



Scanned with OKEN Scanner

ఇలాంటి కళల గురించి తెలుసుకోవడమే కాదు. కళలను పరిరక్షించే బాధ్యత చేపట్టినప్పుడే కళలను ముందు తరాలకు అందించగలం. మనందరం కలసి కళల పరిరక్షణకు నడుం కడదాం.

రాజు & రమ: అలాగే గురువుగారు, మీ మాటలు తప్పకుండా ఆచరిస్తాం.



పోయివస్తం అమ్మలారా భళి భళి
పోయివస్తం అయ్యలారా భళి భళి
పోయివస్తం అక్కలారా భళి భళి
పోయివస్తం అన్నలారా భళి భళి
మాయందు దయవుంచి మమ్ము దీవించండి

## I. పదాలు నేర్చుకుందాం.

కింది పదాలకు అర్థాలు తెలుసుకొని మాతృభాషలో రాయండి.

| పదం | అర్థం | మీ సొంతభాషలో |
|---|---|---|
| డబ్బు | ధనం | |
| సాహిత్యం | సారస్వతం | |
| జానపదులు | గ్రామీణులు | |
| కల | స్వప్నం | |
| సమ్మేళనం | కలయిక / సమూహం | |
| నృత్యం | నాట్యం | |

© NCERT not to be republished



Scanned with OKEN Scanner

| | |
|---|---|
| ఆనందం | సంతోషం |
| విశ్వం | లోకం |
| ఆటపట్టు | నిలయం |
| భానుడు | సూర్యుడు |

## II. మళ్ళీ చదువుదాం - ప్రతిస్పందిద్దాం

అ. పాఠం చదివి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) జానపద కళల వలన ఉపయోగం ఏమిటి?

______________________________

2) లలిత కళలు ఏవి?

______________________________

3) మన దేశపు భిన్నత్వంలో ఏకత్వాన్ని నిలబెట్టడంలో కళల పాత్ర ఏమిటి?

______________________________

4) మీ ప్రాంతంలో మీకు తెలిసిన జానపద కళ గురించి ఐదు వాక్యాలలో రాయండి.

______________________________

© ICERT not to be republished

## III. విందాం - మాట్లాడుదాం

జనపదం అంటే పల్లెటూరు. జానపద గీతాలు అంటే పల్లెటూళ్లలో పాడే పాటలు. ఇవి అక్కడి ప్రజల జీవన విధానానికి దగ్గరగా ఉంటాయి. ప్రజలు పని చేస్తున్నప్పుడు, ఆ శ్రమను మరిచిపోవడానికి అప్పుడప్పుడు (ఒక వినోదంలా) పాటలు పాడుకునేవారు. మనం ఇప్పుడు మాట్లాడుకుంటున్న పాటలు బుర్రకథ, ఒగ్గు కథ, పేరిణీ నృత్యం, లంబాడి నృత్యం, తోలుబొమ్మలాట, హరికథ మొదలైనవి.

జానపద కళలు: బుర్రకథ - (పితామహుడు - షేక్ నాజర్), యక్షగానం - (కందుకూరి రుద్రయ్య), తోలుబొమ్మలాట, ఈ కళను నిమ్మలకుంట (సత్యసాయి జిల్లా) వంటి ప్రాంతాల్లోని కొన్ని కళాకారుల కుటుంబాలు జీవనోపాధిగా పాటిస్తున్నారు, ఒగ్గు కథ (చుక్కా సత్తయ్య) వంటి స్థానిక కళలు ఉన్నాయి.



Scanned with OKEN Scanner

**ప్రశ్నలు:**

1) జనపదం అంటే ఏమిటి?
2) ప్రజలు పని చేస్తూ పాటలు ఎందుకు పాడుకునేవారు?
3) బుర్రకథ పితామహుడు అనే పదాన్ని గురించి మీరేమనుకుంటున్నారో వివరించండి.
4) పేరాలో చెప్పినవి కాకుండా మరికొన్ని జానపద కళల పేర్లు చెప్పండి.
5) మీకు తెలిసిన జానపద గేయం గురించి చెప్పండి.
6) మీకు నచ్చిన జానపద కళ గురించి వివరించండి.

## IV. రాయడం నేర్చుకుందాం

అ. కింది పట్టిక ఆధారంగా కళలకు సంబంధించిన పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఒ | గ్గు | క | థ | హ |
| రా | నా | ళ | సం | రి |
| గం | ట్యం | న | గీ | క |
| త్రం | ప | త్యం | తం | థ |
| చి | త్ర | లే | ఖ | నం |

1) ______
2) ______
3) ______
4) ______
5) ______
6) ______
7) ______

ఆ. చిత్రాలను చూసి పేర్లు రాయండి.











© NCERT not to be republished



Scanned with OKEN Scanner

మీ పాఠశాలలో జరిగిన తెలుగు భాషా దినోత్సవం గురించి ఆహ్వానపత్రిక:

**ఆహ్వాన పత్రిక**

**ప్రియమైన ఆహ్వానితులకు**

మా పాఠశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నాము. ఈ ఆనందోత్సవానికి మీరు విచ్చేసి కార్యక్రమాన్ని మరింత అందంగా మార్చాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము.

**తేది:** 29 ఆగస్టు 2026

**సమయం:** ఉదయం 10 గంటలకు

**స్థలం:** మా పాఠశాల ప్రాంగణం

**ప్రత్యేక ఆకర్షణలు:**

- తెలుగు కవితా వచనం
- ప్రసంగ పోటీలు
- నాటికలు
- పాటల కార్యక్రమం

తెలుగు భాష యొక్క సౌందర్యాన్ని మనందరం కలిసి జరుపుకుందాం! మీ రాక మా కార్యక్రమానికి మరింత శోభను చేకూరుస్తుంది.

**ధన్యవాదాలు.**

ప్ర ధా నో పా ధ్యా యు లు

మరియు

మా పాఠశాల విద్యార్థులు

© NCERT
not to be republished

* పై ఆహ్వాన పత్రికను గమనించారు కదా. మీ పాఠశాల వార్షికోత్సవానికి గ్రామ ప్రజలను ఆహ్వానిస్తూ పత్రిక తయారు చేయండి.



Scanned with OKEN Scanner

## V. భాషను గురించి తెలుసుకుందాం

అ. క్రింది వాటిలో గీత గీసిన విభక్తి ప్రత్యయాలు ఏ విభక్తులో గుర్తించి, రాయండి.

1) నాయకులు ప్రజలకు మేలు చేయాలి. ____________
2) రహీమ్ చిరునవ్వుతో ఇంటికి ఆహ్వానించాడు. ____________
3) పవిత్ర గంగానది నీటిని అందరమూ తల మీద చల్లుకున్నాము. ____________
4) సోముడి కంటే భీముడు బలవంతుడు. ____________
5) నా కొరకు/కోసం మా నాన్నగారు బొమ్మలు తీసుకొచ్చారు. ____________

ఆ. క్రింది ఖాళీలలో విభక్తి ప్రత్యయాలను రాయండి.

1) చెరువు ____________ నీరు సమృద్ధిగా ఉన్నాయి.
2) సిమ్రాన్ సుద్ద ముక్క ____________ పొడవుగా ఉన్నాడు.
3) నాకు భారతదేశము ____________ భక్తి కలదు.
4) నేను నా స్నేహితుల ____________ ఆడుకోవడానికి పిలిచాను.

ఇ. కింది పదాలకు వ్యతిరేక పదాలను రాయండి.

1) పల్లె & ____________ 2) రాత్రి X ____________
3) ఆనందం X ____________ 4) నిజం X ____________

ఈ. కింది పదాలను చదవండి. ఈ పదాలలోని ప్రత్యేకతను గమనించండి. అదేమిటో చెప్పండి

1. నటన 2. సరస 3. కంటకం
4. వికటకవి 5. టమాట

పై పదాలను గమనిస్తే వాటిని ముందునుండి పలికినా వెనుకనుండి పలికినా ఒకేలాగా పలుకుతాయి.

ఉ. కింద ఇచ్చిన ఆధారాలతో ముందునుండి పలికినా వెనుకనుంచి పలికినా ఒకేలా పలికే పదాలను రాయండి.

**ఆధారాలు**

1. వస్త్రం 2. ఆరు రుచులలో ఒకటి
3. ఇంటి గోడకు ఉండేది 4. ముల్లు
5. కాబట్టి 6. సంతోషం



© NCERT not to be republished

Scanned with OKEN Scanner

ఊ. క్రింది చిత్రాలను సరైన పదాలతో జతపరచండి.







- పేరిణి
- తోలుబొమ్మలాట
- ఒగ్గుకథ

## VI. మనమే చేద్దాం

అ. వివిధ రాష్ట్రాలలోని కళారూపాల గురించి రాయండి/ మీకు తెలిసిన ఐదు రాష్ట్రాలకు చెందిన కళారూపాల గురించి 10 వాక్యాలు రాయండి.

© NCERT not to be republished



Scanned with OKEN Scanner